


www.voodayam.com

Estd :1999

# వుదయం

ఆదివారం, నవంబర్ 23 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 274 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




## సత్య సాయి సిద్ధాంతం ప్రపంచం వ్యాపించింది

### సత్యసాయి సేవలను ప్రశంసించిన రాష్ట్రపతి, చంద్రబాబు

"విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని రాష్ట్రపతి అన్నారు.



**సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న రాష్ట్రపతి**

**వుదయం పుట్టపర్తి :**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఆమె వెంట ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ ఘన స్వాగతం పలికారు.

**విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**

సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనతంరం రాష్ట్రపతి ప్రసంగించారు.

**"నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారు : సీఎం చంద్రబాబు**



సత్యసాయి బాబా తన సందేశాలతో చాలామందిలో పరివర్తన తెచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. "నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారు. విరాళాల రూపంలో వచ్చిన నిధులను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించారు. అనేక గ్రామాల్లో లక్షల మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి" అని చంద్రబాబు అన్నారు.

## 1991 ఆర్థిక సంస్కరణలు కీలక మార్పులుగా నిలుస్తాయి

- ఏపీ సీఎం చంద్రబాబు

**వుదయం, పుట్టపర్తి :**



భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. వీటితో ఉద్యోగుల భద్రత మరింత బలోపేతమవుతుందని, వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం, హక్కులకు ప్రాముఖ్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపంలోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు.

## కాకినాడ జిల్లా తునిలో మార్గదర్శి కొత్త బ్రాంచ్ ప్రారంభ




## మర్యాద పోగొట్టుకోవాలా? మిత్రుడిని కోల్పోవాలా?: ట్రంప్ శాంతి ప్రణాళికపై జెలెన్స్కీ



**రష్యా :** ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు 28 సూత్రాలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ప్రణాళికను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్పందించారు. ట్రంప్ ప్రతిపాదనలను వ్యతిరేకించిన ఆయన.. అవసరమైతే అమెరికాతో స్నేహబంధాన్ని కూడా వదులుకుంటామని పరోక్షంగా హెచ్చరించారు . ఈ శాంతి ప్రణాళికపై ట్రంప్ అల్టిమేటం జారీ చేసిన నేపథ్యంలో జెలెన్స్కీ బదులిచ్చారు.శాంతి పునరుద్ధరణ కోసం తమ ప్రతిపాదనలపై కీవ్ వారం రోజుల్లోపు అంగీకరించాల్సిందేనని ట్రంప్ అల్టిమేటం జారీ చేశారు. ఈ ప్రణాళికను ఉక్రెయిన్ కచ్చితంగా ఒప్పుకోవాల్సిందేనని.. లేదంటే వాళ్లు పోరాడుతూనే ఉండాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు.

ఈ క్రమంలో జెలెన్స్కీ స్పందిస్తూ.. ప్రస్తుతం తమ దేశం చరిత్రలోనే అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. ఉక్రెయిన్ తన ఆత్మగౌరవాన్ని కోల్పోవడమా..? కీలకమైన భాగస్వామిని వదులుకోవడమా అనే దాన్ని ఎంచుకునే పరిస్థితి తలెత్తిందన్నారు. అయితే, ఉక్రెయిన్ ప్రయోజనాల మేరకే తమ నిర్ణయాలు ఉంటాయని, ఇందుకోసం అవసరమైతే మిత్రులను కూడా వదులుకుంటామని పరోక్షంగా స్పష్టం చేశారు.

## 2023 లోనే ప్రణాళిక

### అవును.. పేలుళ్లకు ప్లాన్ చేశాం.. అంగీకరించిన ఉగ్ర డాక్టర్!

- దిల్లీ పేలుడు ఘటనలో దర్యాప్తు ముమ్మరం
- అదుపులోకి పలువురు అనుమానితులు
- హరియాణాలోని గురుగ్రామ్, నూహ్ నుంచి రూ.3లక్షలతో , 26 క్వింటాళ్ల ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను ముజమ్మిల్ కొనుగోలుఉ కాసాకు తెహ్రీకీ తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి)తో సంబంధాలు
- దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్రకు ప్లాన్

**వుదయం ఢిల్లీ:**

దిల్లీ పేలుడు ఘటనలో ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సమయంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. జైషే ఉగ్రసంస్థతో సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు కుట్ర పన్నడం నిజమేనని సమాచారం. 2023లో ఈ ప్రణాళిక వేసినట్లు బాంబు పేలుడు అనుమానితుడు విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.దిల్లీ పేలుడులో చనిపోయిన సూసైడ్ బాంబర్‌ను ఉమర్ నబీగా గుర్తించిన సంగతి తెలిసిందే. అతడితో సంబంధాలున్న పలువురు అనుమానితులను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్త దాడుల కోసం రెండు సంవత్సరాలుగా సిద్ధం అవుతున్నానని, పేలుడు పదార్థాలు, రిమోట్లు, బాంబు తయారీ పదార్థాలను సేకరిస్తున్నానని అనుమానితుల్లో ఒకడైన డా. ముజమ్మిల్ షకీల్ జాతీయ దర్యాప్తు సంస్థ విచారణలో అంగీకరించినట్లు సమాచారం. యూరియా, అమ్మోనియా నైట్రేట్‌ను కొనుగోలు చేయడం తనకు అప్పగించిన పనని చెప్పినట్లు తెలుస్తోంది.



..''హరియాణాలోని గురుగ్రామ్, నూహ్ నుంచి రూ.3లక్షల పెట్టి, 26 క్వింటాళ్ల ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను ముజమ్మిల్ కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాద్‌లోని రెండు వేర్వేరు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఈ రసాయనాలను నిల్వ చేసేందుకు ఒక డీప్ ఫ్రీజర్‌ను అమర్చుకున్నాడు. ఈ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్థాల్లో వాడేలా ప్రాసెస్ చేయడం, ఇతర రసాయనాలను సమకూర్చడం బాంబర్ ఉమర్ పని'' అని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

**దిల్లీ పేలుడు.. పిండి మరతో బాంబు తయారీ**

దిల్లీ పేలుళ్ల కుట్రకు ఉగ్ర అనుమానితులే నిధులు సమకూర్చారని, పేలు డు పదార్థాల కొనుగోలుకు రూ.26 లక్షలు సేకరించారని సదరు వర్గాలు వెల్లడించాయి. ఆ మొత్తాన్ని బాంబర్ ఉమర్‌కు ఇచ్చారని.. అత డుకు కూడా స్వయంగా రూ.2లక్షలు ఇచ్చాడని పేర్కొన్నాయి. ఇక, అల్-ఫలా విశ్వవిద్యాలయంలో డబ్బు విషయంలో ఉమర్, ముజమ్మిల్ మధ్య గొడవ జరిగిందట. దానితర్వాత తన రెడ్ ఎకోస్పోర్ట్ కారును ముజమ్మిల్‌కు ఉమర్ ఇచ్చాడని తెలిపాయి. దర్యాప్తులో భాగంగా ఆ కారును ఫరీదాబాద్‌లో గుర్తించిన సంగతి తెలిసిందే. తాను రూ.6.5 లక్షలు పెట్టి ఏకే-47 రైఫి ల్ కొన్నట్లు కూడా ముజమ్మిల్ అంగీకరించాడు. దానిని కశ్మీర్‌కు చెందిన మరో డాక్టర్ అదీల్ రాథర్ లాకర్ నుంచి స్వాధీనం చేసుకున్నారు. తన హ్యాండ్లర్ పేరు మన్సూర్ అని, ఉమర్ హ్యాండ్లర్ పేరు హాషీమ్ అని.. ఆ ఇద్దరు హ్యాండ్లర్లు ఇబ్రహీం అనే వ్యక్తి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తారని ఉగ్ర డాక్టర్ అంగీకరించినట్లు సమాచారం. ముజమ్మిల్, అదీల్, ముజఫర్.. ఉకాసా ఆదేశాల మేరకు తుర్కియేలో పర్యటించారు.

## రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం

### మాపై నమ్మకంతో భూములిచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదు: మంత్రి నారాయణ

- సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ
- కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్
- రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ
- గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కారం



**వుదయం, అమరావతి:**

రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో కమిటీ సమావేశమైంది. దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పెమ్మసాని అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. "రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారు. గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తాం. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారు. దీనిపై వైకాపా నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుంది. 90 శాతం రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయింది. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తాం. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తాం, మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశమవుతుంది'' అని పెమ్మసాని అన్నారు.

## అందుకుంటే 'నేరమేనట..'!

### నోబెల్ గ్రహీతకు 'అవార్డు' చిక్కులు..



ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి ) వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనా మచాడో ను వరించిన విషయం తెలిసిందే. డిసెంబర్ 10న నార్వే రాజధాని ఓస్లోలో నోబెల్ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది. అయితే ఈ అవార్డును అందుకునే విషయంలో మరియానా చిక్కులు ఎదురవుతున్నాయి. అజ్ఞాతంలో ఉన్న ఆమె నోబెల్ బహుమతి స్వీకరించడానికి దేశం దాటి బయటకు వెళ్తే పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని వెనెజువెలా అటార్నీ జనరల్ వెల్లడించారు.

## రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్



మలక్కా- దక్షిణ అండమాన్ సముద్రం మధ్య అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి ఈ నెల 24న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాయుగుండం మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. 48 గంటల్లో రాయలసీమ, దక్షిణకోస్తాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప, జిల్లాల్లో తేలికపాటి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## ప్రపంచ తెలుగు మహాసభలు చంద్రబాబుకు ఆహ్వానం



వుదయం



# రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు మద్దులూరి, చదలవాడ



చీరాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు హాజరైనారు. శనివారం స్థానిక మసీదు సెంటర్ సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన భువన్స్ మిలిటరీ రెస్టారెంట్ ను ఎమ్మెల్యేలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు రెస్టారెంట్ కి విచ్చేసే ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించి రుచితోపాటు పరిశుభ్రమైన వంటకాలను అందించాలని యాజమాన్యానికి సూచించారు. రెస్టారెంట్ యాజమాన్యం శాసనసభ్యులకు సాదర స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈనాటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇంకా ఏపీ టూరిజం చైర్మన్ నుకసాని బాలాజీ, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# అమ్మవారు ప్రత్యేక పూల అలంకరణ

## వేదమంత్రాలతో ప్రారంభమైన మార్గశిర మాసం పూజా కార్యక్రమం

బద్వేల్, నవంబర్ 22,(వుదయం ప్రతినిధి): బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు శనివారం వేదమంత్రాల సాక్షిగా మార్గశిర మాసం ప్రారంభంతో వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక పూల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.వీడియో కాల్ ద్వారా పలువురు ప్రముఖులు సినిమా యాక్టర్ లు వీడియో కాల్ ద్వారా దర్శించుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులు మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి మూల విరాట్ చూడటానికి చాలా చూడ ముచట్టగా ఉంటారు. అన్ని అమ్మ వారిని చూస్తూ ఉంటే నవ్వుతారు అన్ని ఆలా నవ్వుతూ ఉన్నపుడు అమ్మ వారిని ఏమైనా కోరిక కోరితే అమ్మ వారి శిరసు నుంచి ఆశీస్సులు ఉంటాయి. అలా ఉన్నప్పుడు మేము కోరుకున్న కోరిక నెరవేరుతుంది అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించివారు. బద్వేల్ పట్టణముకు చెందిన పత్తి.రవికుమార్ ధర్మపత్ని ప్రసన్న లక్ష్మి వీరి కుటుంబం సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు

## -వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు



దువ్వూరు, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అయ్యేటట్లు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. శనివారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి అన్ని కార్యక్రమాలపై రివ్యూ జరిపిన జిల్లా అధికారి డాక్టర్ నాగరాజు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి నెల10 కాన్పులు జరిగే విధంగా యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలని సూచించారు. గర్భవతులకు మోటివేషన్ చేసి కాన్పుల సంఖ్యను పెంచాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక వైద్యులు డాక్టర్ రోషిణి,డాక్టర్ హేమలత, సూపర్వైజర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# కేబుల్ వైర్లు దొంగలు అరెస్ట్

## -డిఎస్పి మురళి నాయక్



పులివెందుల, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): పులివెందుల నియోజకవర్గంలోని లింగాల తొండూరు సింహాద్రిపురం పులివెందుల మండలాల్లోని గ్రామాలలో రైతుల పొలాల వద్ద ట్రాన్స్ఫర్ లను పగలగొట్టి కేబుల్ వైర్లను దొంగలించిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం డి.ఎస్.పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన జాఫర్ షరీఫ్ రషీద్ తో పాటు సురేంద్ర అనే ముగ్గురు వ్యక్తులు డ్రైవర్లుగా క్లీనర్లుగా పనిచేస్తూ నియోజకవర్గంలోని అరటి తోటల రైతుల వద్దకు వెళ్లి ట్రాన్స్ఫార్మర్లను మోటార్ కేబుల్ వైర్లను ఆపకరించి తీసుకెళ్లి బెంగళూరులో విక్రయించేవారు. వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. ఈ నేపథ్యంలో రూరల్ సీఐ రమణ లింగాల ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వీరిని అరెస్టు చేసినట్లు డిఎస్పి తెలిపారు. సుమారు మూడు లక్షల విలువ చేసే కాపర్ వైర్లు తో పాటు మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్ల కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికి టికెట్ ఇచ్చిన జమ్మలమడుగులో వైయస్సార్ జెండా ఎగరవేస్తాం

- -ఎగరవేయడంలో మొదటి అడుగు నాదే ఉంటుంది.
- -సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ సుధీర్ రెడ్డి
- - జమ్మలమడుగులో వర్గం లేదు.
- - మేమందరం వైఎస్ఆర్ కుటుంబం.
- - నా గుండె వైయస్సార్ గుండె
- - వైయస్సార్ పార్టీ తప్ప మరొకటి ఏదీ ఉండదు
- - ప్రతి ఒక్కరితో కలిసి పోవడానికి నేను ముందున్నాను.
- - నాకిచ్చిన పదవిపై ప్రతి కార్యకర్త నన్ను వాడుకోవచ్చు
- - వైయస్సార్ పార్టీలో ఎక్కడ ఇబ్బంది జరిగిన కూడా ముందుకు మేమే ఉంటాము.
- - నా ప్రాణం పోయే వరకు వైసిపి పార్టీ గెలుపు కోసం కష్టపడుతా



జమ్మలమడుగు, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి) కడప జిల్లా జమ్మలమడుగు వైయస్సార్సిపి కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గట్టి హామీతో జగన్మోహన్ రెడ్డి తనకు హామీ ఇచ్చాడని తెలిపారు. 2016లో జగనన్న పిలవగానే నేను ఫ్యాక్షన్ నియోజకవర్గం లోకి వచ్చానన్నారు. అవినాష్ రెడ్డితో పాటు తాను పార్టీ కోసం నియోజకవర్గంలో చాలా కష్టపడ్డామని తెలిపారు. ఆ రోజు నుండి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వెళ్లి కొత్త యువ రక్తాన్ని స్థాపించి,53 వేల మెజార్టీతో వైసీపీ జెండా ఎగురవేశామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో చాలా మందికి చైర్మెన్ పదవులు నియోజకవర్గానికి వచ్చాయని గుర్తు చేశారు. 2024 ఎలక్షన్ లలో వైసీపీ నాయకులు ఎంతగానో పోరాడినా... ప్రజలు తీర్పు వేరేలా ఇచ్చారన్నారు. తాను వైసీపీ పార్టీని ఎప్పుడు వీడనని జగన్నకు చెప్పానన్నారు. గతంలో కన్నా ఎక్కువ మెజార్టీ వచ్చేలా స్థానిక సంస్థల ఎన్నికలలో పోరాడుతామని తెలిపారు.అందరిని కలుపుకుని పనిచేయడానికి తాను సిద్ధమన్నారు.సుదీర్ రెడ్డి పనిచేయడని అపోహలు వద్దని, కార్యకర్తలకు తాను అండగా వుంటానని హామీ ఇచ్చారు.నాకంటూ ఇక్కడ గ్రూపు లేదు, వర్గం లేదని ఉన్నది వైయస్సార్ వర్గం ఒక్కటేనని అందరం వైయస్సార్ కుటుంబమని సుధీర్ రెడ్డి తెలిపారు.

# రావి రత్నగిరిని పరామర్శించిన విక్కుర్తి



మోపిదేవి నవంబర్22 (వుదయం ప్రతినిధి):మాజీ ఎంపీటీసీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరిని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు. ఇటీవల రావి రత్నగిరి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ మోపిదేవిలోని రావి రత్నగిరి గృహంలో శనివారం సాయంత్రం రత్నగిరిని పరామర్శించి, ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రత్నగిరి త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఈ సందర్భంగా విక్కుర్తి ఆకాంక్షించారు. విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, బర్మా శ్రీనివాసరావు, పులిగడ్డ చంద్ర, బర్మా బుజ్జి, హరికిరణ్ తదితరులు రావి రత్నగిరిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



రాజుపాళెం, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని కొర్రపాడు గ్రామానికి చెందిన యత్తపు శ్రీనివాసులరెడ్డి(50) అనే వ్యక్తి విద్యుత్ షాక్ తగిలి శనివారం మృతి చెందినట్లు రాజుపాళెం ఎస్ఐ వెంకటరమణ తెలిపారు మృతుడు శ్రీనివాసుల రెడ్డి తన ఇంటిలో ఇన్వర్టర్ బ్యాటరీ కి ఉన్న విద్యుత్ వైర్లను తీస్తుండగా షాక్ కొట్టి పడిపోవడం జరిగిందన్నారు అతన్ని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలపడం జరిగిందన్నారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారుమృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# రాపూరు తహాశీల్దార్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు దళిత నేతలు



నెల్లూరు నవంబరు 22 (వుదయం ప్రతినిది): 22 తేదీ న పుట్టినరోజు జరుపుకుంటున్న రాపూరు మండల తహాశీల్దార్ పి. లక్ష్మి నరసింహం గారిని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసిన గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసీ పెంచలయ్య, జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చెంబెట్టి ఉష శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ను కలిసిన మాజీ డివిఎంసి సభ్యులు




ఆత్మకూరు, నవంబరు 22 (వుదయం ప్రతినిది): ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ సి. గంగాధర్ ప్రసాద్ గారిని శనివారం వారి చాంబర్లో మర్యాదపూర్వక కలిసిన జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, షేక్.ఖాజా రసూల్. ఈ సందర్భంగా పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని తెలిపారు.

# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నరెడ్డి సంఘం నాయకులు



దువ్వూరు, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): దువ్వూరు మండలంలోనిపెద్ద జొన్నవరంగ్రామం నందు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్మురెడ్డి వెంకటేశ్వర రెడ్డి ధర్మపత్ని సునీత లు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకల్లో అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, అఖిలభారత రెడ్డి, సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి, శకుంతల రెడ్డి లు పాల్గొన్నారు. వెంకటేశ్వరరెడ్డి దంపతులు నూతన గృహప్రవేశం తోపాటు, సత్యనారాయణ వ్రతం కూడా చేశారు. శనివారం ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసిన జగన్ మోహన్ రెడ్డి, శకుంతల రెడ్డి తదితరులు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళల రక్షణ పై అవగాహన సదస్సు కార్యక్రమం

- ♦ సైబర్ నేరాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి
- ♦ మహిళలు అప్రమత్తంగా ఉండాలి
- ♦ బద్వేల్ అర్బన్ సి ఐ లింగప్ప



గోపవరం, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై మహిళలు అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని బద్వేల్ అర్బన్ సి ఐ లింగప్ప తెలిపారు. రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ కళాశాలలో మహిళల రక్షణ పైన అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ లింగప్ప మాట్లాడుతూ .సోషల్ మీడియా ని వేదికగా చేసుకొని అసభ్య ప్రవర్తనలు చేయటం, ఫొటోస్ ని మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేయటం, మోసపూరిత లింకులను పంపించటంలాంటివన్నీ సైబర్ నేరాలలో భాగంగా సమాజంలో ఎక్కువగా జరుగుతున్నాయని వీటినుంచి మహిళలు ఎలా జాగ్రత్తగా ఉండాలో ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వేదికగా జరిగే పరిచయాలతోనే ఎక్కువ శాతం మహిళలు మోసపోతున్నారని అందుకే ఈ విషయాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, చట్టపరమైన హక్కులు, అవగాహన చర్యల గురించి ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, కళాశాల ఎన్. సి. సి, ఏ ఎన్ ఓ, లెఫ్టినెంట్ టి.బాల ఓబులేష్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు మునిగిపోవడంతో కన్నీరు మున్నీరు అవుతున్న గ్రామ ప్రజలు



గోపవరం, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): బద్వేల్ మండలం బయనపల్లి చెరుకు పూర్తిస్థాయి నీరు చేరడంతో గుడిసెలు మునిగిపోవడంతో ఎటు వెళ్లాలో తెలియకఆందోళన చెందుతున్నగుడిసెవాసులు. చెరువు సమీపంలో గత మూడు సంవత్సరాల క్రిందట సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న ప్రజలు ఉన్నపలంగా నీరు రావడంతో గుడిసెలతో పాటు ఇంటి సామాగ్రి నిత్యావసర వస్తువులు నీట మునిగి పోవడంతో గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. అధికారులు ఎటువంటి సమాచారం లేకుండా చెరువుకు తెలుగు గంగ కాలువ ద్వారా నీటిని విడుదల అధికారులుచేయడంతో రాత్రికి రాత్రి గుడిసెలను నీరు రావడంతోఎటు వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితులు గుడిసెలలో నివసిస్తున్న ప్రజలు ఆందోళన గురయ్యారు. ఇంటిలో ఏర్పాటు చేసుకున్న సామాగ్రి అంతా నీటిలోనే మునిగిపోయినావి వారు కన్నీరు మున్నీరవుతున్నారు. వెంటనే అధికారులు ఆదుకోవాలంటూ వేడుకుంటున్నారు.

# గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై కదిలిరావాలి

- ♦ కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష
- ♦ 24న రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ
- ♦ 48 గంటలపాటు జల సమర దీక్ష



కర్నూలు నవంబర్ 22 (వుదయం ప్రతినిది) :దేశంలోనే అత్యంత వెనుకబడిన మన ప్రాంతానికి జీవనాడైన గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై ఈ నెల 24న జరగనున్న 'జల సమర దీక్ష'కు జిల్లా నలుమూలల నుండి ప్రజలు, రైతులు, యువత, విద్యార్థులు విస్తృతంగా కదిలి రావాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం బిర్లా కాంపౌండ్‌లోని కేపిఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా, జిల్లాల నుండి హేమాహేమీలైన నేతలు ప్రాతినిధ్యం వహించినప్పటికీ దారిద్ర్య రేఖ కంటే దిగువననే ప్రజలు జీవనం సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా జిల్లావాణిని బలంగా వినిపించే సమయం వచ్చిందని చెప్పారు.ఈ నెల 24న ఉదయం 9:30 గంటలకు రాజ్ విహార్ ఆర్టీసీ పాత డిపో నుండి ధర్నా చౌక్ వరకు రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం 48 గంటల జల సమర దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు ఆహ్వానాలు పంపినట్లు వెల్లడించారు. మన ప్రాంత అభ్యున్నతికి పార్టీ భేదాలు అన్నింటిని పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని శ్రీహర్ష కోరారు. కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ మన్సూర్ రహేమాన్, కేపియస్ సభ్యులు నౌషాద్, శ్రీనివాసులు, రామాంజనేయులు, ప్రేమ్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# అవోపా వారి ఆధ్వర్యంలో అనాధలకు ఉచితంగా మందులు పంపిణీ



బి కోడూర్, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): బద్వేల్ అవపా యూనిట్ ఆధ్వ ర్యంలో అనాధలకు శనివారం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షుడు నూకల రెడ్డయ్య మాట్లాడుతూ నిరుపేదలైన అనాధలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ఆవోపా ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు శనివారం బద్వేల్ పట్టణంలో ఉన్న తెలుగు గంగకాలనీలోని అనాథ శరణాలయం నందు బద్వేల్ హెచ్ వైడి రెగ్జర్ ఫార్మా కంపెనీ వారి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణ అవపా సంఘ సభ్యులు అనాధ శరణాలయాలను సందర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి అవసరమైన మందులను కమిటీ సభ్యులు ఉచితంగా పంపిణీ చేశారు. ఉచితంగా అనాధలకు అందజేసే కార్యక్రమంలో భాగంగా హెచ్ వైడి రెగ్జర్ ఫార్మా కంపెనీ అధినేత మదలపల్లి సూర్యమోహన్ సహకారముతో మందులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అనాధ ఆశ్రయంలో ఉన్న వారందరికీ పండ్లు,బిస్కట్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అవోపా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన్ శ్రీజన్ అభియాన్ కాంగ్రెస్ కేంద్ర కమిటీ రాక

కర్నూలు నవంబర్ 22 వుదయం ప్రతినిధి: ప్రియతమ జాతీయ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మరియు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని జిల్లా మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా మన కర్నూలు జిల్లాకు నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ హెచ్ సి యోగేష్ జి సాకే శంకర్ శ్రీ సొంటి నాగరాజు శ్రీ సూర్య నాయక్ 24- 11- 2025 వ తేది సోమవారం విచ్చేయుచున్నారు. వారు జిల్లా కేంద్రంలో మరియు నియోజకవర్గాల కేంద్రాలలో కాంగ్రెస్ నాయకుల మరియు సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఆ నివేదికను అధిష్టానానికి సమర్పిస్తారు. వారి సర్వే ద్వారా అర్హులైన వారిని అధిష్టానం ఎన్నుకోవడం జరుగుతుంది. కాబట్టి ఆసక్తి కలిగి పార్టీ పటిష్టత కోసం పని చేయాలనుకున్న వారు దరఖాస్తులను కేంద్ర కమిటీకి అందజేయవలెను. జిల్లావ్యాప్తంగా ఈ కమిటీ ఈనెల 24వ తేదీ నుండి నియోజకవర్గాల వారిగా పర్యటిస్తుంది.ముఖ్య గమనిక కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావు భవనం నందు 24 11 2025 తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశమునకు కేంద్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. కనుక ఈ సమావేశమునకు కర్నూలు జిల్లా నందలి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఏఐసీసీ, పీసీసీ సభ్యులు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, అనుబంధ సంఘాల చైర్మన్ లు, గత డిసిసి కమిటీ నందలి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పక హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

# గాజాలో హమాస్ భారీ సొరంగాన్ని గుర్తించిన ఇజ్రాయెల్



హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ.. ఇజ్రాయెల్ రక్షణ దళాలు గాజా స్ట్రిప్‌పై తమ దాడులను కొనసాగిస్తున్నాయి. హమాస్ ఉగ్రవాద సంస్థను పూర్తిగా అంతం చేయడమే ఈ దాడుల లక్ష్యం కాగా.. ఇజ్రాయెల్ దళాలు గాజాలో ఇప్పటి వరకు బయటపడ్డ వాటిలో అత్యంత భారీ, సంక్లిష్టమైన హమాస్ టన్నెల్‌ను గుర్తించాయి. ఈ టన్నెల్ నిర్మాణ తీరుతెన్నులు, అందులోని వసతులు చూసి ఇజ్రాయెల్ సైన్యం ఆశ్చర్య పోయింది. ముఖ్యంగా 7 కిలో మీటర్ల పొడవు, 25 మీటర్ల లోతు, 80 గదులతో ఉండడంతో ముక్కున వేలేసుకుంటుంది. ఐడీఎఫ్ గుర్తించిన ఈ సొరంగం దాదాపు 7 కిలో మీటర్ల పొడవు ఉంది. భూమి ఉపరితలం నుంచి 25 మీటర్ల లోతులో నిర్మించిన ఈ టన్నెల్‌లో ఏకంగా 80 గదులు ఉన్నాయి. ఈ భారీ సొరంగం అంతర్గత దృశ్యాలతో కూడిన వీడియోను ఇజ్రాయెల్ తాజాగా విడుదల చేసింది. లోపల టైల్స్‌తో సహా పక్కా నిర్మాణాలు చేపట్టడంతో.. దీన్ని దాదాపు ఓ భూగర్భ నగరంగా హమాస్ నిర్మించుకుందని ఐడీఎఫ్ దళాలు వెల్లడించాయి. సొరంగంలో పడక గదులు, పశ్చిమ దేశాల తరహా టాయిలెట్‌లతో కూడిన బాత్రూమ్‌లు, కమాండ్ కంట్రోల్ రూమ్‌లు వంటి ప్రత్యేక సదుపాయాలను హమాస్ ఏర్పాటు చేసుకుంది. దీర్ఘకాలికంగా నివాసం ఉండేందుకు అవసరమైన అన్ని వసతులతో పాటు భారీగా ఆయుధ నిల్వలను కూడా ఐడీఎఫ్ ఈ టన్నెల్‌లో స్వాధీనం చేసుకుంది. ఈ సొరంగం హమాస్‌కు చెందిన అత్యంత కీలకమైన కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ దళాలు నిర్ధారించాయి. హమాస్ కీలక నేతలైన మొహమ్మద్ సిన్వార్, మొహమ్మద్ షబానా వంటి వారు ఇందులో తలదాచుకునేవారని ఐడీఎఫ్ తెలిపింది. ఈ టన్నెల్ నిర్మాణ సంక్లిష్టత, అందులోని అధునాతన సదుపాయాలు హమాస్ నాయకత్వానికి, సాధారణ ఉగ్రవాదులకు మధ్య ఉన్న వైరుధ్యాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# ఎయిర్ షోలో కుప్పకూలిన

## భారత తేజస్ యుద్ధ విమానం

ప్రతిష్ఠాత్మకమైన దుబాయ్ ఎయిర్ షోలో సంచలనం జరిగింది. ఏరియల్ డిస్‌ప్లేలో పాల్గొన్న ఒక భారతీయ యుద్ధ విమానం ప్రమాదానికి గురై.. కూలిపోయింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ( హెచ్ఏఎల్ ) తయారుచేసిన తేజస్ ఫైటర్ జెట్ స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 2:10 గంటల ప్రాంతంలో.. గాల్లో చక్కర్లు కొడుతుండగా అకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో ఈ దుబాయ్ ఎయిర్ షోను వీక్షించడానికి భారీగా తరలివచ్చిన జనం.. అక్కడ గుమిగూడారు. తేజస్ యుద్ధ విమానం కూలిన ఘటనలో దాన్ని నడుపుతున్న పైలట్ ప్రాణాలు కోల్పోయినట్లు.. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఒక ప్రకటన విడుదల చేసింది. ఇక తేజస్ యుద్ధ విమానం.. గాల్లో గింగిరాలు తిరిగి నేలను ఢీకొట్టిన వెంటనే క్రాష్ అయింది. దీంతో ఆ ప్రాంతం నుంచి దట్టమైన, నల్లటి పొగ కమ్ముకుంది. దీంతో అక్కడికి వచ్చిన ప్రజల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీని ఏర్పాటు చేస్తున్నట్లు ఐఏఎఫ్ ప్రకటించింది. ఈ సందర్భంలో పైలట్ కుటుంబానికి ఐఏఎఫ్ అండగా ఉంటుందని తెలిపింది. ఇక ఈ తేజస్ యుద్ధ విమాన ప్రమాదం జరిగిన వెంటనే ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్, సంబంధిత అధికారులు.. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎయిర్ షోలో భాగంగా నెగటివ్ గ్రావిటీ ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ ఆ ఫైటర్ జెట్‌ను కంట్రోల్ చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నెగటివ్ గ్రావిటీ ఫోర్స్ అంటే.. యుద్ధ విమానాలు వేగంగా ఎగురుతూ కిందికి పల్టీలు కొట్టడం, తలకిందులుగా ఉండి చేసే విన్యాసాలు. సాధారణంగా ఇలాంటి నెగటివ్ గ్రావిటీ ఫోర్స్ విన్యాసాల సమయంలో పైలట్‌పై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ఈ నెగటివ్ గ్రావిటీ ఫోర్స్ నుంచి సరైన సమయంలో యుద్ధ విమానాన్ని సాధారణ స్థితికి తీసుకురాలేకపోతే.. అది కంట్రోల్ తప్పి కూలిపోయే ప్రమాదం ఉంటుంది. మరోవైపు.. ఈ తేజస్ యుద్ధ విమానానికి సంబంధించి.. ఇటీవల నెట్టింట జరిగిన ప్రచారం.. దానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన క్లారిటీ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దుబాయ్ ఎయిర్ షో 2025లో భాగంగా పాల్గొనే భారత లైట్ కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ అయిన తేజస్ ఎంకే1 ఫైటర్ జెట్ నుంచి ఆయిల్ లీకవుతోందని సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు, వీడియోలు ఇటీవల వైరల్ అయ్యాయి.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధనికి ముగింపు పలికేదిశగా అమెరికా ప్రయత్నాలు




సుమారు నాలుగేళ్లుగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా కీలక అడుగు వేసింది. ఈ మేరకు 28 అంశాలతో కూడిన ఒక ముసాయిదా శాంతి ప్రణాళికను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి అధికారికంగా అందజేసింది. అయితే, ఈ ప్రణాళిక రూపకల్పనలో ఉక్రెయిన్‌ను భాగస్వామిని చేయకపోవడంపై కీవ్‌తో పాటు ఐరోపా దేశాల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనను ఇంకా అంగీకరించలేదు, తిరస్కరించనూ లేదు.ఈ పత్రంలోని వివరాల ప్రకారం అమెరికా నుంచి భద్రతా హామీలు పొందాలంటే తూర్పున ఉన్న డాన్‌బాస్ ప్రాంతాన్ని రష్యాకు వదిలేయడంతో పాటు, సైన్యం పరిమాణాన్ని కూడా తగ్గించుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే, ఈ ఒప్పందంలో కేవలం ఉక్రెయిన్ మాత్రమే కాకుండా మాస్కో కూడా కొన్ని రాజీలకు రావాల్సి ఉంటుందని అమెరికా అధికారులు స్పష్టం చేస్తున్నారు.గురువారం కీవ్‌లో అమెరికా సైనిక ప్రతినిధులతో సమావేశమైన జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనపై వాషింగ్టన్‌తో 'నిర్మాణాత్మకమైన, నిజాయతీతో కూడిన వేగవంతమైన చర్చలకు' సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రణాళిక అందిన మాట వాస్తవమేనని ఆయన కార్యాలయం ధ్రువీకరించింది. రానున్న రోజుల్లో జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడనుండగా, ఈ సంభాషణ అత్యంత కీలకం కానుంది.అమెరికా ప్రణాళికపై ఐరోపా దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. రష్యా నుంచి స్పష్టమైన హామీలు లేకుండా ఉక్రెయిన్‌పై భారీ రాయితీల కోసం ఒత్తిడి తేవడంపై అసంతృప్తిగా ఉన్నాయి. 'శాంతి అంటే లొంగిపోవడం కాదు' అని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్–నోయెల్ బారోట్ స్పష్టం చేశారు.

## జీ20 సదస్సులో మేము పాల్గొనటం లేదు



దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరగనున్న జీ20 సదస్సులో తాము పాల్గొంటున్నామంటూ వస్తున్న వార్తలను అమెరికా తీవ్రంగా ఖండించింది. ఈ సదస్సును బహిష్కరించాలన్న నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. సదస్సులో పాల్గొనేందుకు అమెరికా అంగీకరించిందని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా చేసిన ప్రకటన ఇరు దేశాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.గురువారం అధ్యక్షుడు రామఫోసా మాట్లాడుతూ.. జీ20 సదస్సులో పాల్గొనే విషయంలో ట్రంప్ ప్రభుత్వం మనసు మార్చుకుందని, ఇది చాలా సానుకూల పరిణామమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా ఇక్కడ ఉండటం అవసరమని ఆయన అన్నారు.అయితే, ఈ వ్యాఖ్యలను వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తీవ్రంగా ఖండించారు. ''దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ20 అధికారిక చర్చల్లో అమెరికా పాల్గొనడం లేదు'' అని ఆమె స్పష్టం చేశారు. ''దక్షిణాఫ్రికా అధ్యక్షుడు అమెరికా గురించి, మా అధ్యక్షుడి గురించి నోరు పారేసుకున్నట్లు గమనించాను. అలాంటి భాషను అధ్యక్షుడు గానీ, ఆయన బృందం గానీ సహించదు'' అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.

## నోబెల్ శాంతి బహుమతితో చిక్కులు..



దేశం వదలలేని దుస్థితిలో కొరీనా మాచడో వెనిజులా విపక్ష నేత, ధీశాలి మరియా కొరీనా మాచడోకు ఇటీవల నోబెల్ శాంతి బహుమతి లభించిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం ఆ గౌరవం ఆమెకు అతి పెద్ద సవాలుగా మారింది. తాజాగా, మరియా కొరీనా మాచడో నోబెల్ బహుమతి స్వీకరించడానికి ఒకవేళ దేశం దాటితే.. ఆమెను తక్షణమే పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని వెనిజులా అటార్నీ జనరల్ తారెక్ విలియం సాబ్ సంచలన ప్రకటన చేశారు. కానీ, డిసెంబర్ 10న నార్వే రాజధాని ఓస్లోలో జరగనున్న నోబెల్ శాంతి బహుమతి ప్రదానోత్సవానికి హాజరు కావాలంటే మాచడో వెనిజులా వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆమెపై ఉగ్రవాదం, దేశద్రోహం, ద్వేషం రెచ్చగొట్టడం వంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులలో విచారణ కొనసాగుతోంది. ఒకవేళ కొరీనా ధైర్యం చేసి దేశం దాటి వెళ్తే ఆమెను అంతర్జాతీయంగా వారంట్ జారీ చేసి అరెస్ట్ చేయించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కాగా, నోబెల్ కమిటీ మాచడోకు వెనిజులాలో ప్రజాస్వామ్యం కోసం, ఏకాధిపత్య పాలనకు వ్యతిరేకంగా శాంతియుతంగా పోరాడిన ధైర్యాన్ని కొనియాడింది. ప్రస్తుతం మరియా కొరీనా కారకాస్‌లోనే ఉన్నారు. ఈ క్రమంలో ఆమె దేశం దాటి నోబెల్ బహుమతిని స్వీకరిస్తుందా.. లేక కార్యక్రమానికి గైర్హాజరు అవుతుందా అనేది తెలియాల్సి ఉంది.

# పాకిస్థాన్‌లో భారీ పేలుడు.. 15 మంది మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు



పాకిస్థాన్‌లో పారిశ్రామిక భద్రతా ప్రమాణాల వైఫల్యం మరోసారి తీరని విషాదాన్ని మిగిల్చింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్ నగరంలో గ్లూ (గమ్) తయారుచేసే ఒక ఫ్యాక్టరీలో భారీ బాయిలర్ పేలుడు సంభవించింది.ఈ భయంకర ప్రమాదంలో 15 మంది కార్మికులు మృత్యువాత పడగా.. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు జరిగిన ప్రదేశంలో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. శిథిలాల కింద ఇంకా కొందరు చిక్కుకొని ఉండవచ్చనే అనుమానంతో.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వర్గాలు నివేదిస్తున్నాయి.ఫైసలాబాద్‌లోని పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన ఈ పేలుడు తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. పేలుడు ధాటికి ఫ్యాక్టరీ భవనం పూర్తిగా కుప్పకూలింది. అంతేకాకుండా చుట్టుపక్కల ఉన్న ఇళ్లు, ఇతర నిర్మాణాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదు. కానీ దీనికి కారణం ఏంటో తెలుసుకోవాలని పోలీసులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా.. మేనేజర్‌ను స్థానికపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భద్రతా నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్లనే ఈ ఘోరం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఈ ఘోర ప్రమాదంపై పంజాబ్ ముఖ్యమంత్రి మరయం నవాజ్ షరీఫ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణమే సహాయం అందించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. పాకిస్థాన్‌లోని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను యజమానులు గాలికొదిలేయడం వల్ల తరచూ ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానిక మీడియా విశ్లేషిస్తోంది. కఠినమైన భద్రతా నిబంధనలు లేకపోవడం, కార్మికులకు సరైన శిక్షణ ఇవ్వకపోవడం, పాతబడిన యంత్రాలను వినియోగించడం వంటి అంశాలు ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. గతంలో ఫైసలాబాద్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగడం పరిస్థితికి అద్దం పడుతోంది. గత ఏడాదే ఇదే నగరంలో జరిగిన మరో బాయిలర్ పేలుడులో 12 మంది మరణించారు.

# గవర్నర్లకు గడువు విధించే వరకూ విశ్రమించేది లేదు



చెన్నై : రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు క్లియర్ చేయడానికి గడువు విధించే వరకూ విశ్రమించేది లేదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టం చేశారు. గవర్నర్లకు కాలపరిమితి నిర్ణయించడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను సవరించాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్టాలిన్ ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు చేశారు. రాష్ట్రపతి ప్రశ్నలకు సమాధానంగా సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు ఈ ఏడాది ఏప్రిల్ 8న అదే కోర్టు వెల్లడించిన ఆదేశాలపై 'ప్రభావం చూపదు' అని కూడా స్టాలిన్ తెలిపారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి నిరవధికంగా నిలిపివేసిన పది బిల్లులు ఆమోదం పొందినట్టుగానే భావించాలని ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.రాష్ట్రాల హక్కులు, నిజమైన సమాఖ్యవాదం కోసం డీఎంకే పోరాటం కొనసాగుతుందని స్టాలిన్ ఈ పోస్టులో స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర గవర్నర్ రవి యొక్క ''పాకెట్ వీటో సిద్ధాంతం'', అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను రాజ్ భవన్ చంపవచ్చు లేదా పూడ్చి పెట్టవచ్చు అనే వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించిందని స్టాలిన్ వివరించారు. ''తమిళనాడు గవర్నర్‌తో సహా ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలతో విభేదిస్తున్న దేశంలోని గవర్నర్లపై మా న్యాయ పోరాటం కొనసాగుతోంది. ఎన్నికైన ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేయాలని, ప్రజాఅభీష్టానికి జవాబుదారీగా ఉండాలని గవర్నర్లపై ఒత్తిడి తీసుకొస్తాం' అని స్టాలిన్ చెప్పారు. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితి విధించలేమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఒక రోజు తర్వాత స్టాలిన్ ఈ ప్రకటన చేశారు. స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా గవర్నర్ రవితో అనేక అంశాలపై, ముఖ్యంగా ఉన్నత విద్య, రాష్ట్ర నిధులతో నడిచే విశ్వవిద్యాలయాల విషయాలపై సంఘర్షణ పడుతుంది. అలాగే గవర్నర్ పది బిల్లులను నిరవధికంగా నిలిపి ఉంచడంపై సుప్రీంకోర్టును స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తమిళనాడు చేస్తున్న న్యాయపోరాటంతో బిల్లుల ఆమోదానికి గవర్నర్లు నిరవధికంగా ఆటంకం కలిగిస్తే, తాము చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించుకునే అవకాశం న్యాయస్థానాలకు లభించింది.

# శాంతి కోసం మణిపూర్‌లో ఆందోళనలు




ఇంఫాల్ :శాంతి, స్వేచ్ఛా కదలికల కోసం మణిపూర్‌లో ప్రజలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాజధాని ఇంఫా ల్‌లో జరిగిన మార్చ్‌ను భద్రతా సిబ్బంది లాఠీ చార్జి, టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించి చెదరగొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు ఆందోళనకారులు గాయపడ్డారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఆందోళనకారు లు రాజ్‌భవన్ వైపు మార్చ్‌గా వెళుతుండగా మార్గమధ్యలో భద్రతాసిబ్బంది బారికేడ్లతో అడ్డుకున్నారు. ఆందోళనకారులు ఈ బారికేడ్లను దాటి వెళ్లడానికి ప్రయత్నించగా వారిపై సిబ్బంది లాఠీచార్జి చేశారు. కాగా, రెండేండ్లుగా నిలిచిపోయిన మణిపూర్ సంగై ఫెస్టివల్‌ను ఈ ఏడాది నుంచి పున:ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ఫెస్టివల్ ప్రారంభానికి ఒక రోజు ముందు ఈ ఆందోళనలు జరిగాయి. ఇలాంటి వేడుకల కన్నా ముందుగా హింసాకాండతో నిరాశ్రయులైన ప్రజలను వారి వారి ఇండ్లకు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడాలని, మణిపూర్ అంతటా శాంతిని, సాధారణ స్థితిని తిరిగి స్థాపించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అలాగే ప్రజల గొంతుకలను బలవంతంగా అణిచివేయడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. మణిపూర్ సంగై ఫెస్టివల్ అనేది రాష్ట్రంలో అతిపెద్ద పర్యాటక ఉత్సవం. చివరిసారిగా దీన్ని 2022లో నిర్వహించారు. 2023, 2024ల్లో హింసాకాండ కారణంగా దీన్ని నిర్వహించలేదు.అయితే ఈ ఏడాది నవంబర్ 21 నుంచి 30 వరకూ 10 రోజుల పాటు దీన్ని నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ ఉత్సవానికి మద్దతు ఇవ్వాలని మణిపూర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పునీత్ గోయల్ ఇటీవల ఒక ప్రకటన విడుదల చేశారు.

# 7 కోట్ల నగదు దోపిడీ: ఆర్‌బీఐ ఫేక్ ఐడెంటిటీతో సాయుధుల దుండగాలు




బెంగళూరు: కర్ణాటకలో రూ. 7 కోట్ల నగదు దోపిడీ ఘటనలో దొంగలను పట్టుకోవడానికి పోలీసులు భారీ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. బెంగళూరులోని బ్యాంకు బ్రాంచీల మధ్య నగదు రవాణా చేస్తున్న వ్యాన్‌ను ఆరుగురు సాయుధులు రిజర్వ్ బ్యాంక్ అధికారుల వేషంలో దోచుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.బుధవారం మధ్యాహ్నం నగరంలో రద్దీ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ రోజు వ్యాన్‌లో డ్రైవర్, క్యాష్ కస్టోడియన్, ఇద్దరు సాయుధ గార్డులు ఉన్నారు. దొంగలు తమను ఆర్‌బిఐ అధికారులని పరిచయం చేసి, పెద్ద మొత్తంలో డబ్బును సరైన పత్రాలు ఉన్నాయా అని ధృవీకరించాలని వ్యాన్ సిబ్బందిని చెప్పినట్లు చెప్పారు.దొంగలు క్యాష్ కస్టోడియన్, గార్డులను ఆయుధాలతో బెదిరించి ఎస్‌యూవీకి ఎక్కమని ఆదేశించారు. తరువాత వ్యాన్‌ను కొన్ని కిలోమీటర్ల వరకు వెంబడించిన తర్వాత, డ్రైవర్‌ను బలవంతంగా బయటకు పంపి, నగదును ఎస్‌యూవీలోకి తరలించి పరారయ్యారు.ఈ ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు తక్కువగా ఉండటంతో, పోలీసులు ముఠా ఒకటి కంటే ఎక్కువ వాహనాలు ఉపయోగించారా అని కూడా దర్యాప్తు చేస్తున్నారు. దోపిడీ కేసును కంపెనీ ఉద్యోగులు ఇన్‌వాల్వ్ అయ్యారా అనే కోణంలో కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.దోపిడీకి ఉపయోగించిన ఎస్‌యూవీపై నకిలీ నంబర్ ప్లేట్‌తో 'గవర్నమెంట్ ఆఫ్ ఇండియా' స్టిక్కర్ ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు, పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు, కానీ దొంగలు ఏ వాహనంలో పారిపోవారన్న విషయంలో స్పష్టత లేదు. హోంమంత్రి పరమేశ్వర తెలిపారు, 'వారు వాహనాలను మార్చి డబ్బును తరలించారని అంచనా.'రాష్ట్రంలో ఇటీవలి భారీ బ్యాంకు దోపిడీలను ఛేదించినట్లు, ఈ కేసు కూడా త్వరలోనే ఛేదిస్తారని హోంమంత్రి పేర్కొన్నారు. మే నెలలో విజయపుర జిల్లాలోని ఒక బ్యాంకు నుంచి డూప్లికేట్ లాకర్ కీ ఉపయోగించి 59 కిలోల బంగారం దోచడం జరిగిన సంగతి గుర్తొచ్చింది. ఆ కేసులో 39 కిలోల బంగారం, కొంత నగదును పోలీసులు స్వాధీనం చేసారు మరియు 15 మందిని అరెస్ట్ చేశారు, వీరిలో ఇద్దరు మాజీ బ్యాంకు ఉద్యోగులు ఉన్నారు.

# శబరిమల భక్తులకు గుడ్ న్యూస్ స్పాట్ బుకింగ్స్ ఆంక్షలు సడలింపు



కేరళ: కేరళ హైకోర్టు శబరిమల శ్రీ అయ్యప్పస్వామి దర్శనం కోసం స్పాట్ బుకింగ్స్‌పై పెట్టిన కఠిన ఆంక్షలను గణనీయంగా సడలించింది. ఇకపై రోజువారీ రద్దీని బట్టి ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు, రాష్ట్ర పోలీసు అధిపతి సంయుక్తంగా నిర్ణయం తీసుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. భక్తుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ఈ సౌలభ్యం కల్పించినట్లు తెలుస్తోంది.గతంలో రోజుకు 20 వేల మందికి అనుమతి ఉన్న స్పాట్ బుకింగ్స్‌ను భారీ రద్దీ కారణంగా కేవలం 5 వేలకు తగ్గించారు. ఈ నిర్ణయం వేలాది మంది అయ్యప్ప భక్తులను నిరాశపరిచింది. చాలా మంది రాత్రికి రాత్రి బయలుదేరి వచ్చినప్పటికీ దర్శన టోకెన్ రాకపోవడంతో తిరిగి వెనుదిరగాల్సి వచ్చింది. ఈ ఇబ్బందుల నేపథ్యంలోనే హైకోర్టు జోక్యం చేసుకుంది.ప్రస్తుతం నీలక్కల్ వద్ద ప్రత్యేక స్పాట్ బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భక్తులు అక్కడే తమకు టోకెన్ లభిస్తుందన్న ఆశతో బారులు కడుతున్నారు. ఇకపై రద్దీ తీవ్రత ఎంత ఉందన్న దాన్ని బట్టి బోర్డు, పోలీసులు సంయుక్తంగా సంఖ్యను పెంచే అవకాశం ఉంది. దీంతో ఎటువంటి ముందస్తు బుకింగ్ లేకుండా వచ్చే భక్తులకు ఊరట లభించనుంది. మరోవైపు ఆన్‌లైన్ వర్చువల్ క్యూ ద్వారా ప్రతిరోజూ 70 వేల మందికి సులువుగా దర్శనం కల్పిస్తున్నారు. అయితే ఆన్‌లైన్ స్లాట్ రానివారు, లేదా ఆఖరి నిమిషంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తుల కోసం స్పాట్ బుకింగ్ అవసరమన్న వాదన బలంగా వినిపిస్తోంది. హైకోర్టు తీర్పుతో ఈ మండల మకరవిళక్కు సీజన్‌లో లక్షలాది మంది స్వామి దర్శనం సుగమం కానుంది. స్వామీ శరణం!

## ఘోర రోడ్డుప్రమాదం.. నలుగురు దుర్మరణం

ముంబై: డ్రైవర్ కు గుండెపోటు రావడంతో ఓ కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. అదుపు తప్పి ఇతర వాహనాలను ఢీ కొట్టడంతో నలుగురు దుర్మరణం చెందారు.ఈ ఘోర విషాద ఘటన మహారాష్ట్రలోని అంబర్ నాథ్ ప్రాంతంలో జరిగింది. శివసేన అభ్యర్థిని తీసుకెళ్తున్న కారు డ్రైవర్ ఉన్నట్టుండి గుండెపోటుకు గురయ్యాడు. దాంతో కారు అదుపు తప్పి డివైడర్ ను దూకి.. ఎదురుగా వస్తోన్న 5 వాహనాలను ఢీ కొట్టింది. శుక్రవారం (నవంబర్ 21) సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ సహా నలుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కారు నడుపుతున్న డ్రైవర్ కాలు యాక్సిలరేటర్ పై ఇరుక్కోవడంతో గుండెపోటుకు గురైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. కారు నుజ్జు నుజ్జవ్వడంతో దానికి రోడ్డు పక్కకు జరిపి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా క్లియర్ చేశారు.

# సంపాదకీయం

## కశ్మీరీలపై నమ్మకం పోగొడతారా?

కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా... ఆసేతు శీతాచలం.. ఇవే భారతదేశం గురించి అభివర్ణించడానికి అలవాటుగా వాడే పదాలు. ఇందులో ఏదిలేకున్నా ఈ మహత్తర భారత ముఖచిత్రం అసంపూర్ణమవుతుంది. మూడు దఫాలుగా ఈ దేశాన్ని పాలిస్తున్న మోడీ సర్కారుకు మాత్రం ఈ రెండు ప్రాంతాలూ పంటి కింద రాయిలాగా తగులుతుంటాయి. ఏమంటే ఈ రెండు చోట్ల వారెప్పుడూ అధికారంలోకి రారు. పైగా కాశ్మీర్‌లో వేర్పాటువాదం చెలరేగిపోతున్నట్టు ప్రచారం చేసి మిగిలిన చోట్ల ఓట్లు పొందడానికి పాచికలు వేస్తారు. అక్కడ సాయుధ చర్యలు సంచలనమవుతాయి. అసలు కాశ్మీర్ స్వయం ప్రతిపత్తికి రాజ్యాంగం హామీ ఇచ్చిన 370వ అధికరణానికే ఎసరుపెట్టారు. రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా చేసి కేంద్ర పాలితం చేశారు. అందుకే అక్కడి ప్రజలు వారిని ఓడించి నేషనల్ కాన్ఫరెన్స్‌ను గెలిపించారు. ఆర్టికల్ 370 రద్దు వల్ల తామేదో అద్భుత ఫలితాలు సాధించినట్టు ఊదరగొట్టినా తర్వాత పరిణామాలు ప్రతికూలంగానే వున్నాయని పహల్గాం దాడితో తేలిపోయింది. ఇటీవల ఎర్రకోట దగ్గర పేలుడు తర్వాత మరోసారి కాశ్మీర్ చర్చ పెరిగింది. ఉగ్రవాదులతో సంబంధం గలవారు కాశ్మీర్‌లో పట్టుపడటం ఇందుకు కారణంగా చూపుతున్నారుగానీ ఈ ధోరణి ముందు నుంచి వున్నదే. దీనివల్ల ఒక విధంగా కాశ్మీరీలపైనే నమ్మకం సన్నగిల్లే పరిస్థితి వచ్చిందని సాక్షాత్తూ దాని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లానే ఆవేదన చెందుతున్నారు. ఎవరో కొద్దిమంది చేసిన పనులకు మా ప్రజలందరినీ అనుమానిస్తారా? కేంద్రం, లెఫ్టినెంట్ గవర్నర్ యంత్రాంగం కలసి చేసే నిర్వాకాల వల్ల మా హెూదాతో పాటు గౌరవం కూడా పోయింది. ఇప్పుడు కాశ్మీర్‌కు చెందిన డ్రైవర్లు కూడా ఢిల్లీ కింద రిజిస్టర్ చేసుకుంటున్నారు. నేను కూడా మా నెంబర్‌తో ప్రయాణించాలంటే సందేహించాల్సి వస్తున్నది అని ఆయన వాపోయారు. మాకు మళ్లీ పూర్తి హెూదా వస్తుందని చెప్పారు%ొ%ఎప్పుడు అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వాక్కుల ప్రత్యేకత గురించి చెప్పనవసరం లేదు. సినిమాల్లో సన్నివేశాలనుబట్టి మారినట్టే ఆయన మాటలు కూడా వ్యూహాత్మకంగా మారుతుంటాయి. ఇప్పుడాయన చేగువేరా మాటలను వదలి సనాతన సినీ యోగ మార్గం పట్టారు. తన హెూదాతో ఎన్‌డిఎ కు అనధికార రాయబారిగా రాజకీయ సేవ చేస్తున్నారు. తిరుమల శేషాచలం అడవుల్లోనే ఎర్రచందనం మరింత గట్టిగా వుండటానికి వెంకటేశ్వరస్వామి రక్తంతో తడవడమే కారణమని గతంలో ఎవరూ చెప్పని వనపురాణం తీసుకొచ్చారు. ఇప్పుడు పుట్టపర్తిలో ఆయన సత్యసాయిబాబా జన్మ సిద్ధాంతం కనిపెట్టారు. సాయిబాబా శతజయంతిని అధికారికంగా నిర్వహించడంపై చాలా విమర్శలు వచ్చాయి. మిగిలినవన్నీ వదలిపెట్టి ఆయన మంచినీటికి నిధులు ఇచ్చారనేది ఇప్పుడు ప్రధానమై కూర్చుంది. అయినా అభ్యంతరాలు కోర్టు కొట్టివేసింది గనక జరుపుతున్నారనుకుందాం. ఏకంగా ప్రధాని పాల్గొన్నారు. వారు వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎలాగూ వెళతారు కదా.. వెళ్లారు. మోడీ తనదైన శైలిలో సాయిబాబాను పొగిడేశారు. చంద్రబాబు సాయిబాబా దైవస్వరూపమని కీర్తించారు. ఈ దైవం బాగా వెనకబడిన ప్రాంతమైన పుట్టపర్తిలోనే పుట్టాలని ఎందుకు నిర్ణయించుకున్నారో పవన్ కల్యాణ్ విశదీకరించడం కొసమెరుపైంది. అంటే సాయిబాబా ముందే అనుకుని ఇక్కడ పుట్టారన్నమాట. నిజానికి వీరందరికంటే ఐశ్వర్యా రారు మాటలే మెరుగ్గా వున్నాయి. కులమతాలకు అతీతంగా ప్రేమతో జీవించాలని ఆమె చెప్పారు. దేవుడొక్కడే నన్నారు. విశేషమేమంటే ఆరెస్సెస్‌కు ఒక దశలో సాయిబాబా అంటే పడేది కాదు! ఇప్పటికి షిర్డీ సాయిబాబాను పూజించవద్దంటారు. ఎందుకంటే%ొ%మతం, దేవుడు వారి వ్యూహాలకు అనుగుణంగా వుంటేనే. నీకు బెనీ అబ్బకు బెబ్బే అని కథ. కోర్టులో జడ్జి ఏమడిగినా బెబ్బే అనాలని ట్రైనింగ్ ఇచ్చిన లాయర్‌కు కేసు గెలిచాక ఫీజడిగితే బెబ్బే అన్నాడట క్లయింట్. దర్శక ధీరుడు రాజమౌళి సంగతి అలాగే అయింది. అల్లూరి సీతారామరాజును కూడా రాముడిలా చిత్రించిన ఆయన అదే రామాంజనేయ యుద్ధంలో చిక్కుకుపోవలసి వచ్చింది. మహేష్‌బాబుతో రాబోయే చిత్రానికి 'వారణాసి' అని పేరు పెట్టి భారీ ప్రమోషన్ చేయాలని తలపెట్టారు. అయితే ఈవెంట్‌లో సాంకేతిక చిక్కులు వచ్చేసరికి హనుమంతుడు సహకరించడంలేదని విసుక్కున్నారు. రాజమౌళి తండ్రి, రచయిత అయిన విజయేంద్ర ప్రసాద్‌ను బిజెపి రాజ్యసభకు పంపింది. ఆయనతో పాటు భార్య రమ కూడా ఆంజనేయ భక్తులట. దేవుడిపై పెద్దగా నమ్మకం లేదనే రాజమౌళి%ొ%వారు చెప్పినట్టుగ హనుమంతులవారు తనకు సహాయం రాలేదని చమత్కరించారు.

దాంతో సంఘపరివార్ వీరభక్తులు ఆయనపై ట్రోలింగ్‌లు గుప్పించడమే గాక కేసు కూడా పెట్టించేశారు. అంతవరకూ ఏదో అనుకుంటే కేంద్రమంత్రి బండి సంజరు సహా రంగంలోకి దిగిపోయారు. రాజమౌళి దేవుడిని నమ్మేలా చేయాలని ఆ దేవునికే రెకమెండ్ చేస్తున్నాడీ సంజయుడు. ఇక బిజెపి లాంఛనంగా బహిష్కరించిన ఎంఎల్‌ఎ రాజాసింగ్ ఏకంగా బెదిరింపు వీడియో చేశారు. ప్యాన్ ఇండియా, గ్లోబల్ స్థాయి చేరిన 'బాహుబలి'ని హిందువులు బహిష్కరించమంటున్నారు! ఏతావాతా వివాదాలమారి రాంగోపాల్ వర్మ మాత్రమే రాజమౌళికి తోడయ్యారు తప్ప ఘనమైన సినీ దిగ్గజాలందరూ గప్‌చుప్ అనుకోండి. ఇక అసలాయన కూడా ఎలా బయట పడాలా అని చూస్తున్నట్టు కనిపిస్తుంది మరి. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవారు ఆఖరి దెబ్బతో అదరగొట్టారా? గతంలో ట్రిబ్యునళ్ల సభ్యుల పదవీ కాలం నాలుగేళ్లుగా నిర్ణయించి పొడగింపులు ప్రకటించడంపై సుప్రీంకోర్టు ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. దాంతో అలా చేసేందుకు వీలు కల్పించే చట్టమే తీసుకొచ్చారు. దీనిపై విచారణ మళ్లీ ఆయనే చేపట్టారు. ఎంతకూ నడవకపోతే విసుక్కున్నారు. కావాలని కేంద్రం నేను దిగిపోయాక దీన్ని తీసుకోవాలనుకుంటుందా అని ఆగ్రహించారు. ఎందుకంటే ఆయన ఈ వారం చివరలో పదవీ విరమణ చేస్తున్నారు. ఆయన కోపగించాక అటార్నీ జనరల్ వెంకట రమణి క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఎట్టకేలకు ఆయన బుధవారం తీర్పు వెలువరిస్తూ గత నిర్ణయాన్నే పునరుద్ఘాటించారు. మేము వద్దని తీర్పు చెప్పిన దాన్నే చట్టంగా మళ్లీ తీసుకువస్తారేమిటని ప్రశ్నించారు. మరో కేసులోనూ సుప్రీంకోర్టు ప్రభుత్వ సంస్థలను కాపాడేవిధంగా గత తీర్పును సవరించారు. ఎప్పుడో నిర్మించిన పిఎస్‌యు లు పర్యావరణహితం కాదంటూ ఇప్పుడు తొలగించడం, కూల్చడం సరికాదని తేల్చేశారు (దీనిపై తనతో విభేదించిన మరో న్యాయమూర్తిని తానే అడిగిమరీ అభిప్రాయం చెప్పించారు.). చివరి దెబ్బగా శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులపై సంతకానికి నిరవధిక జాప్యం రాజ్యాంగబద్ధం కాదని చెప్పేశారు.

# మతాన్ని మించిన మానవతా విలువలు




మనమంతా సమాజంలో ఒక చోట కలసీ మెలసీ సహజీవనం చేస్తున్నప్పుడు ఇరుగూ, పొరుగు హక్కులను కూడా గమనంలో ఉంచుకోవాలి. పొరుగు వారితో సత్సంబంధాలు శాంతియుత సహజీవనానికి సోపానాలు. ఇవి మనిషితనాన్ని చిత్రిక పట్టే నైతిక విలువలు. సామాజిక శాంతికి ఆధారస్తంభాలు. వేగంగా మారుతున్న ఈ కాలంలో మతపరమైన విభజనలు, అపార్థాలు, మనుషుల మధ్య పెరుగుతున్న దూరాలు మన సామూహిక జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి సమయంలో పొరుగువారి పట్ల సత్సంబంధాలు పరస్పర గౌరవానికి, ప్రేమకు, శాంతికి మార్గదీపికలు.

ఇరుగు పొరుగు వారితో సత్సంబంధాలు నేరపడం, వారి మేలుకోరడం, బంధువులు, బాటసారులు, పేద సాదలను ఆదుకోవడం, తల్లిదండ్రులను సేవించడం ఇహపర సాఫల్యానికి రాజమార్గం. పవిత్రఖురాన్ లో ఇలా ఉంది. 'దైవాన్నే ఆరాధించండి. ఆయన దైవత్వంలో ఎవరినీ సాటికల్పించకండి. తల్లిదండ్రుల పట్ల సత్ ప్రవర్తనతో మెలగండి. బంధువులు, అనాథలు, నిరుపేదలతో మంచిగా మసలుకోండి. ఇరుగు పొరుగు బంధువులకు, పరిచయం లేని పొరుగువారికి, మీ దైనందిన కార్యకలాపాలలో మీతో తారసపడే మిత్రులకు, బాటసారులకు, మీ అధీనంలో ఉన్న సేవకులకు మేలు చేయండి. దేవుడు అహంకారులను, ప్రగల్బాలు పలికే వారిని ఎన్నటికీ ప్రేమించడు.'(4 – 36) ఈ వాక్యం ద్వారా మనకు రెండు ప్రధాన విషయాలు తెలుస్తున్నాయిబీమొదటిది, పొరుగువారి మతం, కులం, వర్గం గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. మన పక్కన నివసిస్తున్న వ్యక్తి 'మానవుడు' అనే ఒకే ఒక్క కారణం చాలు, మనం వారితో మంచి ప్రవర్తన కలిగి ఉండడానికి.రెండవది, 'మన దైనందిన జీవితంలో మనకు తారసపడేవారు' అన్న భావన ద్వారా మన బాధ్యతల పరిధి విస్తృతమని స్పష్టమవుతుంది. మన ఇంటి పక్కన ఉన్నవాళ్లే కాకుండా, మన గల్లీ, మన వీధి, మన రోజువారీ ప్రయాణాల్లో ఎదురయ్యే మనుషులు – వీరందరూ ఒక విస్తృతమైన 'పొరుగు' భావనలో చేరతారు.' పొరుగువారితో మంచిగా వ్యవహరించాలని జిబ్రీల్ అలైహిస్సలాం తనతో తరచుగా చెబుతుండేవారని, దీంతో పొరుగు వారిని కూడా వారసత్వంలో భాగస్వాముల్ని చేస్తారేమోనని నేను భావించేవాణ్ణి' అని ముహమ్మద్ ప్రవక్త స. సెలవిచ్చారు. పొరుగువారు ఏ విశ్వాసం కలవారైనా, కులమతాలకతీతంగా వారితో మంచిగా ఉండాలని ఇస్లాం చెబుతుంది. ముహమ్మద్ ప్రవక్త (స) వారి హదీసుల్లో ఈ అంశం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది.

'ఎవరి మాటలవల్ల, ఎవరి చేతలవల్ల పొరుగువారు సురక్షితంగా ఉండరో వారు విశ్వాసులు కారు." మీరు కడుపునిండా తిని, మీ పొరుగు వారు పస్తులుంటే మీరు విశ్వాసులుకాదు, మీలో మానవత్వం లేదు' అన్నారు ప్రవక్తవారు.మరో హదీసులో ప్రవక్త వారు ఇలా చెప్పారు:' మీ వల్ల మీ పొరుగువారికి ఏచిన్న హాని కలిగినా, మీరు నిజమైన విశ్వాసులుకాలేరు."మీరు మీ కోసం దేన్ని ఇష్టపడతారో మీ పొరుగువారి కోసం కూడా దాన్నే ఇష్టపడనంతవరకు మీరు విశ్వాసులు కాలేరు.'ఈ మాటలో ఉన్న నైతికత ఎంత గొప్పదో ఆలోచించాలి. మన మాట, మన ప్రవర్తన, మన అలవాట్లు, మన వైఖరి ఇవన్నీ మన చుట్టుపక్కల ఉన్నవారికి అసౌకర్యం కలిగించకూడదు. ఇదే నిజమైన మానవత్వం.ఇస్లాంలో పొరుగువారు అంటే కేవలం పక్కింటి వాళ్ళు మాత్రమే కాదు. ఉల్లేఖనాల ప్రకారం 40 ఇళ్ల వరకూ పొరుగువారిగా పరిగణించబడతారు. కానీ నేటి నగర జీవనంలో ఈ పరిధి ఇంకా విస్తరించింది. మన అపార్ట్‌మెంట్‌లో పక్క ఫ్లాట్‌లో ఉండేవారు, మన గల్లీలో నడిచేవారు, ప్రతిరోజూ బస్ స్టాపుల్లో, మెట్రోలో చూసే ముఖాలు, ఆఫీసులో పక్కన కూర్చునే సహచరులు – వీరందరూ విస్తృతమైన అర్థంలో మన పొరుగువారే. ఈ క్రమంలో పొరుగువారి హక్కులు అనేవి మన రోజువారీ జీవితంలో నైతిక బాధ్యతగా మారాలి. ఇప్పటి అపార్ట్‌మెంట్ సంస్కృతిలో పక్కింటి వారి పేరు కూడా తెలియకుండా సంవత్సరాలు గడిచిపోతున్నాయి. మనిషి ఒంటరితనంలో మునిగిపోతున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఒకచిన్న పలకరింపు, ఒక చిరునవ్వు, 'బాగున్నారా?' అని అడగడం – ఇవి చిన్న విషయాలుగా కనిపించినా, మనసుల్ని కలపడంలో సమాజాన్ని దగ్గర చేయడంలో ఎంతో శక్తివంతంగా పనిచేస్తాయి.

ప్రత్యేకంగా వృద్ధులు, ఒంటరిగా నివసించే వారు, లేదా విభిన్న కుల మతాలవాళ్ళు, విభిన్న భాషలు మాట్లాడేవారు, వివిధ ప్రాంతాల నుండి జీవనోపాధికోసం వలస వచ్చిన వారు – వీరంతా మన పొరుగువారికిందనే లెక్క.మన పండుగలు, సంస్కృతులు, మన జీవిత విధానాలు ఎంత వైవిధ్యంగా ఉన్నప్పటికీ, పరస్పర గౌరవంలోనే మనందరి మనుగడ ఉంది. దీపావళి, రంజాన్, సంక్రాంతి, క్రిస్మస్ ఇవన్నీ మనుషుల్ని, మనసులను దగ్గర చేసే సందర్భాలు. ఇలాంటి పడుగల సందర్భాల్లో ఎంతో సంయమనం పాటించాలి. ఇతరులకు ఇబ్బంది కలిగే ఎలాంటి పనులూ చేయకూడదు. శబ్ద నియంత్రణ పాటించాలి. పార్కింగుల విషయంలో, పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఇవన్నీ కూడా పొరుగువారి హక్కులే అని గుర్తించాలి. దురదృష్టవశాత్తూ నేటి సమాజంలో హక్కుల ఉల్లంఘన ఘటనలు పెరుగుతున్నాయి. శబ్ద కాలుష్యం ఎక్కువైపోయింది, ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం వేయడం, పెంపుడు జంతువులను నిర్లక్ష్యంగా వదిలేయడం, కార్ పార్కింగ్ వివాదాలు – ఇలాంటి చిన్న చిన్న విషయాలు పెద్ద పెద్ద గొడవలకు దారితీస్తున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నాయి. ప్రవక్త వారు చెప్పిన ' ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు' అన్న నియమానికి కట్టుబడితే అసంఖ్యాక అనర్థాలను అరికట్టవచ్చు. అనేక పట్టణాల్లో ఒంటరిగా నివసించే వృద్ధులు, అనారోగ్యం లేదా ప్రమాదం కారణంగా బయటికి రాలేకపోయేవారు ఉంటారు. ఇలాంటి వారిని గమనించే వారు కూడా ఉండరు. వీరిని గుర్తించి చేతనయిన సహాయం చేయాలి. మరికొన్ని సందర్భాల్లో పక్కింటి వారు తక్షణం స్పందించడంతో అగ్ని ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడబడ్డాయి. అంటే – మన మంచితనం ఎవరి జీవితానికి రక్షణగా మారుతుందో, మన నిర్లక్ష్యం ఎవరి బాధకు కారణమవుతుందో మనకు తెలియదు. కనుక పొరుగువారి హక్కుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అప్రమత్తంగా ఉండాలి. పొరుగు వారి హక్కులు బాధ్యతగా స్వీకరించాలి. పరస్పరం పలకరించుకోవాలి. చిన్న చిన్న సహాయాలు చేసుకోవాలి. ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలు పంచుకోవాలి. పొరుగువారి హక్కులు అనేవి మతపరమైన విధులు మాత్రమే కాదు – ఇవి సమాజ నిర్మాణానికి పునాదులు, శాంతికి, సామరస్యానికి సోపానాలు. దేశానికి బలం. మన పక్కింటివారు ప్రశాంతంగా ఉంటేనే మన ఇల్లు సురక్షితంగా ఉంటుంది. మన చుట్టూ ప్రేమ పరిమళాలు పూస్తేనే మన సమాజం శాంతితో కళకళలాడుతుంది.




యండి. ఉబైద్ ఖాన్


# నిశ్శబ్దంగా రాలిపోతున్నారు

మన భారతదేశానికి ఊహించని ప్రమాద ఘంటికలు ముున్ముందు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఏ దేశానికైనా ప్రధాన ఆర్థిక వనరు మానవ వనరు. అందులోనూ యువతే దేశానికి ప్రధాన ఆర్థిక వనరు. దేశంలో యువత ఎక్కువగా ఉంటే ఆ దేశం అంతవేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ కారణం చేతనే తన దేశంలో యువత సంఖ్యను గణనీయంగా పెంచేందుకు చైనా అధిక సంతానం దేశంగా అక్కడి ప్రజలను ప్రోత్సహిస్తోంది. ఇలా ప్రతి దేశం యువత సంఖ్య పెంచేందుకు నానాపాట్లు పడుతున్నాయి. కానీ అందుకు భిన్నంగా మన దేశంలోని వాతావరణం కనిపిస్తోంది. దేశానికి నేడు యువత సంఖ్య బలంగా ఉంది. ఇది సంతోషించదగ్గ పరిణామమైతే ఈ వనరు ఆ కారణంగా చేజారుతోందన్న ఆందోళనకరమైన పరిస్థితి మరోవైపు కనిపిస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. భారత యువతలో ఆత్మహత్యలు పెరుగుదల. భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతున్న ఈ తరుణంలో, ఆ విజయాల వెను దాగిఉన్న ఒక చీకటి సత్యాన్ని మనం తప్పక గుర్తించాలి. అదే భారత యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల సంఖ్య. సాంకేతిక ప్రగతి, ఆర్థికాభివృద్ధి గురించి మనం ప్రతిరోజూ మాట్లాడుతున్నా మన యువతరం ఎదుర్కొంటున్న భావోద్వేగ పోరాటాల గురించి మాట్లాడటానికి మాత్రం చాలా అరుదుగా సిద్ధమవుతున్నాం. ఈ నిశ్శబ్దం ఇప్పుడు ప్రాణాలను బలిగొంటోంది. భారత ప్రజా ఆరోగ్య ఫౌండేషన్ (పిహెచ్‌ఎఫ్‌ఐ) తాజా నివేదిక అందించిన గణాంకాలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. 15 39 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న భారతీయుల్లో ఆత్మహత్యలు ఇప్పుడు ప్రధాన సమస్యగా మారుతోంది. ఇది కేవలం ఒక గణాంకం కాదు. ఇది మన సామాజిక వ్యవస్థలోని లోపాలను, కౌన్సిలింగ్ సేవల్లోని అంతరాలను, మానసిక ఆరోగ్యానికి మనం ఇస్తున్న ప్రాధాన్యత లేమిని ఎత్తిచూపుతోంది. మన యువతరం అనేక వైపులనుండి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలు, కొద్దిపాటి ఉద్యోగాలకోసం తీవ్రమైన పోటీ. ఇవన్నీ యువతపై అపారమైన మానసిక భారాన్ని మోపుతున్నాయి. వైఫల్యంపై ఉన్న సామాజిక తీర్పు, భయం వారిని మరింత కృంగదీస్తోంది. తమ పిల్లలు డాక్టర్లు లేదా ఇంజినీర్లు కావాలన్న తల్లిదండ్రుల అంచనాలు, వాటిని చేరుకోలేకపోతున్నామన్న భావన యువతలో ఆందోళనను పెంచుతోంది. సోషల్ మీడియాలో ఇతరుల 'పరిపూర్ణమైన' జీవితాలు, విజయాలు చూసి, తమ జీవితాలు అంత గొప్పగా లేవని భావించడం, నిరంతరం ఇతరులతో పోల్చుకోవడం వంటివి యువతలో తీవ్ర నిరాశ, ఒంటరితనాన్ని పెంచిపోషిస్తున్నాయి. దురదృష్టవశాత్తు సమాజంలో మానసిక సమస్యలు అంటే 'బలహీనత' అనే అపోహ ఉంది. 'మనసు బాగోలేదని' చెబితే సమాజం చిన్నచూపు చూస్తుందనే భయంతో చాలామంది యువకులు సహాయం అడగడానికి సంకోచిస్తున్నారు. ఈ ఆలస్యమే ప్రాణాలను తీస్తోంది. కేవలం అవగాహన ప్రచారాలు సరిపోవు. మనకు ఇప్పుడు అత్యవసరం వ్యవస్థాత్మక మార్పులు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అకడమిక్ విజయాలకే కాకుండా, భావోద్వేగ ఎదుగుదలకు, ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలను నేర్పడానికి ప్రత్యేకమైన తరగతులు, సెమినార్లు నిర్వహించాలి. ప్రతి విద్యా సంస్థలో అనుభవజ్ఞులైన, సులభంగా అందుబాటులో ఉండే కౌన్సిలర్‌లు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి వుంది. ఉద్యోగ స్థలాల్లో మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన పని వాతావరణాన్ని సృష్టించాలి. ఉద్యోగులకు గోప్యతతో కూడిన కౌన్సిలింగ్ సేవలు అందించాలి. ఉద్యోగులు విరామం తీసుకోవడానికి, వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడానికి ప్రోత్సహించాలి. కౌన్సిలింగ్, థెరపీ వంటి సేవలు శారీరక చికిత్సల మాదిరిగానే సాధారణంగా, ఆర్థికంగా అందుబాటులో ఉండాలి. గ్రామీణ ప్రాంతాలకు కూడా మానసిక ఆరోగ్య నిపుణుల సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. వారి భారాన్ని పంచుకోవాలి, వారికి అవసరమైన మద్దతును అందించాలి. మానసిక ఆరోగ్యం ఐచ్ఛికం కాదు, అత్యవసరం. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి మనం అందరం ఒక్కటిగా నిలవాలి. ప్రతి విద్యా సంస్థలో అనుభవజ్ఞులైన, సులభంగా అందుబాటులో ఉండే కౌన్సిలర్‌లు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి వుంది. ఉద్యోగ స్థలాల్లో మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన పని వాతావరణాన్ని సృష్టించాలి. ఉద్యోగులకు గోప్యతతో కూడిన కౌన్సిలింగ్ సేవలు అందించాలి. ఉద్యోగులు విరామం తీసుకోవడానికి, వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడానికి ప్రోత్సహించాలి.

# దేశాభివృద్ధికి ప్రసారాల చేయూత



ప్రసార భారతి అనేది భారతదేశ అతిపెద్ద ప్రసార సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో ఉంది. ఇది పార్లమెంటు ద్వారా ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి సంస్థ. దూరదర్శన్, టెలివిజన్ నెట్వర్క్, ఆల్ ఇండియా రేడియోలను కలిగి ఉంటుంది. బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది. 1927 జూలై 23 న బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927. ఆగస్టు 26 న ప్రారంభ మైనాయి. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తి లోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశ వాణి ప్రపంచం లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ అధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార యంత్రాంగం ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. ప్రసార భారతి చట్టంను పార్ల మెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత 1990 సెప్టెంబర్ 12 న భారత రాష్ట్రపతి అంగీకారం పొందింది. ఇది చివరకు నవంబర్ 1997 లో అమలు చేయబడింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలో 1997 నవంబరు 23న స్థాపించ బడింది. ప్రసార భారతి చట్టం, 1990లో పేర్కొన బడిన ప్రసార భారతి కార్పొరేషన్ సంబంధిత ప్రధాన లక్ష్యాలు... దేశ ఐక్యతను, సమగ్రతను, రాజ్యాంగం ప్రసాదించిన విలువలను నిలబెట్టడం. జాతీయ లేదా అంతర్జాతీయ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అన్ని విషయాలపై స్వేచ్ఛగా, నిజాయితీగా మరియు నిష్పక్ష పాతంగా తెలియ జేయడానికి పౌరుడి హక్కును పరిరక్షించడం మరియు దాని స్వంత అభిప్రా యాన్ని లేదా భావజాలాన్ని సమర్థించకుండా విరుద్ధమైన అభిప్రాయాలతో సహా సరసమైన మరియు సమతుల్య సమా చారాన్ని అందించడం. జాతీయ సమైక్యతను ప్రోత్సహించడానికి, అక్షరాస్యత, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో విద్య మరియు వ్యాప్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం. మహిళల సమస్యలపై అవగాహన కల్పించడం మరియు సమాజంలోని పిల్లలు, వృద్ధులు మరియు ఇతర బలహీన వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం. విభిన్న సంస్కృతులు, క్రీడలు మరియు ఆటలు మరియు యువత వ్యవహారాలకు తగిన కవరేజీని అందించడం. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం, శ్రామిక వర్గాలు, మైనారిటీలు మరియు గిరిజన వర్గాల హక్కులను పరిరక్షించడం. పరిశోధనను ప్రోత్సహించడానికి మరియు ప్రసార సాంకేతికతలో బ్రాడ్కాస్టింగ్ ఫ్యాకల్టీలను అభివృద్ధిని విస్తరించడం లక్ష్యాలుగా ప్రసార భారతి స్థాపన జరిగింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి చట్టం ద్వారా, అన్ని ఆస్తులు, అప్పులు, బాధ్యతలు, చెల్లించాల్సిన డబ్బు చెల్లింపులు, అలాగే ఆకాశవాణి, దూరదర్శన్ లు అన్ని చట్టపరమైన చర్యలు ప్రసార భారతికి భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ అనువర్తింప జేసింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేసరికి 6 ఆకాశవాణి కేంద్రాలు (కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి) మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 215 ఆకాశవాణి కేంద్రాలు 337 ప్రసార కేంద్రాలతో 99.13 శాతం ప్రజలకు ప్రస్తుతం సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి. దూరదర్శన్ ఇండియా, దూరదర్శన్ అంతర్జాతీయ ఛానెల్ డిడి ఇండియా 37 దేశాలలో అందుబాటులో ఉంది. ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ లోని హాట్స్టార్, ఐటివి ప్లాట్ఫారమ్లలో కూడా అందు బాటులో ఉంది. న్యూస్ ఆన్‌ఎయిర్ యాప్, యాప్2 మిలియన్ కంటే ఎక్కువ డౌన్లోడ్లను కలిగి ఉంది. ఇది 270 కంటే ఎక్కువ రేడియో, టీవీ ప్రత్యక్ష ప్రసారాలను అందిస్తుంది. డిడి ఫ్రీ డిష్ దేశంలోనే అతిపెద్ద డిటిహెచ్ ఆపరేటర్ 40 మిలి యన్లకు పైగా గృహాలకు చేరువైంది. ప్లాట్ఫారమ్లో 50ప్లస్ అంకితమైన విద్యా ఛానెల్లతో సహా 116 టివి ఛానెళ్లు ఉన్నాయి. 2020– 21లో రూ.700 కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించింది. ప్రసార భారతి న్యూస్ సర్వీసెస్ టెలిగ్రామ్ ఛానెల్, ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ప్రసార భారతి డిజిటల్ న్యూస్ వింగ్గా స్థిరపడింది. దీని ట్విట్టర్ హ్యాండిల్కు వంద కెప్లస్ అనుచరులు న్నాయి. టెలిగ్రామ్ ఛానెల్కు 15కె ప్లస్ వినియోగ దారులున్నారు. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశవ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92 శాతం మొత్తం జనాభాలో 99.19శాతానికి చేరుకుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగుతున్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఫార్మా 'లిటీస్ దందా?

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 2900 మెడికల్ షాపులు
- ప్రతి షాపు 100 చదరపు అడుగులు ఉండాలి
- వేదిస్తున్న అధికారుల కొరత
- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందులు ఇస్తున్నారా?
- అన్ని మెడికల్ షాపులకు లైసెన్సర్టిఫికెట్స్ ఉన్నాయా?
- తూతూ మంత్రంగా తనిఖీలు ఉన్నాయా?



సూర్యాపేట నవంబర్ 16(వుదయం జిల్లా ప్రతినిధి ): రాష్ట్రంలోనే కాదు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా ఔషధ నియంత్రణ అధికారుల దందా జోరుగా కొనసాగుతుంది అని ఆరోపణలు ఉన్నాయి. మందుల దుకాణాల్లో ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారు అని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఔషధ దుకాణాలకు వెళ్లారంటే చాలు లోపాలను సరి చేయాల్సింది పోయి వాటిని అడ్డం పెట్టుకొని అడ్డంగా తినేస్తున్నరన్న విమర్శలు ఉన్నాయి. ఇదే అదునుగా కొన్ని ఔషధ దుకాణదారులు కూడా నాసిరకం మందులు అనుమతి లేని విక్రయాలు ప్రెస్క్రిప్షన్ లేకుండానే మందుల అమ్మకాలు చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని ప్రమాదం లోకి నెట్టేస్తున్నారు.

★ నియంత్రణ గాలికి

దేశంలోనే ఫార్మా రంగానికి తెలంగాణ కేంద్ర బిందువుగా ఉంది. పలు దేశాలకు ఇక్కడి నుంచి మందుల ఎగుమతి అవుతున్నాయి. ముడి సరుకు ఉత్పత్తి చేసే ఔషధ సంస్థలు సైతం రాష్ట్రంలోని చాలా ఉన్నాయి. అటు ఉత్పత్తి ఇటు విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలను డ్రగ్ ఇన్స్పెక్టర్లే చూడాలి. కానీ డ్రగ్ ఇన్స్పెక్టర్లు లంచాలు తీసుకుని చూసి చూడనట్లు వ్యావరిస్తుండడంతో ఔషధ నియంత్రణ గాల్లో దీపం చందంగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. దేశంలో 3.6% శాతం, తెలంగాణలో 2.90% ఔషధాలు నాసిరికమని జాతీయ ఔషధ సర్వే తేల్చింది. ఔషధాలకు నాణ్యత ప్రమాణాలు కొరవడినట్లు వెల్లడించింది.

★ వేధిస్తున్న అధికారుల కొరత...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ముగ్గురు అధికారులు ఉండగా అందులో ఒకరు సుపీరియర్ అధికారి సూర్యాపేట జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా వ్యవహరిస్తుండడం, యాదాద్రి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ మిర్యాలగూడ డివిజన్ కు ఇన్చార్జిగా వివరిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 2900 మెడికల్ షాపు లు ఉండగా వీటి మొత్తానికి నియంత్రణ అధికారులు ముగ్గురు మాత్రమే ఉండడం గమనహర్హం. నిబంధనల ప్రకారం ప్రతి 250 మెడికల్ షాపులకు ఒక డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉండాలి. కానీ అధికారుల కొరతతో తనిఖీలు చేయడం కష్టతరం అవుతుంది. డ్రగ్ ఇన్స్పెక్టర్ల చేతుల్లో ఎక్కువ మందుల దుకాణాలు ఉండటంతో వారు ఇష్టం రాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

★ కానరాని నిబంధనల అమలు...

వాస్తవానికి మెడికల్ షాపుల్లో ఉన్న మందులు నాణ్యత ప్రమాణాలపై అధికారులు తనిఖీలు చేయాలి. ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన లేబరేటరీ లో వాటిని పరీక్షించాలి. ఫార్మసిస్టులకు మందులను నిల్వ చేయడంపై శిక్షణ ఇవ్వాలి. అలాగే ఫార్మసిస్టు సమక్షమును మందులను విక్రయించాలి. కానీ మందుల దుకాణంలో ఫార్మసిస్టులు లేరని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. అలాగే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్ హెచ్ వన్ అండ్ జి ఎక్స్ అమ్మడానికి వీలు లేదు. ఆమేరకు రికార్డులు కూడా నిర్వహించాలి. బిల్లుల నిర్వహణ ఉండాలి. గడువు ముగిసిన మందులను షాపుల్లో ఉంచరాదు. ఔషధ కంపెనీల ప్రతినిధులు ఇచ్చే శాంపిల్ మందులు, ప్రభుత్వ ఆసుపత్రిలో సరఫరా చేసే ఔషధాలను అమ్మకూడదు. కానీ డ్రగ్ ఇన్స్పెక్టర్ల దందా, వారి కొరత కారణంగా చాలా ఔషధ దుఖానాలలోఆ నిబంధనలు అమలు కావడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

# సీఎం టూర్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి



మక్తల్ ,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): వచ్చే నెల ( డిసెంబర్) 1 వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏ .రేవంత్ రెడ్డి మక్తల్ కు విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం మక్తల్ లో సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఎం డిసెంబర్ 1వ తేదీన మక్తల్ మండలం గొల్లపల్లి శివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన,భూమిపూజ చేసే దాదాపు 20 ఎకరాలలోని స్థలాన్ని మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. కాట్రేపల్లి వద్ద మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులకు భూమిపూజ, మక్తల్ నుంచి నారాయణ పేట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సీఎం భూమిపూజ చేయనున్నారు. ఆయా పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. అనంతరం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి సీఎం మక్తల్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. గొల్లపల్లి వద్ద సీఎం హెలిప్యాడ్ ఏర్పాట్లను చూసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ ఏర్పాట్లు, అక్కడి నుంచి సీఎం బై రోడ్ నుంచి వస్తారని, రహదారి పొడవునా భద్రత, రహదారుల వెంబడి చెట్ల పొదలు తొలగించాలని చెప్పారు. కాట్రేపల్లి వద్ద మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పై లాన్ ఏర్పాటు, ఆ తర్వాత మక్తల్ – నారాయణపేట బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. భూమిపూజ అనంతరం ముఖ్యమంత్రి మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారని, ఆలయం వద్ద ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. చివరగా గొల్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ కు సీఎం హాజరు అవుతారని, బహిరంగ సభకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే ప్రజా ప్రతినిధులు, ప్రజల వాహనాలను నిలిపేందుకు అవసరమైన స్థలాన్ని, వీఐపీల వాహనాల పార్కింగ్, మైక్ సెట్, ఎల్ ఈ డీ తెరల ఏర్పాటు, బహిరంగ సభకు అవసరమైన మిగతా ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి మినిట్ టూ మినిట్ పర్యటన షెడ్యూల్ ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

సీఎం పర్యటనలో ఎక్కడా ప్రోటోకాల్ తప్పవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిఆర్డిఏ మొగులప్ప, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకట రమణయ్య, పంచాయత్ రాజ్ ఈ ఈ హిర్యా నాయక్, విద్యుత్తు శాఖ ఎస్.ఈ. వెంకటరమణ, డీ. వై.ఎస్.ఓ వెంకటేష్, డీపీఆర్ ఓ రషీద్,మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం దేశ అభివృద్ధికి బాలికలు కీలకం

**--డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు కే లక్ష్మీపతి గౌడ్**



నారాయణపేట టౌన్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) : సమాజం దేశ అభివృద్ధికి బాలికలు వారి చదువు కీలకమని డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు కే లక్ష్మీపతి గౌడ్ అన్నారు.జాతీయ న్యాయ సేవ ప్రధాన న్యాయమూర్తి అధికారి ఆదేశాలకు లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో నారాయణ పేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గ్రౌండ్) లో ఆడపిల్లలను రక్షించండి బాల్య వివాహాలు, బాల లేబర్ పై న్యాయ విజ్ఞాన సదస్సు ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె . లక్ష్మీపతి గౌడ్ శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతపై దృష్టి పెట్టాలని సమాజం, దేశం అభివృద్ధికి బాలికలు కీలకమని, వారిని గౌరవించడం, రక్షించడం మనందరి బాధ్యత అన్నారు.బాలికలకు విద్యనందించడం, వారిని పాఠశాలలకు పంపించడం ద్వారా సమాన అవకాశాలు పొందుతారు అని బాలికల విద్యను మెరుగుపర్చాలి, పోషకాహార లోపాన్ని నివారించి, శిశు మరణాలను తగ్గించాలన్నారు. ఆడపిల్లల హక్కులు, సాధికారత గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని, పిల్లలు ఎటువంటి రుసుములు చెల్లించకుండా విద్యను పొందే హక్కు,విద్యను బాలల ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ విద్యా హక్కు చట్టం ఉంది అని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టాల తరహాలో 6-14 ఏళ్ల మధ్య వయసు బాలబాలికలందరికి ఇది అమలౌతుంది. బాల కార్మికుల వల్ల పిల్లల బాల్యం నాశనమై, మానసిక, శారీరక ఎదుగుదల ఆగిపోతుంది, బాల్య వివాహాలు వల్ల పిల్లలు చదువుకోలేక, పేదరికంలోకి నెట్టబడి, హింస, దోపిడీలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో అవగాహన పెంచడం, బాలల హక్కులను కాపాడటం చాలా అవసరం అన్నారు. బాలల అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరమని, ఇది పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుంది. పేదరికం, నిరుద్యోగం, కుటుంబ సమస్యలు వంటి కారణాల వల్ల ఈ నేరాలు పెరుగుతున్నాయి.అక్రమ రవాణాకు గురైన పిల్లలు శారీరకంగా, మానసికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటారని తెలిపారు. పిల్లలకు చట్టపరమైన సేవలను అందించడం, చట్టపరమైన సహాయాన్ని అందుబాటులోకి తీసుకురావలి తీసుకురావాలన్నారు.

బాలికల వయస్సుకు తగినట్లుగా ఉండేలా చూసుకోవాలన్నారు.పిల్లలకి స్నేహపూర్వక న్యాయ వ్యవస్థను అందించాలి అని తెలిపారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతయ్య చైల్డ్ వెల్ఫేర్ అధికారి తిరుపతయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ నయుం, డిస్ట్రిక్ట్ మిషన్ కోర్డినేటర్ డి నర్సింలు పార లీగల్ వాలంటీర్ పాల్గొన్నారు.




## పంచాయతీ ఎనిక్షల్లో రిజర్వేషన్లపై కమిషన్ నివేదికను ఆమోదించిన కేబినెట్

హైదరాబాద్ , 16(వుదయం జిల్లా ప్రతినిధి ): పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు ఖరారు చేస్తూ శనివారం జీవో ఇవ్వనున్నపంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సుచేస్తూ నిన్నరాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసిన డెడికేటెడ్ కమిషన్ డెడికేటెడ్ కమిషన్ సిఫారుల్లకు సర్కులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలుజీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్ల ఖరారురేపు, ఎల్లుండి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనున్నజిల్లాల యంత్రాంగం.



## క్రైస్తవ నాయకుల సభను విజయవంతం చేయండి

మంథని, నవంబర్ 22: ఈనెల 24న మంథనిలో నిర్వహించనున్నక్రైస్తవ నాయకుల సదస్సును విజయవంతం చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి పల్లె శాంతిరాజు, నిర్వాహకులు అంకరి కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. మంథని పట్టణంలోని శ్రీపాదకాలనీ సీయోను చర్చిలో ఈ నెల 24న సోమవారం జరిగే అల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకుల సదస్సునిర్వహిస్తున్నామని, ఈ సభకు ఏఐసీఎఫ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గద్దెపాటి విజయరాజ్ ముఖ్యఅతిథిగా వస్తున్ననేపధ్యంలో.. మంథని నియోజక వర్గ క్రైస్తవ నాయకులు, మేధావులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో 9వ తరగతి విద్యార్థి ఎంపిక...




అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 22 ( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి పి విజయ్ కుమార్ శనివారం అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో ఎంపికయ్యాడు. ఈనెల 26వ తారీకు కరీంనగర్ జరగబోయే అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొంటారని పిఈటి కృష్ణారావు, హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. పి విజయకుమార్ అండర్ 14 వాలీబాల్ క్రీడలో అర్హత సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు

## పుట్టపర్తికి బయలుదేరిన రాష్ట్రపతి

హైదరాబాద్: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బేగంపేట్ విమానాశ్రయం నుంచి పుట్టపర్తికి బయల్దేరారు. ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి వీడ్కోలు పలికారు. పుట్టపర్తిలో రాష్ట్రపతికి ఏపీ సీఎం చంద్రబాబు స్వాగతం పలకనున్నారు. రాష్ట్రపతితో పాటు శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొననున్నారు.

# బిసి విద్యార్థి జేఏసి చైర్మన్ గా "బొల్లెపల్లి స్వామి గౌడ్"



తుంగతుర్తి(శాలిగౌరారం), నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): శనివారం రోజు కాచిగూడ లో ఏర్పాటు చేసిన బిసి జేఏసి విస్తృత స్థాయి సమావేశంలో నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలానికి చెందిన బొల్లెపల్లి స్వామి గౌడ్ బీసి విద్యార్థి జేఏసి చైర్మన్ గా బీసి జేఏసి రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వామి గౌడ్ అనేక పోలీస్ కేసులు ఎదుర్కొన్నాడని,విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు పోరాడని అన్నారు. పోలీస్ రిక్రూమెంట్ఎస్సై పరీక్షలో 8 మార్కులు, కానిస్టేబుల్ పరీక్షలో 22 మార్కులు కలుపాలని పోరాటం చేశాడని,మెడికల్ డీమ్డ్ యూనివర్సిటీలు రాష్టంలో రాకుండ అడ్డుకొని బిసి,ఎస్సి, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు మెడికల్ సీట్లలో రిజర్వేషన్లు కోల్పోకుండా పోరాటం చేశారని తెలిపారు."ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ"....బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ల కొరకు నా చివరి రక్తం బొట్టు ఉన్నంత వరకు బీసి జాతి కోసం పోరాటం చేస్తానని బీసి విద్యార్థి జేఏసి చైర్మన్ స్వామి గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి కౌశిక్, శ్రవణ్, అరవింద్, లక్ష్మణ్, సుభాష్, విగ్నేష్, గణేష్,సైదులు, శివ యాదవ్, లింగస్వామి, శ్రీకాంత్, రమేష్, లింగాల మహేష్, వెంకట్, రఘు, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కరణ

**--డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్**
**--ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు**




నారాయణపేట ,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) : రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించాలని శనివారం జరిగిన కోఆర్డినేషన్ సమావేశం లో డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉపయోగించుకుని తమ కేసుల పరిష్కారానికి మార్గం చూసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులకు పోలీస్ అధికారులకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని అన్నారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు.

ఈ లోక్ అదాలత్ లో యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు పరిష్కారం మార్గం చూపించనున్నట్లు ఆయన తెలిపారు. ఎగ్జిక్యూషన్ పిటిషన్, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ కేసులగురించి ఆరా తీశారు. ఎన్ బి డబ్ల్యూ కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ డిఎల్ఎస్ఏ వింధ్య నాయక్, ఎస్ పి డి ఓ లింగయ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం

**=ఎమ్మెల్యే మందుల సామేల్**




తుంగతుర్తి(శాలిగౌరారం), నవంబర్ 22,(వుదయం ప్రతినిధి): స్వయం సహాక సంఘాల ద్వారానే మహిళల ఆర్థిక ప్రగతి జరుగుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు."తెలంగాణ ఉన్నతి-మహిళల ప్రగతి"రాష్ట్ర ప్రభుత్వం చొరవతోనే సాధ్యపడుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి పేరుతో సమభావన సంఘ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి , తహసీల్దార్ వరప్రసాద్, ఏపిఎం శంకరయ్య, సీసీ మట్టయ్య, చంద్రయ్య, యశోద, మండల సమాఖ్య సభ్యులు, వివిధ గ్రామాల సంఘ బంధం అధ్యక్షులు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులతోనే అభివృద్ధి.



ఖమ్మం రఘునాధపాలెం, రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాధపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారే మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బుల్కాపూర్ నాలాను కాపాడాలని

# బిఆర్ఎస్ ఆందోళన

● కబ్జాల నుంచి వరదనాలను కాపాడాలని డిమాండ్



బుల్కాపూర్ నాలను కాపాడాలంటూ మణికొండలో ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

హైదరాబాద్/రాజేంద్రనగర్ ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): వరద నీటిని సులువుగా మూసీ నదిలోకి మోసుకెళ్ళే చారిత్రక బుల్కాపూర్ నాలను కాపాడాలంటూ మణికొండలో ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం. బుల్కాపూర్ నాలాను కాపాడాలని బిఆర్ఎస్ కబ్జాల నుంచి వరదనాలను కాపాడాలని డిమాండ్ రాజేంద్రనగర్ నవంబర్ 22 వరద నీటిని సులువుగా మూసీ నదిలోకి మోసుకెళ్ళే చారిత్రక బుల్కాపూర్నాలను కాపాడాలని మణికొండ బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. శనివారం బుల్కాపూర్ నాలా వద్ద "కాపాడుకుందాం కాపాడుకుందాం బుల్కాపూర్ నాలను కాపాడుకుందాం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాలళ మాట్లాడుతూ... దశాబ్దాల కాలంగా ఉన్న నాలాలను మణికొండలో కబ్జాలు చేయడం వలన వరద నీరు వర్షాకాలంలో ఇళ్లలోకి చేరి ప్రజలను ముంచేత్తుతుందన్నారు. శంకర్ పల్లి, జన్వాడ, గోపాలపురం, మణికొండల మీదుగా 22. కిలోమీటర్ల దూరం ప్రవహించి మూసిలో కలిసే బుల్కాపూర్ నాలను మణికొండ వద్ద పెద్ద ఎత్తున కబ్జాలు చేసి హై రేంజ్ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ చారిత్రక బుల్కాపూర్ నాలపైన కబ్జాదారులు ఎక్కడికక్కడ భారీ నిర్మాణాలు చేపడుతుంటే... కాపాడాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమని పేర్కొన్నారు. మణికొండలోని పందెన్ వాగు, బుల్కాపూర్ నాలలను కబ్జాలు చేయడం వలన పంచవటి కాలనీ, మణికొండ పాత గ్రామము, అల్కాపూర్, నెక్నాపూర్, పుప్పాలగూడ, సెక్రటేరియట్ కాలనీలలో ప్రతీ వర్షాకాలము ప్రజలు వరదనీటి ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే ఈ బుల్కాపూర్ నాలాలను కబ్జాల చెరనుంచి విడిపించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని తెలిపారు లేదంటే రెవెన్యూ, ఇరిగేషన్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సీతారాం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ధనరాజ్ నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, లక్ష్మణరావు, కిరణ్, భానుచందర్, ఆరిఫ్, సుమనాలిని, శ్రీధర్, రేఖ, బిందు తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న కాంటెస్ట్ కార్పొరేటర్ రాజు

♦ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణి



హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న కాంటెస్ట్ కార్పొరేటర్ రాజు.

హైదరాబాద్/రాజేంద్రనగర్ ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాంటెస్టెడ్ కార్పొరేటర్ చేకూరి రాజు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. గూంజ్ సంస్థ సహకారంతో 200. మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీ, వాటర్ బాటిల్స్, టాయ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డవాళ్ళు దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థుల చదువులకు చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. చాలామంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆశ ఉన్న పేదరికం కారణంగా చదువులను మధ్యలోనే మానేస్తున్నారని తెలిపారు. ఇలాంటి విద్యార్థులకు మనం చేసే చిన్న సహాయము ఎంతో ఉపయుక్తంగా మారుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యాబోధనను పేద విద్యార్థులకు అందజేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాజు ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకగణం, గూంజ్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# తపాలా, రైల్వే భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

: మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్, నవంబర్ 22,(వుదయం ప్రతినిధి),జిల్లాలో తపాలా, రైల్వే శాఖలకు సంబంధించి ఉన్న భూసమస్యలను క్షేత్రస్థాయి పరిశీలన జరిపి త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి తహాసీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఎల్బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత్, ఐఎఎస్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గల తపాల, రైల్వే శాఖలకు సంబంధించిన భూ సమస్యలను, అదేవిధంగా నిర్మాణాలకు సంబంధించి భూ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారితో సమన్వయం చేసుకుంటు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తహాసీల్దార్లను అదేశించారు. తపాల శాఖ ఉన్నతాధికారులు, రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొని భూ సమస్యలకు సంబంధించిన వివరాలను కలెక్టరుకు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భూభారతి, సాదాబైనామ, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు తహాసీల్దార్ల ఆన్ లైన్ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి పిటిషన్లు వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు శాఖకు సబ్ స్టేషన్ నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి వారితో సహకరించాలని కలెక్టరు ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని, సమస్యాత్మకమైన కేసులను తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి కలెక్టర్లు మోక్షిత, బరిరా ఫరీద్, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతియే మా ప్రభుత్వం యొక్క ముఖ్య లక్షణం

తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి గా గజ్వేల్ లో 54000 వేల చీరల పంపిణీ

ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి.




సిద్దిపేట, 22 నవంబర్ (వుదయం ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం ఐఓసి లో మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి. జ్యోతి ప్రచోదన చేసి తెలంగాణ గేయాలపన తరవాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం విశిష్టత మహిళ శక్తి ద్వారా మహిళలు చేస్తున్న కార్యక్రమాలు గూర్చి వివరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో 54000 చీరలు పంపిణీ చేయనున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా అభ్యున్నతికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడానికి మహిళా శక్తి పెంచడానికి వారే స్వంతంగా ఆదాయం సంపాదించడం కోసం కుటుంబానికి పోషించడం కోసం అనేక పథకాలు చేపట్టారు అని అన్నారు.స్కూల్ యూనిఫాం, 28 కోట్ల వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో 600 కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజీ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు.ఉచిత బస్సు కోసం 8 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ పథకాన్ని చాలా మంది మహిళలు ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

రేషన్ సన్నబియ్యం పంపిణీ 12వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు గుర్తి చేసుకుంటూ వారి పేరు మీదుగా ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ అని నామకరణం చేశాం అన్నారు.కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు మహిళకు మేలు చేయడానికే ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు ఇప్పటివరకు 11వేల ఇందిరమ్మ ఇళు శాంక్షన్ పత్రాలు అందజేశం అందులో 9వేల ఇల్లు నిర్మాణంలో బేస్ మెంట్ పేమెంట్ 1లక్ష రూపాయలు అకౌంట్ లో పడ్డాయని. మిగతా పేమెంట్ సైతం నిర్మాణం కాగానే వస్తాయి. మిగిలిన లబ్ధిదారులకు ఇంకో విడతలో తప్పకుండా ఇళ్లు మంజూరు చేస్తామని బరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎం ఎల్ సి యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, నియోజక వర్గంలో పలు మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా అడ్వకేట్ గా తెలంగాణ బార్ కౌన్సిల్లో ఎన్రోల్మెంట్ చేసుకున్న ఎండి కాజా బాబా




హైదరాబాద్, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): కష్టపడి చదివి లా డిగ్రీ పాసై ఒక గొప్ప ఆశయంతో ముందుకు వస్తున్న యువ న్యాయవాది ఎం.డి కాజా బాబా తెలంగాణ బార్ కౌన్సిల్లో ఎన్రోల్మెంట్ చేసుకొని తెలంగాణ మరియు దేశ ప్రజలకు న్యాయ సేవలు అందించాలని సదుద్దేశంతో మంచి ఆలోచనతో అనగారిన వర్గాల కోసం, న్యాయం కోసం ఎదురుచూసే ప్రజల కోసం, న్యాయం చేయాలని తాను ఈ న్యాయవృత్తిని కష్టపడి చదివి లా డిగ్రీ సంపాదించారు. వీరికి తెలంగాణ రాష్ట్ర పత్రిక విలేకరుల తరఫున మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేసిన తోటి మిత్రులు మరియు న్యాయం కోసం ఎదురుచూసే బడుగు బలహీన వర్గాల ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపి వారిని అభినందించడం జరిగింది. రానున్న రోజుల్లో మారుమూల ప్రాంతంలో నివసించే వారికి కూడా న్యాయం అందిస్తానని వారు మాట ఇచ్చారు. ఇలా గొప్ప ఆంక్షలుతో తాను ముందుకు వస్తున్నానని వివరించారు.

## కొత్తపల్లిలో 45 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు..



పెద్దపల్లి జిల్లా నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం.ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్ల మంజూరు.నూతన మహిళా సంఘ భవనానికి శ్రీకారం.పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రూ. 45 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు మరియు నూతన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవం చేసి గ్రామంలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనుల కోసం స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రతినిధిమండలంలోని కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అడుగులు వేస్తూ దశలవారీగా ప్రగతిలోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. కొత్తపల్లి గ్రామంలో ఈరోజటి వరకు ?67 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఉచిత బస్సు, 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం పంపిణీ, గ్యాస్ సబ్సిడీ మరియు ఇతర సంక్షేమాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ఇచ్చిన హామీ మేరకు అమలు చేయడం జరుగుతుందని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



సిద్దిపేట, ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): చేర్యాల పట్టణంలో 8 కోట్ల 70లక్షలతో నిర్మించిన 30 పడకల నూతన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..ఆసుపత్రిలో ఫర్నిచర్, వైద్య పరికరాలు, మెడిసిన్, అన్ని సౌకర్యాలు సమకూర్చుకుని అతి త్వరగా రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, డిసిఎచ్ఓ అన్నపూర్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతి ఆర్గనైజేషన్ తో ఆర్ట్స్ కాలేజీ ఎం ఓ యు



హనుమకొండ, నవంబర్ 22 (వుదయం జిల్లా ప్రతినిధి) : ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో బెంగళూరు ఆధారిత ఉన్నతి, ఇన్ఫోసిస్ తో సహా అనేక కంపెనీలతో డైరెక్ట్ గా టైయాప్ కలిగి ఉన్న ఆర్గనైజేషన్తో ఈరోజు మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ ఒక సంవత్సరానికి గాను చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ ఎం ఓ యుతో ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఇన్ఫోసిస్ తో పాటు ఇంకా అనేక కంపెనీలతో డైరెక్ట్ గా ట్రైనింగ్ పొందడం కాకుండా రిక్రూట్మెంట్ అయ్యే అవకాశం కలుగుతుంది.

ఈ కార్యక్రమంలో ఉన్నతి ఆర్గనైజేషన్ నుంచి మేనేజర్ అండ్ ట్రైనర్ రఘువర్మ , ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎల్. జితేందర్ , వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ మరియు సభ్యులు అజ్మీర రాజేష్ పాల్గొన్నారు.

## మేళ్లచెరువు ప్రాథమిక సహకార సంఘం ఇన్చార్జి కమిటీ చైర్మన్ గా కొనసాగించాలని హైకోర్టు ఆదేశం



మేళ్లచెరువు/ హుజూర్నగర్ ,నవంబర్ 22 (వృదయం ప్రతినిధి)బీ మేళ్లచెరువుకు చెందిన ప్రస్తుత అవుట్గోయింగ్ పర్సన్ ఇన్ఛార్జ్ (PIC) చైర్మన్ మరియు ఇతర నలుగురు నిర్వహణ కమిటీ సభ్యుల పదవీకాలాన్ని పొడిగించలేదు. ఇందుకు బదులుగా ఇతర ఉన్న PIC సభ్యులను సంఘ వ్యవహారాలను నిర్వహించడానికి కొత్త PIC–కమిటీగా నియమించారు. పై ఆదేశాలను వ్యతిరేకిస్తూ అవుట్గోయింగ్ PIC చైర్మన్ మరియు నలుగురు నిర్వహణ కమిటీ సభ్యులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో హైకోర్టు, రెఫరెన్స్ 4లో పేర్కొన్న విధంగా మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు గానీ, ఎన్నికలు జరిగే వరకు గానీ, లేదంటే జి.ఓ.ఆర్.టి. నెం.386, తేదీ 14-08-2025 ప్రకారం గడువు ముగిసే వరకు గానీ ం ఏది ముందైతే అది వరకూ ం పిటిషనర్లను సమాజం యొక్క పర్సన్ ఇన్ఛార్జ్ కమిటీగా కొనసాగించాలని. అయితే21AA ప్రకారం అర్హత కోల్పోయిన వ్యక్తులు ఈ ఆదేశాల నుండ ి మినహాయించబడతాఅందువల్ల, గౌరవ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఆదేశాల ప్రకారం, నేను ఉపనోదకుడు/జిల్లా సహకార అధికారి (PIC), సూర్యాపేటగా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, మేళ్లచెరువు యొక్క అవుట్గోయింగ్ పర్సన్ ఇన్ఛార్జ్ కమిటీ పదవీకాలాన్ని తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పొడిగించారు.

## అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుంది

### ఎమ్మెల్యే జారె



దమ్మపేట నవంబర్22 (వృదయం ప్రతినిధి ):దమ్మపేట మండలం మొండివర్రె కాలనీ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాబడిన ఇండ్లు పునాది దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి పునాది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి త్వరలోనే పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు అనంతరం శ్రీరామపురం లింగాలపల్లి జమేదార్ బంజర మండలపల్లి గ్రామపంచాయతీల పరిధిలో పలు గ్రామాలలో ఇటీవల 47 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని తెలియజేశారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా భావించి ప్రతి గ్రామాన్ని రాబోయే మూడు సంవత్సరాలలో ఏ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే తన కర్తవ్యం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మహిళా అధ్యక్షురాలు మచ్చల పార్వతి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పరామర్శ

ఖానాపురం, నవంబర్ 22 (వృదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ జక్కా అశోక్ యాదవ్ తండ్రి గ్రామ మాజీ సర్పంచ్ జక్కా కొమురయ్యయాదవ్ ఇటీవలె మృతి చెందగా మృతిని చిత్రపటానికి డివిజన్ యాదవ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు ఆబోతు రాజుయాదవ్, పులిగిల్ల యాదగిరి యాదవ్, వల్లే శ్రీనివాస్ యాదవ్, కాస ప్రవీణ్ యాదవ్, ఆబోతు అశోక్ యాదవ్, ఉడుగుల



రాజుయాదవ్, బూడిద ముఖేష్ యాదవ్, కొండ సాంబయ్యయాదవ్, ఆబోతు రవియాదవ్, పిండి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలి

### –బొట్ల చక్రపాణి డిమాండ్

ఐనఓలు, నవంబర్ 22 (వృదయం జిల్లా ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలాగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను ఈరోజు నుంచి అమలు చేయడాన్ని వెంటనే నిలిపివేసి వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఈరోజు అయినవోలు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు కోడ్ ఉత్తర్వుల రద్దు చేయాలని బరోడా బ్యాంకు దగ్గర నుండి తెలంగాణ విగ్రహాలకు ర్యాలీ నిర్వహించి కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ..... కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి యజమానులకు కార్మికులను కట్టు బానిసల్లాగా మార్చే విధంగా ఉన్నాయని వీటిని వెంటనే తనకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా యూనియన్ పెట్టుకోవడానికి వీలు లేకుండా 12 గంటల పాటు పని చేయాలని సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయడానికి వీలు లేకుండా కార్మికులకు నష్టం చేసే చర్యలను అనేక ఈ కోడ్ లలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులకు కంపెనీలు పెట్టుకునే అనుమతి త్వరగా ఇవ్వడం ఆ పరిశ్రమలలో ప్రమాదాలు గురికాకుండా తనిఖీలు చేసే అధికారం కార్మికులకు చట్టాల అమలవుతున్నాయా అనే తనిఖీలు చేసే అధికారం లేకుండా యజమానులకు అనుకూలంగా ఈ కోడ్ లలో ఉన్నాయని అందుకే ఈ కోడ్లను తక్షణమే వెనక్కి తీసుకోకపోతే భారత కార్మిక వర్గం మోడీ బిజెపి విధానాలపై తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లిగ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు గబ్బెట యాకయ్య సిఐటియు మండల నాయకులు బొల్లం వెంకటేశ్వర్లు, గాదె కుమారస్వామి, సుఖేందర్, ఇసాక్, సమ్మయ్య ,శ్రావణ్, చిరంజీవి, వంశీ తదితరులు పాల్గొన్నారు






## శ్రీమాత్మా హైస్కూల్లో ఘనంగా ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ పోటీలు



రాయపర్తి నవంబర్ 22(వృదయం ప్రతినిధి):మండలకేంద్రంలో. శ్రీ మాహత్మా హైస్కూల్లో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాలైన వేషాదారులతో వివిధ రకాలైన వృత్తుల వారి యొక్క వేషధారణతో పలువురిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల సంస్కృతులకు సంబంధించిన వేషధారణలు అలవాటు చేసుకోవాలని అన్ని రకాల సంస్కృతులను గౌరవించాలని అన్ని వృత్తుల వారిని సమానంగా చూడాలని అందరూ సమానత్వంతో మెలగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కుంట సరిత రమేష్ పాఠశాల ఇన్చార్జి కిరణ్ , ఉపాధ్యాయులు దయాకర్ రవీందర్ పండరినాథ్ జీవన్ మహేందర్ కపిల్ స్మిజా అరుణ సంజన సైనిక మాధవి గౌతమి సుమలత లావణ్య రజిత షమీం పూజ అనిత తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలలో ప్రతిభ కనబరి సెయింట్ మేరీ విద్యార్థులు



రాయపర్తి నవంబర్ 22 (వృదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లో జన విజ్ఞాన కేంద్రం వారు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా రాయపర్తి మండలం కాట్రపల్లి సెయింట్ మేరీ విద్యార్థులు వి హర్షవర్ధన్ , జి శివ, ఏ మాధవ్ మండల ప్రథమ స్థానం నిలిచి జిల్లా స్థాయి పోటీల్లో ఎంపిక ఎంపిక అయ్యారు.. అందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ శిబూ పాల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేస్తూ, ఇంకా ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయపర్తి ఏఈ కుంట శ్రీధర్ బాధ్యతలు స్వీకరణ



రాయపర్తి నవంబర్ 22(వృదయం ప్రతినిధి): రాయపర్తి ఏఈ కుంట శ్రీధర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. రాయపర్తి ఏఈ పెద్ది రవళి సెలవులో వెళ్లారు. పర్వతగిరి మండల ఏ ఈ గా పనిచేసి ఈరోజు బదిలీ గా రాయపర్తి ఏఈ నూతన బాధ్యతలు కుంట శ్రీధర్ పదవి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఈ నటరాజ్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాకుల కనపర్తి ఏఈ అశ్వినీ, సబ్ ఇంజనీర్ తాజుద్దీన్, విక్రమ్ , బి రాజయ్య , కిషన్, లైన్ మెన్ వెంకన్న, ప్రభాకర్ రవీందర్, భీమ ప్రవీణ్ మహేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు దుర్గమ్మ పండుగ ఉత్సవాలకు ఆహ్వానం



రాయపర్తి నవంబర్ 22(వృదయం ప్రతినిధి): మండలం కొండూరు గ్రామంలో ఈ నెల 26, 27, 28 తేదీలలో అత్యంత భక్తి శ్రద్దలతో జరగబోయే శ్రీ విజయ దుర్గా దేవాలయ నవమ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండల చేరిక కమిటీ కన్వీనర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనాలని ఆహ్వానించారు. ఆ వార్షికోత్స వేడుకలకు విరాళం అడుగగా వెంటనే స్పందించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25000 రూపాయలు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ గుడి కమిటీ చైర్మన్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి పులి సోమయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిలిపివేయాలని బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి,



మధిర,నవంబర్22(వృదయం ప్రతినిధి): మధిర వ్యవసాయ మార్కెట్ ఎదుట కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు అమలును వ్యతిరేకిస్తూ తెలంగాణ రైతు సంఘం సిఐటియు మరియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రైతుల కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ సాధారణ ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులను రోజురోజుకు దిగజారుస్తూ కార్మిక వర్గానికి అండగా ఉండే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానులు దగ్గర హక్కుల కోసం బిక్షం ఎత్తుకునేలా కుట్ర జరుగుతోందని అన్నారు. కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు సంఘటితంగా పోరాడి తమ హక్కులు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను వెంటనే రద్దు చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి హక్కులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య జిల్లా ఉపాధ్యక్షులు తేలపోలు రాధాకృష్ణ సంఘ నాయకులు మంద సైదులు,రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు, సిఐటియు జిల్లా నాయకులు పడకండి మురళి, కన్వీనర్ అన్నం వెంకయ్య, నావూల శ్రీను, నాయుడు శ్రీరాములు,బాజినేని వెంకట నరసయ్య, పెంటి వెంకట్రావు కార్మిక సంఘా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.
- ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ.
- బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం.





మధిర,నవంబర్22(వృదయం ప్రతినిధి): మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసిహాబోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం.మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని,ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల గౌరవంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ ఎమ్మెల్యే జారె



దమ్మపేట నవంబర్ 22 (వృదయం ప్రతినిధి): దమ్మపేట అన్నపురెడ్డిపల్లి మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి దమ్మపేట ఎంపీడీఓ, కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే,జారె ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థితి బలపడాలని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు ప్రతి మహిళకు గౌరవం దక్కాలనే ఆలోచనతో ఇందిరమ్మ చీరలు పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారు జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు గ్రామీణ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా వివరించారు..







# బిజినెస్



## జీఎస్టీ తగ్గించినా ధరలు ఎందుకు తగ్గలే

చాలా రకాల వస్తువులపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను గత సెప్టెంబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. జీఎస్టీ మండలి ఏదైనా వస్తువు లేదా సేవపై జీఎస్టీ రేటును తగ్గించిన ఇతర ఉత్పత్తి వ్యయాలు పెరిగితే కంపెనీలు ధరలు తగ్గించలేవు. ఇలా తయారీ వ్యయాల పెరుగుదలతో పన్ను తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు అందించలేరు.అధిక లాభాల లక్ష్యం మరో కార ణం.




కొన్ని కంపెనీలు ముఖ్యంగా మార్కెట్‌లో బలమైన పట్టు ఉన్నవి జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించకుండా ఆ తగ్గింపు మొత్తాన్ని తమ లాభాల మార్జిన్‌ను పెంచుకోవడానికి ఉపయోగిస్తాయి. పన్ను తగ్గినా, ధరను పాత స్థాయిలోనే ఉంచుతాయి. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలు కూడా మరో కారణంగా చెప్పవచ్చు. కొన్ని సార్లు జీఎస్టీ రేటు తగ్గించినప్పుడు కంపెనీలు తీసుకునే ఇన్‌పుట్ టాక్స్ క్రెడి ట్ మొత్తం తగ్గిపోవచ్చు. ఫలితంగా తయారీకి అయ్యే మొత్తం ఖర్చులో పెరుగుదల కనిపించవచ్చు. ఈ భారాన్ని కంపెనీలు తుది ఉత్పత్తి ధరపై వేస్తాయి. దీంతో ధరల తగ్గుదల పెద్దగా కనిపించదు. కొన్ని వస్తువులపై జీఎస్టీ కోతలు కేవలం కొన్ని నిర్దిష్ట రకాల ఉత్పత్తులకు మాత్రమే వర్తిస్తుంటాయి. కానీ మొత్తం కేటగిరీకి వర్తించకపోవచ్చు. ఈ విధానపరమైన సంక్లిష్టత కారణం గా వ్యాపారులు మొత్తం ధరలను తగ్గించడానికి ఆసక్తి చూపరు. మరోవైపు మార్కెట్‌లో బలమైన పోటీ లేకపోతే ధరలను తగ్గించాల్సిన అవసరం కంపెనీలకు ఉండదు. పన్ను తగ్గింపు ప్రయోజనం కచ్చితంగా వినియోగదారులకు చేరాలంటే ఆ మార్కెట్‌లో ఆరోగ్యకరమైన, తీవ్రమైన పోటీ ఉండాలి. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు వినియోగదారులకు చేరేలా చూసేందుకు నేషనల్ యాంటీ ప్రాఫిటీరింగ్ అథారిటీ వంటి సంస్థలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దేశంలో వందల కోట్ల లావాదేవీల పర్యవేక్షణ ఈ సంస్థకు సవాలుగా మారింది. కేవలం పన్ను కోత మాత్రమేకాకుండా ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్ పోటీ, వ్యాపారుల లాభాల ధోరణి వంటి అంశాలు తుది ధరలపై నిర్ణయాత్మక ప్రభావం చూపుతయి. ఈ సమస్యలను పరిష్కరించగలిగితే జీఎస్టీపన్ను తగ్గింపుప్రయోజనాలను గరిష్ఠ స్థాయిలో వినియోగదారులకు చేరేలా చేయవచ్చని ఆర్థికవేత్తలను సూచిస్తున్నారు.

ప్పుడు వినియోగదారులు ఆయా వస్తువుల ధరలు తగ్గాలని సహజంగా భావిస్తారు. సెక్షన్ 171లోని యాంటీ ప్రాఫిటీరింగ్ రూల్ ప్రకారం పన్ను ఏ మేరకు తగ్గుతుందో ఆ స్థాయిలో వినియోగదారులకు ప్రయోజనం అందించాలి. అయితే, వాస్తవంలో చాలా సందర్భాల్లో పన్ను తగ్గింపు ప్రయోజనం పూర్తిగా వినియోగదారులకు చేరడం లేదు.దీని వెనుక ఉన్న కారణాలను విశ్లేషిస్తూ ప్రముఖ ఆర్థికవేత్తలు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తయారీ ఖర్చుల పెరుగుదల కారణంగా పన్ను రేటు తగ్గినా వస్తువులను తయారు చేయడానికి అయ్యే ముడి సరుకు ఖర్చు లు, కార్మిక వ్యయాలు, ఇంధన ధరలు వంటి

## ఏడాది దాటితే గ్రాట్యుటీ.. కొత్త లేబర్ కోడ్స్‌లో మార్పులివే

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు పెద్ద పీట వేస్తూ కేంద్రం ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ (కార్మిక స్మృతులు) నోటిఫై చేసింది. దశాబ్దాలుగా అమలులో ఉన్న 29 పాత కార్మిక చట్టాల స్థానంలో వీటిని రూపొందించింది. దేశవ్యాప్తంగా తక్షణమే అమలులోకి తీసుకొస్తున్నట్లు శుక్రవారం ప్రకటన చేసింది. కార్మిక చట్టాల విషయంలో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ సంస్కరణలు ఉద్యోగుల భద్రత, సామాజిక భద్రత, మహిళా సాధికారత, సమాన వేతనాలు సహా అసంఘటిత రంగ కార్మికులకు ప్రధానంగా గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్లకు రక్షణ కల్పించడంలో కీలక మైలురాయిగా చెప్పవచ్చు. కొత్త లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చిన క్రమంలో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసు



కోవాలి. కొత్త చట్టాల్లోని కొన్ని ముఖ్యమైన అంశాలు పరిశీలిస్తే ప్రధానంగా ఉద్యోగులందరికీ నియామక పత్రాలు తప్పనిసరి చేసింది. దీంతో ఉద్యోగ భద్రత, పారదర్శకత, స్థిరమైన ఉపాధికి లిఖితపూర్వకంగా హామీ లభిస్తుందని కేంద్రం పేర్కొంది. అలాగే గిగ్, ప్లాట్ ఫామ్ కార్మికులు సహా ఉద్యోగులందరికీ సామాజిక భద్రత పథకాలైన ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐసీ, బీమా వంటివి కల్పించాల్సి ఉంటుంది.ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఇకపై శాశ్వత ఉద్యోగులతో సమానంగా అన్ని ప్రయోజనాలు కల్పించాల్సి ఉంటుంది.ఎఫ్‌టీఈ ఉద్యోగులకు 5 సంవత్సరాలకు బదులుగా కేవలం 1 ఏడాది సర్వీస్ పూర్తయిన తర్వాతే గ్రాట్యుటీకి అందించాలి.కార్మికులు అందరికీ కనీస వేతనం అనేది చట్టబద్ధమైన హక్కుగా మారింది.కంపెనీల యజమానులు సకాలంలో వేతనాలు చెల్లించడం తప్పనిసరి.ఐటీ ఉద్యోగులకు నెలలో 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించాల్సిందే.బీడీ, సిగరెట్, మైనింగ్ పరిశ్రమల్లో పని చేసే వారు 8–12 గంటల వరకు పని చేయొచ్చు. వారానికి 48 గంటలు మించకూడదు. 30 రోజుల పని పూర్తి చేసుకున్నట్లయితే బోనస్ పొందేందుకు అర్హత లభిస్తుంది.40 సంవత్సరాలు దాటిన ఉద్యోగులకు యాజమాన్యాలు ఉచిత వార్షిక వైద్య పరీక్షలు అందించడం తప్పనిసరి.సమాన పనికి సమాన వేతనం తప్పనిసరి. సంస్థలో ట్రాన్స్‌జెండర్ సహా లింగ వివక్ష చట్టబద్ధంగా నిషేధం. సాధారణ పని గంటలు దాటి పని చేసినట్లయితే రెగ్యులర్ వేతనానికి రెట్టింపు వేతనం చెల్లించాల్సి ఉంటుంది. రాత్రి షిఫ్టుల్లో, అన్ని రకాల పనుల్లోనూ (అండర్ గ్రౌండ్ మైనింగ్ సహా) మహిళలకు అనుమతి. అయితే, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలి, మహిళల సమ్మతి తప్పనిసరి.

## అదానీ విల్మర్ నుంచి పూర్తిగా బయటకు వచ్చిన అదానీ గ్రూప్




పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఫాస్ట్ మూవింగ్ కన్జ్యూమర్ గూడ్స్ రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న 'అదానీ విల్మర్ లిమిటెడ్' నుంచి పూర్తిగా వైదొలిగింది. ఈ సంస్థలో తమకు మిగిలిన 7 శాతం వాటాను కూడా శుక్రవారం బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది.ఈ వాటాల కొనుగోలుకు దేశీయ, అంతర్జాతీయ సంస్థాగత మదుపరుల నుంచి భారీ డిమాండ్ లభించినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్ వంటి దేశీయ సంస్థలతో పాటు యూఏఈ, సింగపూర్ మార్కెట్లకు చెందిన అంతర్జాతీయ ఇన్వెస్టర్లు కూడా ఈ డీల్‌లో పాల్గొన్నట్లు సమాచారం.అదానీ విల్మర్ అనేది అదానీ గ్రూప్, సింగపూర్‌కు చెందిన విల్మర్ ఇంటర్నేషనల్ మధ్య ఏర్పాటైన జాయింట్ వెంచర్. ఇందులో అదానీ గ్రూప్‌కు తొలుత 44 శాతం వాటా ఉండేది. ఈ వారం ప్రారంభంలో 13 శాతం వాటాను విక్రయించిన అదానీ గ్రూప్, తాజాగా మిగిలిన వాటాను కూడా అమ్మేసింది. ఈ మొత్తం వాటా విక్రయం ద్వారా అదానీ గ్రూప్‌కు సుమారు రూ. 15 వేల కోట్లకు పైగా నిధులు సమకూరినట్లు అంచనా.తాజా పరిణామాలతో అదానీ విల్మర్‌లో 57 శాతం వాటాతో విల్మర్ ఇంటర్నేషనల్ ఏకైక ప్రమోటర్‌గా నిలిచింది. వంట నూనెలు, గోధుమ పిండి, బియ్యం, చక్కెర వంటి నిత్యావసరాలను ఈ సంస్థ విక్రయిస్తోంది. కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో శుక్రవారం సెషన్‌లో అదానీ విల్మర్ షేరు ధర ఒక శాతానికి పైగా నష్టపోయి రూ. 273.60 వద్ద స్థిరపడింది.

## టాటా డిజిటల్‌లో 50% ఉద్యోగాల కోత!




టాటా గ్రూపు సంస్థల్లోనూ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఐటీ సేవల దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో 12,000 మందిని తొలగించారనే వార్తలతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పుడు ఇ–కామర్స్, డిజిటల్ విభాగమైన టాటా డిజిటల్‌లోనూ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించేందుకు సన్నద్ధమతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. రెండేళ్ల క్రితం ఆవిష్కరించిన టాటా న్యూ యాప్ ఆశించినంతగా రాణించడం లేదు. ఈ నేపథ్యంలో, సంబంధిత విభాగంలోనే సిబ్బంది తొలగింపులు అధికంగా ఉంటాయని చెబుతున్నారు. మొత్తం సిబ్బందిలో 50% కంటే ఎక్కువ మందినే తగ్గించాలని యోచిస్తున్నట్లు వెల్లడిస్తున్నాయి. కొత్త సీఈఓ సజిత్ శివానందన్ నేతృత్వంలో చేపట్టిన భారీ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త సీఈఓ కేవలం అమ్మకాల పెంపుతోనే సరిపెట్టకుండా, లాభదాయకత లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆదాయాన్ని పెంచడం, అనవసరమైన ఖర్చులను తగ్గించడంపై కంపెనీ ప్రధానంగా దృష్టి సారించింది. కార్యకలాపాలను సులభతరం చేసేందుకు, ఖర్చులను తగ్గించేందుకు, టాటా డిజిటల్ తన అన్ని డిజిటల్ విభాగాలను ఒకే ఫ్లాట్‌ఫామ్‌గా ఏకీకృతం చేస్తోంది. ఈ కీలక మార్పు ఉద్యోగులపై గణనీయ ప్రభావాన్ని చూపిస్తోందని, ఫలితంగా భారీగా తొలగింపులు తప్పవని నివేదికలు వస్తున్నాయి. ముఖ్యంగా బిగ్‌బాస్కెట్, క్రోమాలలో గణనీయ మార్పులు రావచ్చని తెలుస్తోంది. నష్టాలు వస్తున్న క్రోమా స్టోర్లను మూసేయాలని సంస్థ నిర్ణయించుకుంది. ఇ–కామర్స్ రేసులో పోటీపడే ప్రయత్నాలనూ క్రోమా విరమించుకునేందుకు ప్రయత్నిస్తోంది.

## ధోనీతో కలిసి ఆడేందుకు ఎదురు చూస్తున్నా



చెన్నయ్ సూపర్ కింగ్స్ తరఫున ఆడేందుకు తను చాలా ఎగ్జయిటింగ్‌గా వెయి... సంజూ శాంసన్ వెల్లడించాడు. ముఖ్యంగా ఎంఎస్ ధోనీతో డ్రెస్సింగ్ రూం ప... ఎదురు చూస్తున్నానని చెప్పిన అతను.. ధోనీని తను మొదటి సారి కలిసిన సమ... చేసుకున్నాడు. 'నాకు 19 ఏళ్ల వయసులో టీమిండియాకు తొలిసారి సెలెక్ట్ అ... ధోనీ కెప్టెన్సీలో యూకే టూర్‌కు వెళ్లాం. అప్పుడే తనను మొదటిసారి చూశా. ... రోజులు ధోనీతో కలిసి ప్రయాణించా. ఆ తర్వాత ఐపీఎల్‌లో చాలాసార్లు చూ... కలుద్దామన్నా కనీసం 10 మంది ధోనీ చుట్టూ ఉంటారు. సరే మళ్లీ కలుద్దాం ... ఉండిపోయేవాడిని' అని చెప్పుకొచ్చాడు. అదృష్టం కొద్దీ ఇప్పుడు ధోనీతో డ్రెస్సి... పంచుకునే అవకాశం వచ్చిందన్నాడు. మళ్లీ ధోనీ కలిసి ప్రయాణించే అవకాశ... చాలా సంతోషంగా ఉందని చెప్పాడు. 'ధోనీతో కలిసి ఆడాలని నాకెప్పుడూ కో... ఇప్పుడు నా అదృష్టంకొద్దీ ఆ కోరిక నెరవేరుతోంది. ఈ రెండు, మూడు నెలలు... డం, తనతో కలిసి బ్రేక్‌ఫాస్ట్, ప్రాక్టీస్.. కలిసి ఆడటం.. ఇవన్నీ తలచుకుంటేనే సంతోషంగా ఉంది' అని ఎగ్జయిట్ అయిపోయాడీ కేరళ స్టార్. ఇంతకాలం రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన అతన్ని.. రవీంద్ర జడేజా, శామ్ కర్రాన్‌తో చెన్నయ్ ట్రేడ్ చేసుకున్న సంగతి తెలిసిందే.

## భారత్‌తో వన్డే, టీ20లు ఆడే సఫారీ టీం ఇదే..!



భారత్‌తో టెస్టు సిరీస్ జరుగుతుండగానే.. వన్డే, టీ20 సిరీసులకు సౌతాఫ్రికా జట్టును ప్రకటించేసిందా దేశ క్రికెట్ బోర్డు. నవంబరు 30 నుంచి డిసెంబర్ 6 వరకు భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేలు, డిసెంబరు 9 నుంచి 16 వరకు ఐదు టీ20ల సిరీస్ జరగనుంది. వన్డేలకు రాంచీ, రాయ్‌పూర్, విశాఖపట్టణం ఆతిథ్యమివ్వనుండగా.. టీ20 మ్యాచులు కటక్, న్యూ చండీగఢ్, ధర్మశాల, లక్నో, అహ్మదాబాద్ వేదికలుగా జరగనున్నాయి. ఈ క్రమంలోనే వన్డేలకు 15 మందితో, టీ20లకు 15 మందితో జట్లను సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు ఎంపిక చేసింది. వీటిలో వన్డే సిరీసులో సఫారీ జట్టుకు టెంబా బవుమానే సారథ్యం వహిస్తున్నట్లు బోర్డు ప్రకటించింది. అయితే టీ20లకు మాత్రం ఎయిడెన్ మార్క్రమ్ కెప్టెన్సీ చేస్తాడని తెలిపింది. పక్కటెముకల గాయంతో బాధపడుతున్న రబాడ స్వదేశానికి తిరిగి వెళ్లడంతో అతని స్థానంలో ఆనిచ్ నోకియాను జట్టులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.సౌతాఫ్రికా వన్డే జట్టు: టెంబా బవుమా (కెప్టెన్), ఓట్నెల్ బార్ట్‌మన్, కార్బిన్ బాష్, మాథ్యూ బ్రీజ్‌కీ, డెవాల్డ్ బ్రెవిస్, నాండ్రె బర్గర్, క్వింటన్ డీకాక్, టోనీ డి జార్జి, రూబిన్ హెర్మన్, కేశవ్ మహరాజ్, మార్కో యాన్సెన్, ఎయిడెన్ మార్క్రమ్, లుంగి ఎన్గిడీ, ర్యాన్ రికెల్టన్, ప్రెనేలన్ సుబ్రయేన్.

## కోలుకోవడానికి ఇంకో రెండు నెలల సమయం క్రికెట్‌కు దూరంగా శ్రేయాస్ అయ్యర్




...స్ అయ్యర్ గాయపడిన విషయం ...కి కనీసం రెండు నెలల ...జరిగిన మూడో వన్డేలో ...న్నాడు. దాంతో ...రు. భారత్‌కు ...ఇటీవల అతనికి ...డు డాక్టర్ దిన్షా ...ఆయన వెల్ల ...య్యర్ ...ు అతను ...విన్న ...కోవ ...రు. ...మనీ ... చేయకూడదని కఠినంగా సూచించారు. అయ్యర్‌కు మరో రెండు నెలల తర్వాత మళ్లీ యూఎస్జీ స్కాన్ చేయనున్నారు. ఆ రిపోర్టులు సాధారణంగా వచ్చిన తర్వాతే అతడిని బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఫార్మల్ రిహాబిలిటేషన్ కోసం అనుమతించనున్నారు. ఈ లెక్కన చూసుకుంటే మరో రెండు నుంచి మూడు నెలల పాటు శ్రేయాస్ అయ్యర్ క్రికెట్‌కు దూరంగా ఉండాల్సిందేనని తెలుస్తోంది. దాంతో రాబోయే దక్షిణాఫ్రికాతో పాటు న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లు పూర్తిగా మిస్సవ్వడం ఖాయం. 29 ఏళ్ల శ్రేయాస్ అయ్యర్ టీమిండియా కీలక మిడిలార్డర్ బ్యాటర్. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసి వాల్యుబుల్ ప్లేయర్‌గా నిలిచాడు.

## క్రికెట్ మ్యాచ్ మధ్యలో భూకంపం.. టెన్షన్‌లో బంగ్లా, ఐర్లాండ్ ప్లేయర్లు

బంగ్లాదేశ్‌లోని ఢాకా, పరిసర ప్రాంతాల్లో ఉదయం 5.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. అదే సమయంలో మిర్‌పూర్ వేదికగా బంగ్లాదేశ్ – ఐర్లాండ్ రెండో టెస్టు మ్యాచ్ జరుగుతుండటంతో, అందరూ ఒక్కసారిగా భయపడ్డారు. దాంతో షేర్–ఇ–బంగ్లా స్టేడియంలో జరుగుతున్న మూడో రోజు ఆట కొన్ని నిమిషాల పాటు నిలిచిపోయింది. ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్ 56వ ఓవర్ రెండో బంతి వేస్తున్న సమయంలో ప్రకంపనలు స్పష్టంగా తెలియడంతో మైదానంలో ఉన్న ఆటగాళ్లు వెంటనే బౌండరీ లైన్ వైపు పరుగులు తీశారు. స్టేడియంలో ఉన్న ప్రేక్షకుల్లో కూడా ఆందోళన కనిపించింది.భూకంప ప్రకంపనల




కారణంగా ఆట సుమారు మూడు నుంచి నాలుగు నిమిషాల వరకు నిలిచింది. ఆ చిన్న విరామం అనంతరం ఆట తిరిగి ప్రారంభమైంది. అమెరికా యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం నర్సిండి సమీపంలో భూకంప కేంద్రం నమోదైంది. 10:38 సమయంలో ప్రకంపనలు సంభవించగా, మ్యాచ్ అధికారికంగా 10:41కు తిరిగి ప్రారంభమైంది. ప్రకంపనలతో భయాందోళనకు గురైన ఆటగాళ్లు అందరూ సురక్షిత ప్రదేశాలకు వచ్చారు. ఇదిలా ఉండగా, రెండో రోజు బంగ్లాదేశ్ బ్యాటర్ ముష్ఫికర్ రహీం తన 100వ టెస్ట్ మ్యాచ్‌లో అద్భుత శతకం నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. 214 బంతుల్లో 106 పరుగులు చేసి జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగుల భారీ స్కోరు దిశగా నడిపించాడు. 100వ టెస్ట్‌లో శతకం నమోదు చేసిన ప్రపంచంలోని 11వ బ్యాటర్‌గా రహీం నిలిచాడు. ఇక మూడో రోజు మ్యాచ్ విషయానికి వస్తే భూకంపం వచ్చే సమయానికి 233/7తో ఉన్న ఐర్లాండ్ జట్టు ఆ తర్వాత 32 పరుగులు చేసి మిగతా మూడు వికెట్లు కోల్పోయింది. ఫాలో ఆన్ గండం నుంచి తప్పించుకున్న ఐర్లాండ్ జట్టు 265 పరుగులకు ఆలౌట్ అయింది. ఐర్లాండ్ జట్టులో టక్కర్ 75, జోర్డన్ నీల్ 49, స్టీఫెన్ 46 పరుగులతో రాణించారు. బంగ్లాదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగులు చేయడంతో.. 211 పరుగుల ఆధిక్యం దక్కింది.

## గోల్ఫ్‌లో చరిత్ర సృష్టించిన ప్రణవి ఉర్స్

క్రీడాకారిణి ప్రణవి ఉర్స్ సంచలన ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించింది. పురుషులతో కలిసి పోటీపడి, వారిని ఓడించి ఓ ప్రొఫెషనల్ టోర్నమెంట్‌లో టైటిల్ గెలుచుకున్న తొలి భారత మహిళా గోల్ఫర్‌గా ఆమె రికార్డులకెక్కింది.ముంబైలోని బాంబే ప్రెసిడెంట్ గోల్ఫ్ క్లబ్‌లో జరిగిన ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ ఇన్విటేషనల్ టోర్నీలో ఆమె ఈ చారిత్రక విజయాన్ని నమోదు చేసింది.ఫైనల్ రౌండ్ ఆరంభానికి ముందు, ప్రణవి తన బాయ్‌ఫ్రెండ్, లీడర్‌గా ఉన్న కరణ్‌దీప్ కొచ్చర్ కంటే రెండు షాట్లు వెనుకబడి ఉంది. అయితే చివరి రోజు అద్భుతంగా పుంజుకున్న ఆమె, ఎక్కడా పొరపాటు చేయకుండా 8–అండర్ స్కోరుతో అసాధారణ ప్రదర్శన కనబరిచింది. చివరికి రెండు షాట్ల ఆధిక్యంతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన ప్రణవికి రూ. 22.5 లక్షల ప్రైజ్‌మనీ లభించగా, రెండో స్థానంలో నిలిచిన కరణ్‌దీప్ కొచ్చర్ రూ. 15 లక్షలు అందుకున్నాడు.ఈ విజయంపై ఐజీపీఎల్ సీఈఓ ఉత్తమ్ సింగ్ ముండీ స్పందిస్తూ ఇది ఒక సంచలన విజయం. పురుషులను ఓడించి ఓ మహిళ టైటిల్ గెలవడం మా లీగ్‌కు గర్వకారణం అని అన్నారు. ప్రణవి ఆటతీరు అద్భుతమని, ఈ రోజు ఆమెను ఓడించడం



ఎవరికీ సాధ్యం కాదని కరణ్‌దీప్ కొచ్చర్ ప్రశంసించాడు. భారత గోల్ఫ్ దిగ్గజం ఎస్ఎస్‌పీ చౌరాసియా, ఒలింపియన్ ఉదయన్ మానే వంటి ప్రముఖులు సైతం ప్రణవి ఆటను కొనియాడారు. భారత మహిళా గోల్ఫ్ సంఘం సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ ప్రణవి విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం.

# చక్కని ఆరోగ్యం

## భారతీయుల శరీరం ఎందుకు ప్రత్యేకం?



భారతీయుల శరీర నిర్మాణం ప్రపంచంలోని ఇతర జనాభాతో పోలిస్తే కొంత భిన్నంగా ఉంటుంది. అదే బాడీ మాస్ ఇండెక్స్ ఉన్న వ్యక్తుల్లో ఆసియన్లు, యూరోపియన్లు లేదా ఆఫ్రికన్లతో పోల్చితే భారతీయుల్లో శరీర కొవ్వు శాతం స్వల్పంగా ఎక్కువగా ఉంటుంది.ఈ అదనపు కొవ్వు కండల్లో కాకుండా, ప్రధానంగా కడుపు ప్రాంతంలో, అంటే నడుము చుట్టూ పేరుకుపోతుంది. దీన్నే వైద్యులు 'అబ్డామినల్ ఒబెసిటీ' లేదా 'సెంట్రల్ ఒబెసిటీ' అంటారు.ఈ పరిస్థితి భారతీయుల్లో ఎక్కువగా కనిపించడానికి జన్యుపరమైన కారణాలతో పాటు, ఆహార అలవాట్లు, ఒత్తిడి, తక్కువ శారీరక శ్రమ వంటివి కూడా బాధ్యత వహిస్తాయి. అందుకే పురుషుల్లో నడుము చుట్టుకొలత 90 సెం.మీ (35.4 అంగుళాలు) కంటే ఎక్కువ ఉంటేనో, స్త్రీల్లో 80 సెం.మీ (31.5 అంగుళాలు) కంటే ఎక్కువ ఉంటేనో అంతర్గత కొవ్వు (విసెరల్ ఫ్యాట్) పెరిగినట్లు భావిస్తారు. ఈ కొవ్వు గుండె, కాలేయం, ప్యాంక్రియాస్ చుట్టూ చుట్టుకుని ఇన్సులిన్ భారతీయుల శరీరం ఎందుకు ప్రత్యేకం? రెసిస్టెన్స్‌ను పెంచి టైప్-2 డయాబెటిస్, గుండెజబ్బులు, హై బీపీ వంటి వ్యాధులకు దారి తీస్తుంది. అయితే ఈ ప్రమాదాన్ని చాలా సులువుగా నివారించవచ్చు. ముందుగా ఆహారంలో మార్పు తీసుకురావాలి – ప్రాసెస్డ్ ఫుడ్, మిఠాయి, వేయించిన పదార్థాలు తగ్గించి, తృణధాన్యాలు, పీచు పదార్థాలు, కూరగాయలు, పండ్లు, ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవాలి. రోజూ కనీసం 30-45 నిమిషాలు వేగంగా నడక, జిమ్, యోగా లేదా ఏదో ఒక శారీరక వ్యాయామం తప్పనిసరి. రోజుకు మూడు పూటలకు బదులు నాలుగైదు చిన్న చిన్న భోజనాలు తీసుకోవడం, రాత్రి భోజనం త్వరగా పూర్తి చేయడం కూడా చాలా ఉపయోగకరం. చివరిగా మనసుకు ఒత్తిడి తగ్గించడం కూడా అంతే ముఖ్యం. ధ్యానం, ప్రాణాయామం, నిద్ర సరిగ్గా పొందడం వల్ల కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గి, కడుపు చుట్టూ కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకుంటుంది. కేవలం 5-10% శరీర బరువు తగ్గినా డయాబెటిస్ రిస్క్ గణనీయంగా తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి ఇప్పటి నుంచే చిన్న మార్పులు ప్రారంభిస్తే, భారతీయ శరీరం యొక్క ఈ 'ప్రత్యేకత'ను మనం సులువుగా అదుపులో పెట్టుకోవచ్చు!

## ఆరోగ్యానికి మంచిదని డైట్ సోడా తాగుతున్నారా?

ఈ రోజుల్లో, ప్రజలు చక్కెర కలిగిన శీతల పానీయాలకు బదులుగా డైట్ సోడాను ఎక్కువగా తీసుకుంటున్నారు. డైట్ సోడాను జీరో షుగర్ లేదా జీరో కేలరీలు కలిగి ఉన్నట్లుగా మార్కెట్ చేస్తున్నారు. అయితే.. డైట్ సోడాలోని కృత్రిమ స్వీటెనర్లు మెదడుకు చాలా హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రోజుల్లో, ప్రజలు ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు.. కానీ, అవగాహన పూర్తిగా రావడం లేదు.. సాఫ్ట్ డ్రింక్స్ లో చక్కెర ఉంటుందని, ఇది ఆరోగ్యానికి, మెదడుకు హానికరం అని ప్రజలకు తెలుసు.. అందువల్ల, ఇప్పుడు చాలా మంది డైట్ సోడాను తీసుకుంటున్నారు..



డైట్ సోడాను జీరో కేలరీలు, జీరో షుగర్ కలిగి ఉన్నట్లు మార్కెట్ చేస్తున్నారు.. కాబట్టి ఇప్పుడు చాలా మంది డైట్ సోడాను తీసుకుంటున్నారు. డైట్ సోడా మీ మెదడుకు ఎంత ప్రమాదకరమో మీకు తెలుసా? డైట్ సోడా ఆరోగ్యానికి చాలా హానికరం. డైట్ సోడాలో కృత్రిమ తీపి పదార్థాలు, కెఫిన్ – ప్రిజర్వేటివ్‌లు ఉంటాయి. ఇవి మన మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. డైట్ సోడా తీసుకోవడం వల్ల హార్మోన్ల సమతుల్యత, నాడీ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. డైట్ సోడా అనేది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను ఉపయోగించే కార్బోనేటేడ్ పానీయం.. డైట్ సోడా తయారీదారులు దీనిని కేలరీలు లేని, చక్కెర లేని పానీయంగా ప్రచారం చేస్తారు.. కానీ ఇది మన ఆరోగ్యానికి, ముఖ్యంగా మన మెదడుకు చాలా హానికరం. కృత్రిమ తీపి పదార్థాలను అధికంగా తీసుకోవడం వల్ల డోపమైన్ – సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీని వలన మానసిక స్థితిలో మార్పులు, చిరాకు, విశ్రాంతి లేకపోవడం – ఏకాగ్రత లేకపోవడం వంటివి సంభవిస్తాయి.

## కడుపులోని బిడ్డ ఎముకల పుష్టికి ఇవి తీసుకోండి

ప్రెగ్నెన్సీ కన్‌ఫామ్ అవ్వగానే మంచి ఫుడ్ తీసుకోవడమనేది చాలా ముఖ్యం. కేవలం వారి తల్లీ ఆరోగ్యమే కాకుండా వారి కడుపులోని బిడ్డ ఆరోగ్యం గురించి కూడా ఆలోచించాలి. అందుకే, సరైన ఫుడ్స్ తీసుకోవడం మంచిది. బ్యాలెన్స్‌డ్ డైట్ తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, లీన్ ప్రోటీన్, డెయిరీ ప్రోడక్ట్స్ తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల పిల్లలకి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి. ఇందులో ఒక్కో రకం ఫుడ్ ఒక్కో పోషకాలని అందిస్తాయి. అందులో భాగంగా కడుపులోని బిడ్డ ఎముకలు ఆరోగ్యంగా ఉండేందుకు ఏం తింటే మంచిదో చెబుతున్నారు డైటీషియన్ ఇందు. ఆవిడ ప్రకారం, కొన్ని ఫుడ్స్ తినడం వల్ల పిల్లల్లో ఎముకల ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారి ఎదుగుదల బాగుంటుంది. ఇది తల్లీకి, తల్లీ కడుపులోని బిడ్డకి కూడా మంచివి.రాగులు ప్రెగ్నెన్సీలో తినడం ఎంతో మంచిది. ఇందులో కాల్షియంతో పాటు ఐరన్, ఫైబర్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా కడుపులోని బిడ్డ ఎముకల ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాకుండా, అనీమియా, జీర్ణ సమస్యలు లేకుండా చేస్తాయి. ఇందులోని లో గ్లైసెమిక్ ఇండెక్స్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ని మ్యానేజ్ చేస్తాయి. అయితే, వీటిని అలానే పచ్చిగా తీసుకోకుండా ఉడికించి తీసుకోండి. నట్స్ కూడా ప్రెగ్నెన్సీలో చాలా మంచివి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా బిడ్డ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచివి. వాల్‌నట్స్, ఆల్మండ్స్, జీడిపప్పు, పల్లీలు వంటివి తినాలి. ఇందులో ఫోలేట్, జింక్, ఫైబర్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా హెల్దీ ప్రెగ్నెన్సీకి చాలా మంచివి. అయితే, తక్కువ మోతాదులో తినాలి. దీంతో పాటు ప్లెయిన్‌గా తీసుకోవాలి. ఉప్పుతో కలిపి వేయించి తీసుకోవడం మంచిది కాదు. పెరుగు కూడా ప్రెగ్నెన్సీలో మంచిది. ఇందులో పాశ్చురైజ్డ్ మిల్క్‌తో తయారైన పెరుగుని తీసుక్కుట ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఇందులో కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవన్నీ బిడ్డ ఎదుగుదలకి చాలా మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిస్తాయి. ఇమ్యూన్ సిస్టమ్‌ని బలంగా మారుస్తాయి. ఇందులోని కాల్షియం బిడ్డ ఎముకల ఆరోగ్యానికి ఎంతో మంచిది. అయితే, పంచదార లేని పెరుగు తీసుకోవడం మంచిది. అంజీర్ కూడా ప్రెగ్నెన్సీలో చాలా మంచివి. ఇందులో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. అంతేకాకుండా, ఇందులోని ఐరన్ కారణంగా అనీమియా రాకుండా ఉంటుంది. ఇందులోని కాల్షియం, మెగ్నీషియంలు ఎముకల ఆరోగ్యానికి చాలా మంచివి.రోజుకి రెండు లేదా 4 తినడం మంచిది. ఎక్కువగా తీసుకుంటే ఇందులోని పంచదార శాతం మంచిది. డ్రై అంజీర్‌ని నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. దీంతో జీర్ణ సమస్యలు కూడా తగ్గుతాయి. అంజీర్‌లోని కాల్షియం బిడ్డ ఎదుగుదలకి చాలా మంచిది. పెసల్లో కూడా పుష్కలమైన పోషకాలు ఉంటాయి.



## షుగర్ ఉన్నవాళ్లు ఊరగాయ పచ్చళ్లు తినొచ్చా!

డయాబెటిస్ అనేది రక్తంలో గ్లూకోజ్ లేదా బ్లడ్ షుగర్ చాలా ఎక్కువగా ఉన్నప్పుడు వచ్చే వ్యాధి. ఈ రోజుల్లో జీవనశైలి కారణంగా ఈ వ్యాధి వస్తుంది. దేశంలో కోట్లాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు.తల్లిదండ్రులకు డయాబెటిస్ ఉంటే.. పిల్లలకు కూడా అది వచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమకు దూరంగా ఉండటం, ఊబకాయం మొదలైనవి డయాబెటిస్‌కి కారణాలు. ఇక, షుగర్ ఉన్నవారు తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏది పడితే అది తింటే కుదరదు. ఏదైనా తినకూడనది తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతంగా పెరుగుతాయి. ఇంకా, డయాబెటిస్ రోగులకు ఓ డౌట్ ఉంటుంది. అందరు ఎంతో ఇష్టపడే ఊరగాయ పచ్చళ్లు మేం తినొచ్చా అని. ఈవిషయంలో డాక్టర్ కిరణ్ గంగా క్లారిటీ ఇచ్చారు. ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో డయాబెటిస్ రోగులు పచ్చళ్లు తినొచ్చా, తింటే ఏమవుతుంది? రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయా అన్న విషయాలపై క్లారిటీ ఇచ్చారు. షుగర్ రోగులు ఊరగాయలు తినాలనుకుంటే ఎలా తినాలో కూడా ఆయన చెప్పారు. ఆ పూర్తి వివరాలపై ఇప్పుడు ఓ లుక్కేద్దాం.ఆహారం రుచిగా అనిపించకపోతే.. మనలో చాలా మంది ఊరగాయను వేసుకుని తింటుంటాం. ఇది ఆహారం రుచిని పెంచుతుంది. ఊరగాయ అంటేనే చాలా మంది నోళ్లల్లో నీళ్లు ఊరతాయి. మామిడి, ఉసిరి, టమాటా, అల్లం, పండు మిర్చి, కాకర కాయ ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో పచ్చళ్లు మన ఇళ్లల్లో తయారు చేసుకుంటారు. ఊరగాయల్లో పేగులకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా ఉంటుందని డాక్టర్ చెబుతున్నారు. అంతేకాకుండా కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే, డయాబెటిస్ రోగుసు ఊరగాయలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయని నమ్ముతారు. ఇందులో నిజమెంత? ఊరగాయలు మంచి పులియబెట్టిన ఆహారం అని డాక్టర్ అంటున్నారు. కానీవాటిలో చాలా ఉప్పు అంటే సోడియం, నూనె ఉంటాయి. సాధారణంగా ఊరగాయలు తినేటప్పుడు.. ఇతర ఆహార పదార్థాల్లో ఉప్పు తినడం ఆపరు. దీంతో.. ఊరగాయతో పాటు ఇతర ఆహారాలు తినడం వల్ల ఎక్కువ ఉప్పును తీసుకుంటాం. పాత రోజుల్లో అన్నం లేదా చపాతీ లో ఊరగాయ తినేవాళ్లు. అయితే, ఈరోజుల్లో చిప్స్, పాపడ్,కూరలు, వేయించిన ఆహారాలతో పాటు ఊరగాయలు తీసుకుంటున్నారు. దీంతో, గతంలో కంటే ఎక్కువగా ఉప్పును తీసుకుంటున్నారు. దీంతో శరీరంలో ఉప్పు శాతం చాలా ఎక్కువైపోతుంది. ఎక్కువ ఉప్పు తినడం వల్ల అధిక రక్తపోటు వస్తుంది. కానీ, చాలా మంది దీని లైట్ తీసుకుంటారు. రక్తపోటు వల్ల కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇప్పటికే రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డాక్టర్ వివరిస్తున్నారు. డయాబెటిస్ ఉన్నవాళ్లు నిరంతరం ఊరగాయలు తీసుకుంటే, వారి అధిక రక్తపోటు ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది పరోక్షంగా మధుమేహ వ్యాధిగ్రస్తులను ప్రభావితం చేస్తుంది.



## ఎండు ద్రాక్ష ప్రయోజనాలు

ఈ రోజుల్లో అధిక బరువు చాలామందిని వేధిస్తున్న సాధారణ సమస్య. యువతలో చాలామంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి బరువు పెరగడానికి ప్రధాన కారణాలు. బరువు తగ్గించుకోవడానికి జిమ్‌లలో గంటల తరబడి వ్యాయామం చేసినా, సరైన ఫలితాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో నల్ల ఎండ ద్రాక్షను రోజూ ఉదయాన్నే తీసుకోవడం, వాటిని నానబెట్టిన నీటిని తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే ఐరన్.. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. రక్తహీనతను నివారించవచ్చు. వీటిలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇవి కడుపును శుభ్రంగా ఉంచి, ప్రేగుల కదలికలను మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తీసుకోవడం వల్ల కాలేయం శుభ్రపడి, శరీరం నుండి విష పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. నల్ల ఎండుద్రాక్షలో పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ ఆమ్లాలు వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం కావడం వల్ల అవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి, ఆక్సీకరణ ఒత్తిడిని, మంటను తగ్గిస్తాయి. ఇది గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ముఖ్యంగా క్వెర్సెటిన్, కాటెచిన్స్ వంటి ఫ్లేవనాయిడ్లు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, మంటను తగ్గిస్తాయి, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తద్వారా గుండెపోటు, స్ట్రోక్స్ వంటి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఫైబర్ మలానికి బలాన్ని అందించి, ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెరలు కూడా ఉన్నాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి, జీర్ణ సంబంధిత అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. నల్ల ఎండుద్రాక్షలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలను నిర్వహించడానికి అవసరమైన ఖనిజం. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బోలు ఎముకల వ్యాధి వంటి ఎముకల వ్యాధులు నివారించబడతాయి, ఎముక సాంద్రత పెరుగుతుంది. వృద్ధులలో పగుళ్లు, ఎముక సంబంధిత గాయాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, శరీరంలో ఆక్సిజన్ రవాణాకు అవసరమైన ఖనిజం. ఐరన్ లోపం రక్తహీనత, అలసట, బలహీనతకు దారితీస్తుంది. మీ ఆహారంలో నానబెట్టిన నల్ల ఎండు ద్రాక్షను చేర్చుకోవడం వల్ల ఐరన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తహీనత లక్షణాలను నివారించడంలో లేదా తగ్గించడంలో సహాయపడుతుంది. నల్ల ఎండుద్రాక్షలో విటమిన్‌సీ, విటమిన్ బీ6, జింక్.. అధికం. ఇవి రోగనిరోధక శక్తి, అంటురోగాల నుండి రక్షించడానికి అవసరం. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది.



## డయాబెటిస్‌పై కొత్త దృష్టికోణం

చాలా మంది తల్లిదండ్రులు చిన్నారులు ఎక్కువ చక్కెర తింటే డయాబెటిస్ వస్తుందని నమ్ముతారు. అయితే, వైద్య నిపుణుల ప్రకారం, చక్కెర తినడం టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్‌కి ప్రధాన కారణం కాదు. వాస్తవానికి, డయాబెటిస్‌కి ప్రధాన కారణాలు జన్యుశాస్త్రం, జీవనశైలి, ఎక్కువ స్క్రీన్ సమయం మరియు తక్కువ శారీరక కదలికలలో ఉంటాయి. చిన్నారులు ఎక్కువగా చాక్లెట్లు తింటారని కాదు, అసలు సమస్య ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారం, అధిక స్నాక్స్, మరియు కదలిక తక్కువగా ఉండడం వల్లనే ఈ వ్యాధి కేసులు పెరుగుతున్నాయి.ఇప్పటి పరిస్థితిలో, డయాబెటిస్ పెద్దల సమస్య మాత్రమే కాదు. చిన్నారులలో కూడా ఇది సాధారణ సమస్యగా మారింది. నిపుణులు చెబుతున్నారు, చిన్నారులు ఎక్కువగా గాడ్జెట్‌లతో సమయం గడుపుతున్నారు, వ్యాయామం తక్కువగా చేస్తున్నారు, అధిక కేలరీ, తక్కువ పోషకాలతో కూడిన ఆహారం తింటున్నారు. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించలేకపోతుంది, ఫలితంగా ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. అందువల్ల తల్లిదండ్రులు పిల్లల్లో డయాబెటిస్ హెచ్చరికల సంకేతాలను గుర్తించి, ముందుగానే చర్యలు తీసుకోవాలి.టైప్ 1 డయాబెటిస్ రోగనిరోధక వ్యవస్థ పొరపాటుగా ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను దాడి చేసినప్పుడు వస్తుంది. దీని కారణం చక్కెర తినడం కాదు. ఈ వ్యాధికి జన్యుశాస్త్రం, కుటుంబ చరిత్ర కూడా కీలక పాత్ర పోషిస్తాయి. మరోవైపు, టైప్ 2 డయాబెటిస్ పెద్దల వ్యాధి మాత్రమే కాదు. తక్కువ శారీరక కదలిక, అధిక స్క్రీన్ సమయం, ప్రాసెస్ చేసిన ఆహారం, అధిక చక్కెర పానీయాలు పిల్లల్లో ఈ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతున్నాయి.పిల్లల్లో డయాబెటిస్ నివారణ కోసం కొన్ని సూత్రాలు పాటించాలి. స్క్రీన్ సమయాన్ని తగ్గించి, గాడ్జెట్‌ల బదులు ఆటలు, శారీరక కదలికలను ప్రోత్సహించడం ముఖ్యం. ప్రతి రోజు కనీసం 60 నిమిషాలు క్రీడలు లేదా సాదాసీదా ఆటలు చేయించాలి. ఆహార నాణ్యతపై దృష్టి పెట్టాలి. చక్కెర పానీయాల బదులు కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్, నీరు వంటి ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వడం ముఖ్యమే. అలాగే, కుటుంబంలో ఎవరికైనా మధుమేహ చరిత్ర ఉంటే, పిల్లల్లో రక్తంలో చక్కెర పరీక్షలు, అధిక దాహం, అనుకోని బరువు తగ్గడం వంటి లక్షణాలను నిత్యం గమనించడం అవసరం.





# సినిమా

## ఓ అభిమాని నా గురించి ఓ పుస్తకం రాశాడు



అన్ని ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకు
భాషతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రా
న అభి
కరైన పిచ్చి
అడగ్గా..
తంలో
ులో ఒకతను
చూశాడు. తన పెళ్లికి
్సరాల క్రితం వెళ్లాను.
ేశాను. కానీ ఆయన
ానే ఉంటాడు. నా పుట్టిన
విడి సృష్టిస్తాడు. అంతేకా
తీసుకొచ్చి పూలాభిషేకం
ీరు ఏమి మాట్లాడకండి..
కు పండగ అని అంటాడు.
ించి పుస్తకం రాశాడు. నా ఏ
ఒక అబ్బాయి కంప్లీట్
డిప్రెషన్ నుంచి బయటకు
వచ్చాడని చెప్పాడు. అంతే
కాకుండా పదేళ్లపాటు
ఎవ్వరితో మాట్లాడలే
దట. ఇలాంటి
వారు మంది
ఉన్నారు.
వారి

ప్రేమను నేను ఏమ్ ఇచ్చి రుణం తీర్చుకోను'' అని అన్నారు.

నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్


## స్టార్ హీరోపై మనసు పారేసుకున్న కృతి సనన్



సింగర్‌గా, దర్శకుడిగా, నిర్మాతగా, నటుడిగా ఇండస్ట్రీలో సత్తా చాటుత
సూపర్ హిట్స్ తన ఖాతాలో వేస
టున్నారు.ధనుష్ నటిస్తున్న చి
'తేరే ఇష్క్ మే' ఒకటి. ఆనంద్
రాయ్ దర్శకత్వంలో రాబోతు
సినిమాకు ఆస్కార్ విన్నర్ ఏఆ
రెహమాన్ సంగీతం అందిస్తు
ఇందులో ధనుష్ సరసన కృతి
హీరోయిన్‌గా నటిస్తుండగా..
సిరిస్, ఎల్లో సంస్థ బ్యానర్స్‌పై
కుమార్, ఆనంద్ ఎల్. రాయ్
కుమార్ నిర్మిస్తున్నా
షూటింగ్

## లోక కళ్యాణానికి 'అఖండ' తాండవం

టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ గా పేరున్న బాలకృష్ణ – దర్శకుడు బోయపాటి శీను కాంబినేషన్ లో రూపొందిన అఖండ తాండవం 2 డిసెంబర్ అయిదు విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఇవాళ శివరాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా ట్రైలర్ లాంచ్ ఘనంగా నిర్వహించారు. అంచనాల పరంగా ఇప్పటికే పీక్స్ చూస్తున్న ఈ సీక్వెల్, బిజినెస్ పరంగా రెండు వందల కోట్ల



క్లబ్బులో చేరడం ఖాయమని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. దానికి తగ్గట్టే ఏరియాలు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. విజువల్ గా మెయిన్ కంటెంట్ ట్రైలర్ లోనే ఉండటంతో అందరి చూపు దీని మీదే ఉంది.దేవుడు లేడనే భయాన్ని జనంలో సృష్టిస్తే ఇండియా తమ చెప్పుచేతల్లో ఉంటుందని భావించిన శత్రు దేశాలు దానికి లక్ష్యంగా నలభై రోజులు జరిగే కుంభ మేళాను లక్ష్యంగా

పెట్టుకుంటారు. దానికి మంత్రశక్తులు ఉన్న ఒక దుర్మార్గుడి (ఆది పినిశెట్టి) సహాయం తీసుకుంటారు. అందరూ కలిసి విచ్చిన్నానికి ప్లాన్ చేసినప్పుడు హిమాలయాల్లో ఉండే అఖండ (బాలకృష్ణ) బయటికి వస్తాడు. ఎమ్మెల్యేగా ఉన్న తమ్ముడు (బాలకృష్ణ) కూడా తల్లి మాట కోసం రంగంలోకి దిగుతాడు. హైందవ ధర్మ రక్షణకు పూనుకున్న అఖండ ఈ మహా యుద్ధంలో ఎలా గెలిచాడనేది తెరమీద చూస్తే సమాధానం దొరుకుతుంది. విజువల్స్ అన్నీ బోయపాటి శీను స్థాయిలో ఉన్నాయి. బడ్జెట్, స్కేల్ రెండూ పెరగడంతో పాటు ఈసారి అఘోరా పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం వల్ల గూస్ బంప్స్ కంటెంట్ ఖాయం. ఆది పినిశెట్టి లుక్ విభిన్నంగా ఉంది. 3డి వెర్షన్ కు తగ్గట్టు స్పెషల్ ఎఫెక్ట్స్ బలంగా జొప్పించినట్టు కనిపిస్తోంది. బాలయ్య మరోసారి డైలాగులు, ఎక్స్ ప్రెషన్లతో విశ్వరూపం చూపించేశారు.

## జనం కోసం నాయకుడి మలేషియా ప్లాన్

కోలీవుడ్ ని వదిలేస్తు రికార్డులు నమోదు చేయడం ఖాయమని బయ్యర్లు అంటున్నారు. అయితే ఆడియో లాంచ్ ని మలేషియాలో ప్లాన్ చేసుకున్న విజయ్ ఆలోచనలు ప్రత్యర్థులకు అంత సులభంగా అంతు చిక్కడం లేదు. దీని వెనుకో పెద్ద మాస్టర్ ప్లాన్ ఉన్నట్టు అర్థమవుతోంది. అదేంటో చూద్దాం. విజయ్ కు ప్రాథమికంగా ఈవెంట్ చెన్నైలో చేయడమే ఇష్టం. గతంలో ఎంత రద్దీ వచ్చినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నీ ప్రశాంతంగా జరిగాయి. కానీ విజయ్ ర్యాలీ సందర్భంగా కరూర్ లో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పవడంతో రాజకీయంగా ఆ ఘటన పెద్ద మచ్చ తెచ్చి పెట్టింది. ఇకపై సభలు ప్రచారాల కోసం పర్మిషన్లు అడిగితే అధికార పార్టీ సవాలక్ష కొర్రీలు పెట్టొచ్చు. ఇక సినిమా ఈవెంట్ అంటే తేలిగ్గా ఇస్తారా. ఈ తలనొప్పి ఎందుకని భావించిన విజయ్ ఏకంగా మలేషియా ప్లాన్ వేసుకున్నాడు. అక్కడ స్టేడియంలో జరిగే వేడుకని నభూతో న భవిష్యత్ రేంజ్ లో చేయబోతున్నారని సమాచారం. విజయ్ కెరీర్ లోని సూపర్ హిట్ సినిమాల పాటలన్నీ అనిరుధ్ రవిచందర్ లైవ్ గా పెర్ఫార్మ్ చేయబోతున్నాడు. దానికి సంబంధించి ప్రిపరేషన్స్ మొదలైపోయాయి.



దాన్ని గ్రాండ్ సక్సెస్ చేయడం ద్వారా విదేశాల్లోనూ తనకెంత ఫాలోయింగ్ ఉందనేది విజయ్ నిరూపించబోతున్నాడు. ఇప్పటిదాకా ఏ ఇండియన్ హీరోకి మలేషియాలో జరగనంత గొప్పగా ఉండేలా సినిమా టీమ్ తో పాటు రాజకీయ బృందం కూడా రంగంలోకి దిగిందట.

## అభిమానితో డేటింగ్‌కు సిద్ధమా.. రాశీ ఖన్నా షాకింగ్ ఆన్సర్



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ రాశీఖన్నా.. ప్రజెంట్ వరుస సినిమాల్లో నటిస్తూ రాణిస్తుంది. ఇటీవల 'తెలుసు కదా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ బ్యూటీ.. త్వరలో 'ఉస్తాద్ భగత్ సింగ్'తో రాబోతుంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రవి

ంరి మోహన్ నిర్మించారు.
వేగంగా జరుపుకుంటున్న
రలోనే విడుదల కానుంది.
. తాజాగా ఓ బ్రాడ్‌కాస్ట్‌లో
ఖన్నా.. ఫ్యాన్స్‌తో డేట్‌పై
ల రెమ్యునరేషన్‌పై షాకింగ్
్స్ చేసింది. 'మీరు ఫ్యాన్‌తో
చేయడానికి సిద్ధంగా
' అనే ప్రశ్నపై స్పందిస్తూ..
ను అలా అనుకోను.. అభి
మానులు మమ్మల్ని ఒక పెద్ద
పీఠంపై ఉంచుతారు.
అయితే..మనం దూరం
నుంచి చూసినప్పుడు
ఒకలా.. అలాగే
కలిసిన
ప్పుడు

వారిపై మనకు ఉన్న ఇమేజ్ మరోలా మారవచ్చు. కాబట్టి ఏ అభిమానం అయినా దూరం నుంచే బాగుంటుంది అని నా అభిప్రాయం.. అదే అభిమానికి మంచిదని నేను భావిస్తున్నాను' అని తెలిపింది. ఇక హీరోల రెమ్యునరేషన్ గురించి మాట్లాడుతూ.. 'ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్లకు మధ్య వ్యత్యాసం ఎప్పుడూ ఉంటుంది. హీరోయిన్ల కంటే హీరోలకు ఎక్కువ రెమ్యునరేషన్ ఉండటం అనేది చాలా సాధారణం. అయితే.. సెట్‌లో మహిళలను సమానంగా చూడాలి అనేది నా ఉద్దేశం' అని తెలిపింది.

## క్రైమ్ థ్రిల్లర్ 'రైడ్ 3'కి సర్వం సిద్ధం..

సినీ లవర్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేసే చిత్రాలలో రైడ్ 3 ఒకటి. స్టార్ హీరో అజయ్ దేవగన్, డైరెక్టర్ రాజ్ కుమార్ గుప్తా కాంబినేషన్‌లో 2018లో వచ్చిన రైడ్ బాక్సాఫీస్ వద్ద సూపర్ సక్సెస్ అందుకుంది.రైడ్ 2 కూడా తెరకెక్కించగా.. ఈ ఏడాది వచ్చిన ఈ మూవీ కూడా భారీ విజయం అందుకుంది. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కిన ఈ ఫ్రాంచైజీలో ఇప్పుడు మూడో భాగంపై కూడా అప్డేట్ వచ్చేసింది. అభిమానులు ఆశించినట్లుగానే ఈ ఫ్రాంచైజీలో రాబోతున్న 'రైడ్ 3' స్క్రిప్ట్ సిద్ధం అవుతున్నట్లు మేకర్స్ ప్రకటించి పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ పార్ట్‌లో కూడా పెద్దగా చేంజస్ లేకుండా అజయ్ దేవగణ్, రాజ్‌కుమార్ గుప్తా కాంబినేషన్ కొనసాగుతుంది. రాజ్‌కుమార్ గుప్తా ఈసారి మరింత బలమైన కథ, ఇంటెన్స్ నరేషన్‌తో సిద్ధమవుతుండగా.. అజయ్ దేవగణ్ మరోసారి ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ పాత్రలోనే కనిపించనున్నాడు. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ వేగంగా జరుగుతోంది. కాగా.. రైడ్ చిత్రంలో ఇలియానా, రైడ్ 2లో వాణీ కపూర్ కనిపించగా.. మూడో భాగంలో హీరోయిన్‌గా ఎవరిని ఎంపిక చేస్తారనే ఉత్కంఠ పెరిగింది. అలాగే దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది.



# ఏప్రిల్‌లో 'స్థానిక సంస్థల' ఎన్నికల షెడ్యూల్

**-మంత్రి నారాయణ వెల్లడి.**




ఆత్మకూరు ,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి):. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సన్నద్ధం ఫిబ్రవరి నెలాఖరుకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తే మార్చిలో నోటిఫికేషన్. ఏప్రిల్‌లో మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం. సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. 175 నియోజకవర్గాల ఓటర్ల జాబితాలు సేకరించిన ఎన్నికల సంఘం మున్సిపల్, పంచాయతీల వారీగా జాబితా సిద్ధం చేయనుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై పురపాలక, పంచాయతీరాజ్ శాఖలకు వేర్వేరుగా లేఖలు రాసింది. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌తో సమావేశమై ఏర్పాట్లపై చర్చించినట్లు తెలుస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుంచి సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అందుకు ఏర్పాట్లు చేస్తోంది. 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి తీసుకుంది. వీటి నుంచి మున్సిపల్, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం మున్సిపల్, పంచాయతీల్లో మాస్టర్ ట్రైనీలకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడమే తడవుగా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలన్న యోచనతో ఎన్నికల సంఘం ఉంది.ఎన్నికల కమిషనర్?ను కలిసిన మంత్రి నారాయణ : ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ శుక్రవారం కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక సంస్థలకు ఎన్నికల ఏర్పాట్లపై ఎన్నికల సంఘం పురపాలక, పంచాయతీరాజ్ శాఖలకు వేర్వేరుగా ఇటీవల లేఖలు రాసింది. ప్రభుత్వ సన్నద్ధతపై మంత్రి నారాయణ ఎన్నికల కమిషనర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని సీఎం చంద్రబాబు ఈ నెల 19న టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సూచించారు. మూణ్నాలుగు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని, ఇప్పటి నుంచే ప్రజల్లో ఉండాలని ఆయన చెప్పడం ద్వారా ప్రభుత్వం స్థానిక సమరానికి సిద్ధమవుతోందన్న విషయం స్పష్టమవుతోంది.మరో నాలుగు నెలల్లో పదవీ కాలం పూర్తి : 2021 ఫిబ్రవరిలో పంచాయతీలకు, అదే ఏడాది మార్చిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. ప్రస్తుత పాలకవర్గాల పదవీ కాలం మరో నాలుగు నెలల్లో ముగియనుంది. మూడు నెలలు ముందుగా డిసెంబరులో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం యోచిస్తోంది. ప్రభుత్వ సన్నద్ధత లేకుండా ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ లేఖలపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఇంకా సమాధానం రాలేదు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిపాదనల ప్రకారమైతే డిసెంబరులో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపించడం లేదు. ఏప్రిల్‌లో మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తికి 30 నుంచి 45 రోజుల సమయం అవసరమని అధికారులు చెబుతున్నారు. పంచాయతీ, మున్సిపల్ ప్రస్తుత పాలకవర్గాల పదవీ కాలం ముగిశాకే ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఫిబ్రవరి నెలాఖరుకు రిజర్వేషన్ల ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేస్తే మార్చిలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఏప్రిల్‌లో మొదటి వారంలో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలున్నాయి.

రాష్ట్రంలో 1.20 లక్షల బ్యాలట్ బాక్సులు : స్థానిక ఎన్నికలకు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక నుంచి అదనంగా దాదాపు లక్ష బ్యాలట్ బాక్సులు తెప్పించాలన్న యోచనతో ఎన్నికల సంఘం ఉంది. గత ఎన్నికల సమయంలోనూ ఇతర రాష్ట్రాల నుంచి వీటిని తెప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1.20 లక్షల బ్యాలట్ బాక్సులు ఉన్నాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే అదనపు బాక్సులు అవసరమవుతాయని భావిస్తున్నారు. ఎన్నికల ఏర్పాట్ల కోసం పంచాయతీరాజ్, పురపాలకశాఖల నుంచి సీనియర్ అధికారులు, సిబ్బందిని డిప్యుటేషన్‌పై పంపాలని ఆ శాఖలను ఎన్నికల సంఘం కోరింది. ఎన్నికల సమయంలో ప్రతిసారి ఈ శాఖల నుంచి 20-25 మంది అధికారులు, సిబ్బంది సేవలను వినియోగించుకుంటోంది. రాష్ట్ర స్థాయిలో ఏర్పాట్లతోపాటు జిల్లాలతో సమన్వయం కోసం వీరిని వినియోగిస్తారు.

# లేబర్ కోడుల అమలు కార్పొరేట్లకు వరం,కార్మికులకు శాపం

- లేబర్ కోళ్లను వెనక్కు తీసుకోవాలి 44 కార్మిక చట్టాలు అమలు చేయాలి.
- కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్.




కర్నూలు, నవంబర్ 22 (వుదయం ప్రతినిది): కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్ల కడుపు నింపేందుకు తీసుకొచ్చినటువంటి 4లేబర్ కోడ్లను బిజెపి ప్రభుత్వం నవంబర్ 21వ తేదీ నుండి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడలను అమలు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కర్నూల్ నగరంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించి లేబర్ కోడెల కాపీలను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్ సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం. విజయ్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ము నెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి అనేక పోరాటాలు,అశేష త్యాగాలు చేసి కార్మికులు సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 2019 లో వేతన కోడ్, 2020లో పారిశ్రామిక కోడ్, అదేవిధంగా సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ కోడు 4 లేబర్ కోడులను తీసుకుని వచ్చి నవంబర్ 21 నుండి లేబర్ కోడలు అమలులోకి వస్తాయని 29 కార్మిక చట్టాలు రద్దయితయని నిర్ణ యానికి భారత కార్మిక వర్గం కార్మిక హక్కుల కాలరాసే దినంగా భారతదేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేబర్ కోడలు వల్ల భారతదేశ కార్మిక వర్గం రక్తతర్పణతో త్యాగాలతో సాధించుకున్నటువంటి 8 గంటల పని విధానం 12 గంటలకు మారుతుందని, కార్మికులు యజమానులతో జీతభత్యాల కొరకు భేరసారాలాడేటువంటి హక్కును కోల్పోతారని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్,ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ పేరుతో కార్మికులకు భద్రత లేకుండా పోతుందని, యజమాని అనుమతులు లేకుండా కార్మికుల హక్కుల కొరకు నిరసన తెలియజేయడానికి ఆందోళన చేయడానికి, సమ్మెలు చేయడానికి ఉండేటువంటి సామాజిక హక్కులు హరించుకొని బడతాయని,యజమానికి అనుకూలంగా కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారేటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ఇలాంటి లేబర్ కోడలు మాకు అవసరం లేదని తక్షణమే బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడలను వెనక్కి తీసుకొని 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. బీహార్ ఎన్నికల్లో బిజెపి కూటమి గెలుపుని ఆసరాగా తీసుకొని అహంకారంతో, దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను కొల్లగొట్టి కోట్లు గడిస్తున్న కార్పొరేట్ల కోసం తెచ్చిన లేబర్ కోడులు వెనక కు తీసుకోకపోతే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ కార్మిక వర్గాన్ని కూడగట్టి దేశవ్యాప్త ఆందోళన పూనుకుంటామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్,ఉప ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.కృష్ణారెడ్డి సిఐటియు నగర నాయకులు సాయిబాబా గోపాల్ నరసింహులు, మెడికల్ రిప్స్ నాయకులు శర్మ ఆటో యూనియన్ నాయకులు రాము నాగరాజు ఈశ్వర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నల్లన,రేణుక హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం రంగనాయకులు, నరసింహులు మృతుజా అమల వర్కర్స్ యూనియన్ నాయకులు హనుమన్న సిఐటియు నగర నాయకులు ఏసు, సవరప్ప ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు తదితరులు హాజరు కావడం జరిగింది.

# నగరాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం

- పశువులను బహిరంగ ప్రదేశాల్లో వదిలితే చర్యలు
- ఖాళీ స్థలాలను శుభ్రం ఉంచుకోని యజమానులపై చర్యలు
- ప్రతి పౌరుడు పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, నవంబర్ 22 (వుదయం ప్రతినిది) :నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడి సహకారం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించడం, ఖాళీ స్థలాలను చెత్తతో అపరిశుభ్రంగా ఉంచిన యజమానులపై చర్యలు తీసుకోవడం, మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పారవేయడాన్ని అరికట్టడం, పురమిత్ర యాప్ వినియోగాన్ని ప్రతి కుటుంబానికి విస్తరించే అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగర పరిశుభ్రత, రహదారి భద్రత, ఆరోగ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. పశువులను రహదారులపై వదిలితే గోశాలకు తరలించి, వారంలోపు జరిమానా చెల్లించి తీసుకోకపోతే యాజమాన్య హక్కులు రద్దవుతాయని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలను మూడు రోజుల్లో యజమానులు స్వచ్ఛంగా శుభ్రం చేసుకోకపోతే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ప్రకారం కుక్కల బెడద నివారణకు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హాలు, ఇతరత్రా జన సమూహం ఎక్కువ ఉండే భవనాలు, మైదానాలకు చుట్టూ ప్రహారీ ఏర్పాటు చేసుకోవారని, హొటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులు మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రాంగణాల్లో పారవేయడం చేయరాదని, వాటి వల్ల కుక్కల బెడద ఎక్కువైందని పేర్కొన్నారు. టువంటి వారిని గుర్తించి ఆహారం బహిరంగ ప్రదేశాల్లో పారవేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగిలిన ఆహారాన్ని నగరపాలక వాహనాలకు అప్పగించాలని కోరారు. 119 రకాల నగరపాలక సేవలను సులభంగా అందుకునేందుకు ప్రతి కుటుంబం పురమిత్ర యాప్ తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకుని సమస్యలను వెంటనే తెలియజేయాలని కోరారు. నగర రూపురేఖలను మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ కేసులు చేధించి రికవరీలు బాగా చేయాలి

**-కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు నవంబర్ 22 వుదయం న్యూస్ ప్రతినిధి :జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం.రోడ్డు ప్రమాదాలు , సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీల శాతాలను బాగా పెంచాలని జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు.రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధులలో రోడ్డు ప్రమాదాల నివారణ కు పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు రాత్రి వేళలో ఎక్కువ జరుగుతున్నాయన్నారు. గుంతలు, మలుపులు ఉన్నచోట రోడ్డు ప్రమాదాలు జరగవచ్చు అనే ప్రాంతాలను గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్లకు తగిన మరమ్మతులు చేయించాలన్నారు.ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే ఓవర్ లోడింగ్ వాహనాలను వెంటనే నిలిపి వేయాలన్నారు. మద్యం తాగి వాహనం నడుపరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, అతివేగం , హెల్మెట్ లేకుండా ప్రయాణించరాదని ప్రజలకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. మర్డర్ ల కంటే రోడ్డు ప్రమాదాలలోనే మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగితే ఎంతో మంది కుటుంబాలు బాగు పడతాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.సిసిఎస్ పోలీసులు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ , కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. క్రైమ్ పార్టీ పోలీసులు కూడా బాగా పని చేయాలన్నారు. ఆదివారం పోలీసుస్టేషన్ లలో రౌడీ షీటర్లను బాగా కౌన్సిలింగ్ చేయాలన్నారు. వయస్సు పై బడిన కొందరు రౌడీ షీటర్లు, రౌడీషీట్ లను తొలగించాలని జిల్లా ఎస్పీ విన్నవించడం జరిగిందన్నారు.రేపు భారత్ బంద్ ప్రకటించిన సంధర్బంగా పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేక్ ఎన్ కౌంటర్ పై కర్నూలు కలెక్టరేట్ దగ్గర ర్యాలీలో పాల్గొన్న వారి యొక్క పూర్తి వివరాలను సేకరించాలని అడిషనల్ ఎస్పీ సూచించారు. సచివాలయం మహిళా పోలీసులను బందోబస్తు మినహా, స్టేషన్ రికార్డు విధులకు, రిసెప్షన్, అవగాహన కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ బాగా చేయాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష వేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , హేమలత, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అర్జీల పట్ల జిఆర్ఏలు భాధ్యతాయుతంగా స్పందించాలి

- ప్రజల సమస్యలను పెండింగ్ లేకుండా సమర్థవంతంగా పరిష్కరించాలి
- ప్రజలకు సానుకూలంగా స్పందించాలి
- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): అర్జీదారులు, ఫిర్యాదుదారుల సమస్యలపై జిఆర్ఏ (గ్రీవిన్స్ రిడ్రెసల్ అథారిటీ) అధికారి బాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంలో స్పందించగలిగినపుడే ప్రజల సమస్యలను పెండింగ్ లేకుండా సమర్థవంతంగా పరిష్కరించగలమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులకు సూచించారు.శనివారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో వచ్చిన ఫిర్యాదుల పెండెన్సీ, జీఆర్ఏ ప్రతిస్పందనలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసిలు వెంకటపతి, రంగస్వామి లతో కలిసి సీఎంవో పిజిఆర్ఎస్ జిల్లా ఇంచార్జి సరళ, అన్ని డివిజన్ల రెవెన్యూ అధికారులుతో ఫిర్యాదుల పరిష్కారం, ఆడిట్ అంశాలకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ బాధ్య అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా సంబందిత జిఆర్ఏ కచ్చితంగా ఎండార్స్మెంట్ చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదుల ప్రయారిటీ, ఫ్లాగ్ నోట్ చేయడంలో, సంబంధిత డాక్యుమెంట్లు అప్ లోడ్ చేయడంలో ప్రత్యేక దృష్టి సారించాలి. ఈ విషయంలో తహసీల్దార్లు శాఖాధిపతులు ఎల్లపుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. ప్రభుత్వం ద్వారా మనం చేసే ప్రతి పనీ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులకు మంచి పేరు వచ్చేలా చేపట్టాలన్నారు. అన్ని శాఖల్లో ఫిర్యాదుల పెండెన్సీ నమోదుకు వచ్చే నెల లోపు "0" స్థాయిలోకి వచ్చేలా పునఃపరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే.. శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా పబ్లిక్ గ్రీవిన్స్ రీ అడ్రసల్ సిస్టమ్ లో భాగంగా ఆయా మండలాల ఫిర్యాదులను నమోదు చేస్తున్న పిజిఆర్ఎస్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ మాట్లాడి.. ఫిర్యాదులపై స్పందన, పరిష్కార వేదిక ద్వారా తరచూ ఎదురయ్యే సమస్యలు, ఇబ్బందులను తెలుసుకుని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విసి ద్వారా జెడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, డిఎస్పీ కరీం, అన్ని మండలాల తహశీల్దార్లు, బోర్డు మీటింగ్ హాలులో పిజిఆర్ఎస్ కంట్రోల్ రూం ఇంచార్జి సురేష్ కుమార్, శిరీష, ఎఫ్ సెక్షన్ సూపరింటెండెంట్ మాధవ రెడ్డి, పిజిఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నా భర్తను కిడ్నాప్ చేసింది ఎవరో తెలియదు న్యాయం చేయాలి

**-తనికంటి జూవెలర్స్ అధినేత శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మీ**



ప్రొద్దుటూరు, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి) నా భర్తను కిడ్నాప్ చేసింది ఎవరో గుర్తించి తమకు న్యాయం చేయాలని తనికంటి జూవెలర్స్ అధినేత శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మీ తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పట్టణ నడిబొడ్డున శివాలయం సెంటర్లో పోలీసులమని చెప్పి నా భర్తను కారులో తీసుకెళ్లారని అయితే నా భర్త కనిపించలేదని ప్రొద్దుటూరులోని అన్ని పోలీస్ స్టేషనులకు తిరిగానని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో రాత్రి ఫిర్యాదు కూడా చేసిన ఇప్పటివరకు కనీసం తన భర్తను ఎవరు అన్న విషయం పోలీసులు చెప్పక పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని బంగారు దుకాణాల వీధిలో ఉన్న తనకంటి జువెలర్స్ యజమాని తనకంటి శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. పట్టణంలోని బంగారు దుకాణాల వీధిలో తనకంటి జూవెలర్స్ ను తన భర్త తనికంటి శ్రీనివాసులు నిర్వహిస్తున్నారని, శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో బంగారు దుకాణాన్ని మూసివేసి భార్య శ్రీలక్ష్మితో కలిసి ఇంటికి వెళ్తున్న శ్రీనివాసులను శివాలయం సెంటర్లో 8:20 గంటల ప్రాంతంలో కారు నిలుపుకొని ఉన్న ఐదు మంది మా ద్విచక్ర వాహనాన్ని అడ్డగించి త్రీ టౌన్ పోలీసులమని చెప్పి మా భర్తను కారులో ఎక్కించు వెళ్లారని అన్నారు. తాము ద్విచక్ర వాహనంలో వస్తామని , అలా కాకపోతే తాను కూడా కారులో వస్తానని చెప్పిన వినిపించుకోకుండా తన భర్తను తీసుకెళ్లారని తన భర్త 3 టౌన్ పోలీస్ స్టేషన్లో లేరని , ప్రొద్దుటూరు లోని అన్ని పోలీస్ స్టేషన్ లో తిరిగిన తన భర్త ఆచూకీ లభించలేదన్నారు. ఈ మేరకు అర్ధరాత్రి ఒంటిగంట వరకు పట్టణమంతా తిరిగి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని వివరించారు. అయితే శనివారం మధ్యాహ్నం ఒంటిగంట అయిన ఇంతవరకు తన భర్త ఆచూకీ గురించి ఏ ఒక్క పోలీస్ అధికారి పట్టించుకోలేదని, ప్రొద్దుటూరు డిఎస్పీ వద్దకు వచ్చినా కనీసం మహిళా అని కూడా చూడకుండా డిఎస్పి కలవనివ్వలేదని మరలా వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్ళమని చెప్పడం దారుణం అన్నారు. ప్రొద్దుటూరు నడిబొడ్డున సీసీ కెమెరాలు పని చేయలేదని పోలీసులు చెబుతున్నారని తన భర్త ఆచూకీ చెప్పాలని , తాము ఎవరికైనా డబ్బు బాకీ ఉంటే కడతామని అంతేతప్ప ఇలా కిడ్నాప్ చేసి తీసుకెళ్తే ఎలా అని కన్నీటి పర్యంతమయ్యారు.

# ఉద్యాన పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం




పోరుమామిళ్ల, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): (పెట్టుబడితగ్గించుకోవడం-దిగుబడి నాణ్యమైన అదిక దిగుబడి పొందుట )శనివారం శ్రీ అవదూత కాశీనాయన మండలం వరికుంట్ల రైతు సేవ కేంద్రం పరిదిలోని అరటి, పామాయిల్ రైతులకు కోరమండల్ ఇంటర్నేషనల్ మరియు పామాయిల్ కంపనీ సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ భూపాల పల్లె వారి సౌజన్యంతో ఉ ద్యాన శాఖ, వైయస్సార్ జిల్లా వారి ఆద్వర్యంలో రైతులకు వివిద ఉద్యాన పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం మరియు సమర్ధ వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గించుకొని,నాణ్యమైన అదిక దిగుబడిని ఎలా సాదించాలి అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా పోరుమామిళ్ల ఉద్యనాధికారి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రైతులు పూర్తిగా రసాయనిక ఎరువులనే కాకుండా అందుబాటులో గల సేంద్రీయ ఎరువులను తప్పకుండా వాడాలని , అవసరం ను బట్టి మాత్రమే రసాయనిక ఎరువులను వాడుకోవాలి.రసాయనిక ఎరువులు వాడే మోతాదు, వాడే సమయం మరియు వాడే విదానం కూడా శాస్తవేత్తల సూచనలను పాటించి శాస్త్రీయంగా వాదలని చూసించారు. ప్రతి రైతు తప్పకుండా బిందు సేద్య పరికరాలను అమర్చుకొని డ్రిప్ ద్వారా మాత్రమే ఎరువులను ముఖ్యంగా నీటిలో కరిగే ఎరువులను తక్కువ తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు పంటకి అందించుట ద్వారా ఎరువుల సమర్ధ వినియోగంతో పాటు, మోతాదును కూడా ఆద చేయవచ్చునని తెలిపారు. అలాగే పొలంలో పంటకోత తర్వాత పొలంలో వృదాగా పది వుండే వ్యర్థాలను అదే పొలంలో కుళ్లబెట్టి, ఎరువుగా మార్చుకొని వాడుకోవచ్చునని సూచించారు. పంట నాటుటకు ముందు కుళ్లిన దిబ్బ ఎరువుతో పాటు, పాస్ఫరస్ మరియు పొటాస్ స్తిరీకరణ బాక్టీరియా కలిపి పొలంలో జల్లుట ద్వారా , మొక్కలకి అందుబాటులో లేని ఈ పోషకాలను అందుబాటులోకి తెచ్చుట ద్వారా పైపాటుగా వాడే ఎరువుల మోతాదును తగ్గించుకోవచ్చును . అలానే స్థూల పోషకాలతో పాటు అవసరమను బట్టి చీలేటెడ్ జింక్ ,బోరాన్,ఐరన్ లాంటి సూక్ష్మ పోషకాలను కూడా దపాలుగా అందిచ్చుట ద్వారా పంట దిగుబడిని , నాణ్యతను పెంచుకోవచ్చునని తెలిపారు. తదుపరి సువేన ఆగ్రో కంపనీ ప్రతినిధి కొండ రెడ్డి మాట్లాడుతూ పామాయిల్ పంట సాగులో చేపట్టవలసిన సాగు యాజమాన్య పద్దుతుల గురించి, మార్కెట్ అవకాశాలు, మరియు ప్రభుత్వ రాయితీ వివరాలను వివరించారు. పంట నాటినప్పటి నుండి కంపనీ వారు రైతుతో కలిసి తోడ్పాటు అందివ్వటం తో పాటు పంట కోతకి వచ్చినప్పుడు ప్రభుత్వం నిర్దారించిన ధరతో నేరుగా , పారదర్శకంగా కొనడం జరుగుతుందని తెలియజేశారు . ఈ కార్యక్రమలో కోరమండల్ ఇంటర్నేషనల్ కంపనీ నరస రెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు వెంకటేశ్ , రైతులు పాల్గొన్నారు.

# బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలంటూ కర్నూలు జాతీయ రహదారి పై దర్న



కర్నూలు, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి ):రాయలసీమ యూనివర్సిటీ కి అనుబంధం ఉన్న సొంత భవనాలులేని బిఈడి కళాశాల ను రద్దు చేయాలని బిసి సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై ధర్నా చేయటం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంఘము నాయకుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఎన్ సి టీ ఈ నిబంధనలకు విరుద్ధంగా సొంత భవనాలు లేకుండా నడుపుతున్న బిఈడి కళాశాలలను అఫీలియేషన్ ను రద్దు చెయ్యాలని, యూనివర్సిటీ అధికారులు అక్రమా బి ఈడి కళాశాల కు వత్తాసు పలుకుతున్నారని వారు ఆరోపించారు. బిఈడి కళాశాలకు ఒక చోట అనుమతి ఇస్తే మరోచోట నిర్వహిస్తున్నారని, జిల్లాలో ఉన్న బిఈడి కళాశాల లు తరగతుల జరువకుండా అక్రమాలకు పాల్పడడమే కాకుండా కళాశాలలను కాగితాలకే పరిమితం చేశారని వారు విమర్శించారు. ప్రైవేటు బీఈడీ కళాశాలలు మరియు యూనివర్సిటీ రిజిస్టర్ తో చేతులు కలిపి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. యూనివర్సిటీ రిజిస్టర్ పైన మరియు బీఈడీ కళాశాలపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి పెట్టి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించండి

## -జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నవంబర్ 22 వుదయం ప్రతినిధి :- పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.నవంబర్ 23 వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై శనివారం జిల్లా అధికారులు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 23 వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినందున జిల్లాలో, అన్ని మండలాల్లో జయంతి వేడుకలు నిర్వహించాలని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సత్య సాయి బాబా బోధనలు, సేవా తత్వం, మానవత్వపు విలువలు యువతకు ప్రేరణ గా ఉంటాయని, అందువల్ల యువత ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, సత్యసాయి సేవా సమితి కర్నూలు కన్వీనర్ అశోక్ కుమార్,జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ కౌన్సిలింగ్" పై అవగాహనా సదస్సు



ప్రొద్దుటూరు, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి) కమీషనర్, యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు ఈ రోజు అనగా శనివారం ప్రొద్దటూరు నందలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు "వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ కౌన్సిలింగ్" పై అవగాహనా సదస్సు నిర్వహించడమైనదని స్టెప్, ఇంచార్జి ముఖ్య కార్యనిర్వహణాధికారి, వి.వి. సుబ్బరాయుడు గ తెలియజేసారు. ఈ కార్యక్రమములో భాగముగా, రిసోర్స్ పర్సన్ గుణ శేఖర్ మాట్లాడుతూ, వ్యక్తిత్వ వికాసం అనగా ప్రతి ఒక్కరు మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, తదుపరి వారి యొక్క మనస్సు చదువు, కళలు, క్రీడలు పట్ల ఏకాగ్రత కలిగి మంచి ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. స్టెప్, ఇంచార్జి ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి. సుబ్బరాయుడు మాట్లాడుతూ, దేశ జనాబాలో యువత 33 శాతం వున్నదని, ప్రపంచంలో ఏ ఇతర దేశంలో యువత ఇంత శాతం లేదని తెలుపుతూ, యువజన సర్వీసుల శాఖ వారు స్టెప్ ద్వారా యువతకు వ్యక్తిత్వ వికాసంతో పాటు కళలు, క్రీడలు మొదలగు వాటి గురించి అవగాహనా కార్యక్రమాలు వివిధ కళాశాలల నందు విరివిగా నిర్వహిస్తూనామని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ, ఈ అవగాహనా సదస్సు మా కళాశాల యందు నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, ఇటువంటి కార్యక్రమాలు మా కళాశాలలో మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విధ్యార్ధిని విద్యార్థులు దాదాపు 175 మందితో పాటు కళాశాల సిబ్బంది మరియు స్టెప్ సిబ్బంది టి. నాగయ్య పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వ్యక్తులకు జరిమానా విధించిన ఆత్మకూరు కోర్టు సివిల్ జడ్జి

ఆత్మకూరు,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి):, ఆత్మకూర్ టౌన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారి మీద ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, గౌరవ ఆత్మకూర్ జూనియర్ సివిల్ జడ్జి గారి మార్గదర్శకత్వంలో గత వారం రోజులుగా నిర్వహించిన డ్రంక్ %డ% డ్రైవ్ ప్రత్యేక తనిఖీలలో సుమారు 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ ప్రతి ఒక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడమైనది. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయుచున్నాము. ఆత్మకూర్ టౌన్ మరియు పరిసర గ్రామాలలో మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ.10,000/- జరిమానా లేదా 3 రోజుల జైలు శిక్ష విధించబడును. అందువల్ల ప్రతి వాహనదారుడు ఈ విషయాన్ని గమనించి, సహకరించగలరని వినతితో ఆత్మకూరు పోలీస్ శాఖ హెచ్చరించడం జరిగింది.

# విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే వరద



ప్రొద్దుటూరు, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చిల్డ్రన్ మాక్ అసెంబ్లీకి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గము నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో మన ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి పీ ఎం వైవిఎస్ పురపాలక బాలికొన్నత పాఠశాల నుండి ఎస్. వై .ఆసిఫా, పదవ తరగతి విద్యార్థినిని అధికారులు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్ర ఉపాధ్యాయులు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినిని శాలువాతో సత్కరించి, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

# శ్రీనివాస కళ్యాణంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి




ప్రొద్దుటూరు, నవంబర్ 22,(వుదయం ప్రతినిధి) డిసెంబర్ 13వ తారీకు గోవింద స్వాముల ఆధ్వర్యంలో స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించబోవు శ్రీనివాస కళ్యాణోత్సవంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కామనూరు గ్రామంలోని ఆయన నివాసంలో నిర్వాహకులైన గోవింద భక్త బృందం తో కలిసి ఎమ్మెల్యే ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోవింద భక్త బృందం మాట్లాడుతూ డిసెంబర్ 13న పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించే శ్రీనివాస కళ్యాణం సందర్భంగా ముందుగా ఉదయం 9 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుండి కళ్యాణ వేదిక వరకు శోభాయాత్ర, సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, టిటిడి వారిచే అన్నమాచార్యుల గీతాలాపన వుంటాయని తెలిపారు. కావున ప్రజలు పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని సూచించారు.

# పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఎన్నిక



జమ్మలమడుగు, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి) జమ్మలమడుగు టౌన్ లోని జే ఎన్ ఎఫ్ యం చర్చి నందు శనివారం జమ్మలమడుగు పాస్టర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులు బిషప్ ఐజె.సంతోష్ విజయ్ కుమార్ గౌరవ సలహాదారులు రెవ .దూళ్ళ డేవిడ్, ప్రెసిడెంట్ రెవ.బత్తుల ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ టి.సుధాకర్ బాబు, సెక్రటరీ పాస్టర్ వై.వినయ్ చంద్ర, జాయింట్ సెక్రెటరీ,పాస్టర్ జి.జైపాల్ ట్రెజరర్ పాస్టర్ వి.చిట్టిబాబుని నూతనంగా ఎన్నుకున్నారు. సీనియర్ దైవ సేవకులు డేనియల్ స్మిత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ యోషీయా మరియు దైవ సేవకుల పాల్గొని నూతన కమిటీని అభినందించారు.

# మన ఊరు పరిశుభ్రత మనందరి బాధ్యత



అవనిగడ్డ నవంబర్22 (వుదయం ప్రతినిధి):పులిగడ్డ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనిసర్పంచ్ దానరి విజయ్ కుమార్ కోరారు.శనివారం పులిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు, మూడు వార్డుల్లో డ్రైనేజ్ నిండిపోయి అద్వానంగా ఉన్న పరిస్థితిలో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, ఈఓ అనిత పంచాయతీ సిబ్బందితో డ్రైనేజ్ మురుగు నీరు బయటికి తీపించి వాటిని శుభ్రం చేపించారు.. డ్రైనేజ్ మురుగును తీపించడం వల్ల గ్రామ ప్రజలు సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మరియు పంచాయతీ ఈవో అనితకు ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో బి అనిత, వార్డు మెంబర్ చెన్ను రమేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దూసుకువస్తున్న సేన్యార్ తుఫాన్.

ఆత్మకూరు,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): ఈ తుఫాన్ ఎక్కడ తీరాన్ని దాటుతోంది, అనేది దాని గురించి ఇంకా క్లారిటీ ఐతే లేదు, అక్టోబర్ లో వచ్చే తుఫాన్లను అంచనా వెయ్యగలం, నవంబర్ లో వచ్చే తుఫాన్ అంచనా వైయడం కష్టం కాకపోతే మనకు సమయం దగ్గర కి వచ్చాక తీరాన్ని దాటే సూచనలు అధికంగా ఉంటాయి. సేన్యార్ తుఫాన్ అండమాన్ నుంచి ఒక( లో %ా% ) పిడనం గాఏర్పడింది, రేపటి అల్పపీడనం గాను 24 నాటికీ వాయుగుండం గా బలపడి 26 నాటికీ తుఫాన్ మారే సూచనలు 100% గాలులు తీవ్రత ఉంటుంది. 26,27,28,29,30 డిశంబర్ 1,2 తేదీల్లో చాలా చాలా ముఖ్యం.1,తమిళనాడు 2,చెన్నై 3,ఆంధ్రప్రదేశ్ - నెల్లూరు కాకినాడ మధ్య 4, ఒడిస్సా- పశ్చిమబెంగాల్,బాంగ్లాదేశ్ ఎక్కడైనా తీరాన్ని ద్దాచ్చు.ముందుగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు,( రైతులు ముక్యంగా) వరి పండించిన రైతులు తమ ధాన్యన్ని జాగ్రత్త పరుచుకోవాలి,రోడ్లు పైనా,కాళీ స్థలాల్లో అరబెట్టిన ధాన్యన్ని జాగ్రత్త చేయండి.తుఫాన్ వల్ల ఆస్థి నష్టం,ప్రాణనష్టం, రోడ్లపై వున్నా అనుమానం వున్నా ఎత్తైన చెట్లనునరికించడం ముందుగానే చర్యలు తీసుకోవాలి. అక్టోబర్ చివరి వచ్చిన మంతా తుఫాన్ ఏఫెక్ట్ చెట్టు, విద్యుత్ స్తంబాలు నే లకు వరగడంకరెంట్ కోత గురి కావడం ఎన్నో చూసాం, (మొత్తం రికవరీ అవ్వడానికి 24 గంటల పైనే సమయం పట్టింది))అలా జరగకుండా ముందుగానే జాగ్రత్త లు తీసుకోవాలి. విద్యుత్ తీగల పై వేలాడే చెట్ల కొమ్మలు తొలిగించాలి.లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి.సేన్యార్ తుఫాన్ ఎక్కడైనా తీర్రాన్ని ద్దాచ్చు,తీరం దాటవచ్చని వాతావరణ శాఖ తెలియజేసింది.

# ప్రైవేట్ పాఠశాల, కళాశాల బస్సులపై మైదుకూరు లో ప్రత్యేక తనిఖీలు

- విద్యార్థుల భద్రతే మా ప్రధాన లక్ష్యం
- మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్



మైదుకూరు, నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన బస్సులపై మైదుకూరు పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భద్రత, రక్షణను అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ తనిఖీలలో పోలీసులు బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్‌లు, ఇన్స్యూరెన్స్ పత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు తదితరాలను పరిశీలించారు. అంతేకాకుండా, బస్సుల్లో ఉండే ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, సీటింగ్ సామర్థ్యం వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని పోలీసులు స్పష్టం చేశారు.డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగం వలన కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు.డ్రైవర్‌లు ఎప్పటికప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవడం, మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనాలు నడపకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విద్యార్థుల రవాణా బాధ్యతను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, వాహనాలపై రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ అధికారులు ఆదేశించారు.ఉదయం, సాయంత్రం సమయంలో డ్రైవర్ వాహనం తీసుకుని విద్యార్థుల కోసం వెళుతున్న సమయంలో స్కూల్ యాజమాన్యం చెక్ చేసి పంపాలని పోలీసులు సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సిఐ రమణారెడ్డి ఎస్సై చిరంజీవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ వాకేషనల్ కోర్సుల ఆన్ ది జాబ్ ట్రైనింగ్ అవగాహన సమావేశం



కర్నూలు, నవంబర్ 22 (వుదయం ప్రతినిది) :కర్నూలు జిల్లా పరిధిలోని వివిధ కళాశాలల్లో వొకేషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓ జె టీ) పై అవగాహన సమావేశం రీజనల్ జాయింట్ డైరెక్టర్, జిల్లా వృత్తి విద్యా అధికారి మరియుకమిటీ ఛైర్మెన్ డాక్టర్ సి. సురేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సి. సురేష్ బాబు మాట్లాడుతూ వొకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు కోర్సు లో భాగంగా నవంబర్ మరియు డిసెంబర్ నెలల్లో క్రమపద్ధతిలో ఓ జె టీ శిక్షణ పొందాలని, దీని ద్వారా ప్రాక్టికల్ నైపుణ్యాలు మరియు పరిశ్రమ అనుభవం పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని, తద్వారా ఉద్యోగావకాశాలు పొందడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ మరియు కో ఛైర్మెన్ జి. లాలప్ప ,టౌన్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి , ప్రభుత్వ వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ %డ% కన్వీనర్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ,విద్యార్థులు ఈ శిక్షణను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. వృత్తి నైపుణ్యం తో పాటు ప్రాక్టికల్ అనుభవం కూడా ఉన్నపుడే వొకేషనల్ విద్య యొక్క అసలు ప్రయోజనం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, కేజీబీవీ కళాశాల ల ప్రిన్సిపాల్స్ మరియు ఓ జె టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విమానంలో అయ్యప్ప స్వాముల ఇరుముడులు అనుమతించాలి యలమంచిలి



విజయవాడ ,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): అయ్యప్ప మాల ధారణతో చేసిన స్వాములు తమ దీక్షలు విరమించేందుకు పెద్ద ఎత్తున శబరిమల యాత్రకు తరలి వెళు తున్నందున, విమానాల్లో స్వాములు తమ వెంట ఇరుముడులు తీసుకొని వెళ్లేందుకు అనుమతించాలని యలమంచిలి కిషోర్ స్వామి అభిప్రాయపడ్డారు. గత ఏడాది కూడా విమాన ప్రయాణంలో ఇరుముడులను తమ వెంట తీసుకొని వెళ్లేందుకు అనుమతించారని, కానీ, ఈ ఏడాది ఇప్పటి వరకూ ఈ దిశగా కేంద్ర పౌర విమానయాన శాఖ అధికారులు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం వలన అయ్యప్ప స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరి నిమిషంలో, చెకిన్ సమయంలో ఈ విషయం స్పష్టం చేయడం వలన, స్వామి భక్తులు అప్పటికప్పుడు ఏమీ తేల్చుకోలేని అయోమయంకు లోను అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా విమానాల్లో అయ్యప్ప స్వాములు ఇరుముడులు తమ వెంట తీసుకెళ్ళేందుకు వీలుగా సంబంధిత అధికారులకు వెంటనే తగిన ఉత్తర్వులు జారీ చేయమని కోరుతూ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకి లేఖ వ్రాసినట్లు తెలిపారు.

# కో-ఆపరేటివ్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

## -ప్రారంభించిన ఎమ్మెల్యేలు మద్దులూరి మాలకొండయ్య, చదలవాడ అరవింద బాబు



చీరాల నవంబర్ 22( వుదయం ప్రతినిధి): ఆర్థికంగా ప్రజలకు సేవలు అందించే క్రమంలో ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ను పట్టణంలో ప్రారంభించారు. శుక్రవారం స్థానిక బెస్తపాలెం నందు ఏర్పాటుచేసిన నూతన బ్రాంచ్ ను స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్ బాబు, ఏపీ టూరిజం చైర్మన్ నుకసాని బాలాజీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నూతన బ్రాంచ్ ద్వారా ప్రజలకు తక్కువ వడ్డీకి రుణాలను అందజేసి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ఇక ఈనాటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బి శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ బసవి రెడ్డి, ఒంగోల్ బుడా చైర్మన్ షేక్ రియాజ్, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఆల అనిల్ కుమార్, కౌన్సిలర్ మామిడాల రాములు స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.